RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :258 సోమవారం, జనవరి 12, 2026, పేజీలు -20 వెల :5/-



## ప్రజల జీవన ప్రమాణాలు పెంపుకు
# ప్రభుత్వం కృషి



- అర్హులైన పేదలకు రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు
- 96 లక్షల కుటుంబాలకు రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా
- 800 మెగా వాట్ల నిర్మాణానికి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం
- 5 లక్షల ప్రభుత్వ ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమా అమలు

రామగుండంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్ని లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, దుదిల్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , ప్రభుత్వ సలహాదారు హర్క వేణుగోపాల్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్లు, జే.అరుణ శ్రీ డి. వేణు, ఎమ్మెల్యేలు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, లతో కలిసి రామగుండంలో పర్యటించి నగరంలో వివిధ డివిజన్ లలో 80 కోట్ల 52 లక్షల రూపాయలతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు, టి.యూ.ఎఫ్.ఐ.డి ద్వారా 88 కోట్ల 90 లక్షల రూపాయలతో చేపట్టనున్న నీటి సరఫరా పైప్ లైన్ నిర్మాణ సరఫరా, ఆర్&బీ శాఖ ద్వారా చేపట్టనున్న 6.5 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. 12

–తెలంగాణ పత్రిక ప్రతినిధి



## తెలంగాణను వణికిస్తున్న చలి..

- తెలంగాణ వ్యాప్తంగా భారీగా పడిపోయిన ఉష్ణోగ్రతలు
- ఆదిలాబాద్ జిల్లా భీంపూర్‌లో 7 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రత నమోదు
- 12 జిల్లాల్లో 10 డిగ్రీల కంటే తక్కువకు పడిపోయిన ఉష్ణోగ్రతలు
- రాష్ట్రానికి మరో మూడు రోజుల పాటు చలి హెచ్చరిక జారీ

## మంథని అభివృద్ధికి రూ.45 కోట్ల నిధులు మంజూరు



తెలంగాణ పత్రిక ప్రతినిధి: మంథని పట్టణ అభివృద్ధికి రూ.45 కోట్ల నిధులు మంజూరైయ్యాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. నిధులు మంజూరుకు కృషి చేసిన మంత్రికి స్థానికి నాయకులు, ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం వివిధ అభివృద్ధి –మిగతా2లో

## విద్యుత్ వినియోగదారులకు
# డిప్యూటీ సీఎం భట్టి లేఖలు



తెలంగాణ పత్రిక ప్రతినిధి: రాష్ట్రంలోని సుమారు 83 లక్షల మంది విద్యుత్ వినియోగదారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క లేఖలు రాశారు. వాటిని విద్యుత్ అధికారులు స్వయంగా వెళ్లి వినియోగదారులకు అందజేస్తు న్నారు. భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు.. విద్యుత్ వినియోగదా రులతో ప్రత్యక్ష సంబంధాలను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ –మిగతా2లో

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్
# ప్రభుత్వ ధ్యేయం...



ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

## హిజాబ్ ధరించిన మహిళ ప్రధాని
# అవుతారన్న ఒవైసీ...

- –అదిరిపోయే కౌంటర్ ఇచ్చిన బండి సంజయ్
- –హిజాబ్ ధరించిన మహిళ ప్రధాని అవుతారన్న ఒవైసీ వ్యాఖ్యలపై బండి సంజయ్ తీవ్ర స్పందన
- –ముందు మీ పార్టీకి బురఖా ధరించిన మహిళను అధ్యక్షురాలిని చేయాలని సవాల్
- –ఎంఐఎం పార్టీ ఎంతమంది ముస్లిం మహిళలకు టికెట్లు ఇచ్చిందో చెప్పాలని ప్రశ్న
- –ట్రిపుల్ తలాక్‌ను రద్దు చేసి ముస్లిం మహిళలకు బీజేపీ న్యాయం చేసిందని వెల్లడి
- –సాధికారత అంటూనే ఒవైసీ మహిళలపై ఆంక్షలు విధిస్తున్నారని ఆరోపణ



తెలంగాణ పత్రిక ప్రతినిధి: భవిష్యత్తులో హిజాబ్ ధరించిన మహిళ భారత ప్రధాని అవుతారంటూ ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఘాటుగా స్పందించారు. హిజాబ్ ధరించిన మహిళ ప్రధాని కావడం గురించి కలలు కనే ముందు, బురఖా ధరించిన –మిగతా2లో



## సోమనాథుడికి ప్రధాని మోడీ
# ప్రత్యేక పూజలు..

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గుజరాత్‌లోని 2 ప్రఖ్యాత సోమనాథ్ ఆలయాన్ని సందర్శించారు. 'సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్' వేడుకల్లో భాగంగా

# 90 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

తెలంగాణ పత్రిక ప్రతినిధి: పేదలకు ప్రభుత్వం పంపిణీ చేసే సన్నబియ్యాన్ని అక్రమంగా రవాణా చేస్తున్న మూడు ట్రాలీలను ,90 క్వింటాసుల సన్నబియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్ఐ దాసరి సుధాకర్ తెలిపారు. ఆదివారం ఉదయం ఏడు గంటలకు టేకుమట్ల మండలం బుర్నపల్లి గ్రామ మానేరు వాగు మీదుగా కాల్వ శ్రీరాంపూర్ నుండి మహారాష్ట్ర సిరివంచకు వెళు తున్న మూడు ట్రాలీలలోనీ 90 క్వింటాసుల సన్నబియ్యాన్ని సివిల్ సప్లై ఆర్ఐ 2




హైదరాబాద్-విజయవాడ

## హైవేపై పెరిగిన రద్దీ

2



పంతంగి టోల్‌ప్లాజా వద్ద ఆదివారం వేకువజాము నుంచి రద్దీ ఒక్కసారిగా పెరిగింది.

# సంక్రాంతి రద్దీ

## హైదరాబాద్‌లోని చర్లపల్లి - అనకాపల్లి మధ్య కొత్త సర్వీసులు

- –ఇప్పటికే 170కి పైగా ప్రత్యేక రైళ్లను ప్రకటించిన రైల్వే శాఖ
- –సికింద్రాబాద్ స్టేషన్‌లో ప్రయాణికుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు
- –సికింద్రాబాద్‌లో తాత్కాలికంగా పార్కింగ్ నిలిపివేత



తెలంగాణ పత్రిక ప్రతినిధి: సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే మరిన్ని ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. హైదరాబాద్‌లోని చర్లపల్లి నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని అనకాపల్లి మధ్య మూడు కొత్త ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు ఆదివారం వెల్లడించింది. రైల్వే శాఖ తెలిపిన వివరాల ప్రకారం... రైలు నంబర్ 07479 అనకాపల్లి–చర్లపల్లి ప్రత్యేక రైలు –మిగతా2లో

## హైదరాబాద్‌లో పశు వైద్యుల అద్భుతం..

చేప చర్మంతో శునకానికి పునర్జన్మ

- హైదరాబాద్‌లో శునకానికి అరుదైన శస్త్రచికిత్స
- తీవ్ర ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న కుక్కకు చేప చర్మం అంటుకట్టు
- ప్రాణాపాయ స్థితి నుంచి మూగజీవాన్ని కాపాడిన వైద్యులు
- పశువైద్య రంగంలో ఇదొక విప్లవాత్మక మార్పన్న నిపుణులు




2

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం



# తెలంగాణను వణికిస్తున్న చలి..

-మొదటిపేజీ **తరువాయి:** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు భారీగా పడిపోవడంతో చలి తీవ్రత పెరిగింది. పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు చేరడంతో ప్రజలు గజగజ వణికిపోతున్నారు. రానున్న మూడు రోజుల పాటు కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం వరకు నమోదైన వివరాల ప్రకారం ఆదిలాబాద్ జిల్లా భీంపూర్‌లో అత్యల్పంగా 7 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత రికార్డయింది. సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో 7.9 డిగ్రీలుగా నమోదైంది. రాష్ట్రంలోని 12 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల కంటే తక్కువగా ఉండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. తూర్పు, ఆగ్నేయ దిశల నుంచి తక్కువ ఎత్తులో వీస్తున్న గాలుల ప్రభావంతోనే రాష్ట్రంలో చలి తీవ్రత పెరిగిందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీని కారణంగా రాబోయే రోజుల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 11 నుంచి 15 డిగ్రీల మధ్య కొనసాగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం...

-మొదటిపేజీ **తరువాయి:** పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు..వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేములవాడ పట్టణ పరిధిలోని అర్హులైన 40 మంది లబ్ధిదారులకు 14 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పంపిణీ చేశారు. -సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

# 90 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

-మొదటిపేజీ **తరువాయి:** గోరికొత్తపల్లి మండలం నిజాంపల్లి గ్రామానికి చెందిన బొమ్మల శ్రీధర్ (28), జక్కుల శ్రీకాంత్, రేగొండ మండలం కోడువటాంచ గ్రామానికి చెందిన కట్ల శ్రీనివాస్ (25) రేగొండ, గోరికొత్తపల్లి మండలాలలో గల పిడిఎస్(రేషన్) సన్నబియ్యాన్ని తక్కువ ధరకు కొని సిరివంచలోని వ్యక్తులకు ఎక్కువ ధరకు అమ్ముకోవాలని వారు భావించారు.అయితే పోలీసులు పక్కా సమాచారం మేరకు టేకుమట్ల మండలం బోర్నపల్లి మానేరు వాగు మీదుగా కాలువ శ్రీరాంపురం మండలం నుండి సిరివంచ కు బియ్యాన్ని తీసుకు వెళ్తున్న క్రమంలో సివిల్ సప్లై డిపార్ట్మెంట్ ఆర్ఐ రాజు పట్టుకున్నారు. ఈ క్రమంలో మూడు వాహనాలను, ముగ్గురు వ్యక్తులను, బియ్యాన్ని స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు సివిల్ సప్లై ఆర్ ఐ రాజు తెలిపారు. ఫిర్యాదు మేరకు వాహనాలను సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై దాసరి సుధాకర్ తెలిపారు.

# సోమనాథుడికి ప్రధాని మోడీ ప్రత్యేక పూజలు..

-మొదటిపేజీ **తరువాయి:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గుజరాత్‌లోని ప్రఖ్యాత సోమనాథ్ ఆలయాన్ని సందర్శించారు. 'సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్' వేడుకల్లో భాగంగా ఆయన ఆలయానికి విచ్చేసి, సోమనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ప్రధాని స్వయంగా అభిషేకం, హారతి ఇచ్చి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు, పరిపాలన అధికారులతో ముచ్చటించారు. అంతకుముందు ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన 'శౌర్య యాత్ర'లో ప్రధాని పాల్గొన్నారు. సోమనాథ్ ఆలయ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన ఎందరో వీరుల గౌరవార్థం ఈ యాత్రను నిర్వహిస్తారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆయన వీక్షించారు.

# హైదరాబాద్-విజయవాడ హైవేపై పెరిగిన రద్దీ

-మొదటిపేజీ **తరువాయి:** సంక్రాంతికి వెళ్లే వాహనాలతో హైదరాబాద్-విజయవాడ హైవేపై రద్దీ కొనసాగుతోంది. పంతంగి టోల్‌ప్లాజా వద్ద ఆదివారం వేకువజాము నుంచి రద్దీ ఒక్కసారిగా పెరిగింది. ఏపీ వైపు వెళ్లే వాహనాలు పెద్ద ఎత్తున తరలివస్తుండటంతో ఎక్కువ టోల్ బూత్‌లను ఓపెన్ చేశారు. కార్లు, ఇతర వాహనాలు నెమ్మదిగా ముందుకు సాగుతున్నాయి. శనివారం సాయంత్రం 6 గంటల నుంచి ఆదివారం ఉదయం 6 గంటల వరకు 70వేల వాహనాలు ఏపీ వైపు వెళ్లాయని పంతంగి టోల్ ప్లాజా సిబ్బంది తెలిపారు. ఇవాళ రద్దీ మరింత ఎక్కువగా ఉంటుందని అంచనా వేస్తున్నామన్నారు.

# రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం శుభవార్త..

తెలంగాణ పత్రిక ప్రతినిధి: తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు గుడ్ న్యూస్ చెప్పింది. రేషన్ సేవలపై పూర్తి అవగాహన కల్పించేందుకు ఏ-ఫుఆశీఅ' అనే మొబైల్ అప్లికేషన్‌ను అందుబాటులోకి తెచ్చింది. దీని ద్వారా ప్రజలు తమ రేషన్ వివరాలను ఇంటి వద్దనుంచే తెలుసుకోవచ్చు. రేషన్ కార్డు ప్రస్తుతం అమలులో ఉందా లేదా అని తెలుసుకోవచ్చు. కార్డులో ఉన్న సభ్యుల పేర్లు, వారి ఆధార్ సంఖ్యలు రేషన్ కార్డుతో అనుసంధానం అయ్యాయా అనే సమాచారాన్ని కూడా పొందవచ్చు. జీపీఎస్ ద్వారా రేషన్ షాప్ లొకేషన్ కూడా తెలుసుకోవచ్చు. ప్రతి నెలా ఎంత రేషన్ కోటా వస్తుంది, అందులో ఏ ఏ వస్తువులు ఉన్నాయి అనే అంశాలను ఈ యాప్ తెలియజేస్తుంది.




# మంథని అభివృద్ధికి రూ.45 కోట్ల నిధులు మంజూరు

-మొదటిపేజీ **తరువాయి:** మంథని పట్టణ అభివృద్ధికి రూ.45 కోట్ల నిధులు మంజూరైయ్యాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. నిధులు మంజూరుకు కృషి చేసిన మంత్రికి స్థానికి నాయకులు, ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం వివిధ అభివృద్ధి పనులకు మంజూరు అయిన వారికి మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా శంకుస్థాపనలు చేయనున్నారు. అందులో కూచిరాజుపల్లి స్కూల్ వద్ద రూ.4 కోట్ల 50 లక్షలతో నిర్మించబోతున్న ఆర్ అండ్ బీ అతిథి గృహానికి శంకుస్థాపన చేయనున్నారు. ఆర్ &బీ రోడ్డు కూచిరాజుపల్లి స్కూల్ వద్ద రూ.60 లక్షలతో నిర్మించబోతున్న మున్నూరు కాపు సంఘం కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన చేయనున్నారు. ఆర్ &బీ రోడ్డు కూచిరాజుపల్లి స్కూల్ వద్ద రూ.10 లక్షలతో నిర్మించబోతున్న కూచిరాజుపల్లి బస్టాండ్ శంకుస్థాపన, రూ.10 లక్షలతో నిర్మించబోతున్న శ్రీరామ్ నగర్ బస్టాండ్ శంకుస్థాపన (భూమి పూజ) చేయనున్నారు.ఆర్ అండ్ బి రోడ్డు కూచిరాజుపల్లి వద్ద రూ.30 లక్షలతో నిర్మించబోతున్న ఈద్గా నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. బోయినపేట నుండి గంగపురి మీదికి రూ.9 కోట్ల 30 లక్షలతో (6.00+3.30) నిర్మించబోతున్న బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. ఆర్ &బి పెద్దపల్లి రోడ్డు వద్ద నూతన కమ్యూనిటీ హాల్ వద్ద రూ.20 లక్షలతో నిర్మించబోతున్న గంగాపురిలోని గౌతమి మేషన్ సంఘం (తాపి మేస్త్రి సంఘం) నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు.ఓడేడు రోడ్డు గంగాపురి వద్ద రూ.10 లక్షలతో నిర్మించబోతున్న బస్ స్టాండ్ కు భూమి పూజ చేయనున్నారు. ఓడేడు రోడ్డు గంగాపురిలో రూ.20 లక్షలతో నిర్మించబోతున్న ఎస్సి కమ్యూనిటీ హాల్,ఎంపిపిఎస్ స్కూల్ కంపాండ్ వాల్ శంకుస్థాపన.రూ.45 కోట్ల 15 లక్షలతో నిర్మించబోయే (ఏటిసి) అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్ కు ల్యాశీడ్ విజిటింగ్ చేయనున్నారు.రూ.30 లక్షలతో నల్లపోచమ్మ ఆలయ సుందరీకరణ నిర్మాణ పనులు ప్రారబించనున్నారు.ఇందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# విద్యుత్ వినియోగదారులకు డిప్యూటీ సీఎం భట్టి లేఖలు

-మొదటిపేజీ **తరువాయి:** రాష్ట్రంలోని సుమారు 83 లక్షల మంది విద్యుత్ వినియోగదారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క లేఖలు రాశారు. వాటిని విద్యుత్ అధికారులు స్వయంగా వెళ్లి వినియోగదారులకు అందజేస్తున్నారు. భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు.. విద్యుత్ వినియోగదారులతో ప్రత్యక్ష సంబంధాలను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థలు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టాయి. అందులో భాగంగా నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు, డిప్యూటీ సీఎం సందేశంతో కూడిన లేఖలను గృహజ్యోతి లబ్ధిదారులు, వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు అందజేస్తున్నారు. వినియోగదారుడి పేరు, సర్వీస్ కనెక్షన్ నంబర్‌తో వ్యక్తిగతంగా ప్రస్తావిస్తూ రాసిన ఈ లేఖలను దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ, ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ అధికారులు స్వయంగా వినియోగదారుల ఇళ్లకు వెళ్లి అందజేస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా మొత్తం 52,82,498 మంది గృహజ్యోతి లబ్ధిదారులు, 30,03,813 మంది వ్యవసాయ విద్యుత్ వినియోగదారులు ఈ లేఖలు ఇవ్వనున్నట్టు అధికారులు తెలిపారు.

# సంక్రాంతి రద్దీ

-మొదటిపేజీ తరువాయి: రైల్వే శాఖ తెలిపిన వివరాల ప్రకారం... రైలు నంబర్ 07479 అనకాపల్లి-చర్లపల్లి ప్రత్యేక రైలు జనవరి 18న రాత్రి 10:30 గంటలకు అనకాపల్లిలో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 11:30 గంటలకు చర్లపల్లి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో రైలు నంబర్ 07477 చర్లపల్లి-అనకాపల్లి సర్వీసు జనవరి 19న అర్ధరాత్రి 12:40 గంటలకు చర్లపల్లి నుంచి బయలుదేరి అదే రోజు రాత్రి 9 గంటలకు అనకాపల్లికి చేరుకుంటుంది. ఇక మూడో రైలు (07478) జనవరి 19న రాత్రి 10:30 గంటలకు అనకాపల్లి నుంచి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 11:30కి చర్లపల్లికి వస్తుంది. ఇప్పటికే సికింద్రాబాద్-సిర్పూర్ కాగజ్‌నగర్ మధ్య 4, హైదరాబాద్-విజయవాడ మధ్య 10 ప్రత్యేక రైళ్లను రైల్వే శాఖ ప్రకటించింది. మొత్తం మీద విజయవాడ, కాకినాడ, విశాఖపట్నం, నరసాపురం వంటి ఏపీలోని కీలక ప్రాంతాలకు 170కి పైగా ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. మరో 130 ప్రత్యేక రైళ్లు ఆంధ్రప్రదేశ్ మీదుగా ఇతర రాష్ట్రాలకు ప్రయాణిస్తాయి. సంక్రాంతి రద్దీ నేపథ్యంలో సికింద్రాబాద్, చర్లపల్లి, లింగంపల్లి స్టేషన్లలో రైల్వే శాఖ భారీ ఏర్పాట్లు చేస్తోంది. సికింద్రాబాద్‌లో రోజుకు సగటున 2.20 లక్షల మంది ప్రయాణికులు వస్తారని అంచనా. దీంతో అదనపు టీటీఈలు, ఆర్పీఎఫ్ సిబ్బందిని మోహరించారు. 24 గంటల పాటు పనిచేసే సీసీటీవీ కంట్రోల్ రూమ్‌ను కూడా ఏర్పాటు చేశారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో పునరాభివృద్ధి పనుల కారణంగా పార్కింగ్‌ను తాత్కాలికంగా నిలిపివేశారు. ప్రయాణికుల సౌకర్యార్థం ప్లాట్‌ఫామ్ నంబర్ 10 వైపు ఉన్న బోయిగూడ ప్రవేశ ద్వారం వద్ద యాక్సెస్ కంట్రోల్ సిస్టమ్‌ను తాత్కాలికంగా ఎత్తివేసినట్లు అధికారులు తెలిపారు.

# హైదరాబాద్‌లో పశువైద్యుల అద్భుతం..

-మొదటిపేజీ **తరువాయి:** పశువైద్య రంగంలో ఓ అద్భుతం చోటుచేసుకుంది. తీవ్రమైన ఇన్ఫెక్షన్‌తో ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఓ శునకానికి, ప్రత్యేకంగా ప్రాసెస్ చేసిన చేప చర్మాన్ని అంటుకట్టి వైద్యులు పునర్జన్మ ప్రసాదించారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ఉన్న పెట్స్ కేర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఈ అరుదైన శస్త్రచికిత్స విజయవంతమైంది. వివరాల్లోకి వెళితే... బోడుప్పల్‌కు చెందిన ఓ వ్యక్తి తన పెంపుడు కుక్క తీవ్రమైన చర్మ వ్యాధితో బాధపడుతుండటంతో పెట్స్ కేర్ ఆసుపత్రికి తీసుకొచ్చారు. పరీక్షించిన వైద్యులు, శునకం శరీరంపై సుమారు 50 శాతం చర్మం ఇన్‌ఫెక్షన్ కారణంగా పూర్తిగా దెబ్బతిన్నట్లు గుర్తించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో సాధారణ చికిత్సకు బదులుగా అధునాతన రీజెనరేటివ్ మెడిసిన్ పద్ధతి ద్వారా చికిత్స చేయాలని నిర్ణయించారు. ఈ విధానంలో భాగంగా శునకానికి చేప చర్మాన్ని గ్రాఫ్టింగ్‌గా అమర్చారు. చేప చర్మంలో సహజంగా ఉండే కొల్లాజెన్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు గాయం త్వరగా మానడానికి అద్భుతంగా సహకరిస్తాయని డాక్టర్ వెంకట్ వివరించారు. ఈ చర్మం ఒక సహజ కవచంలా పనిచేసి, ఇన్ఫెక్షన్లను అడ్డుకుంటుంది. అంతేకాకుండా ఇది నొప్పిని తగ్గించి, జంతువు శరీరం లోపల కొత్త చర్మం వేగంగా ఏర్పడటానికి సహాయపడుతుందని ఆయన తెలిపారు. ఈ శస్త్రచికిత్స పశువైద్య రంగంలో ఒక విప్లవాత్మక మార్పు అని ప్రభుత్వ వెటర్నరీ కళాశాల మాజీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ లక్ష్మణ్, డాక్టర్ షిరీన్ ప్రశంసించారు. సాధారణంగా మనుషుల్లో కాలిన గాయాలకు ఇలాంటి ప్రయోగాలు జరుగుతాయని, మూగజీవాలపై చేయడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో క్లిష్టమైన చర్మ సమస్యలతో బాధపడే జంతువులకు ఈ చికిత్స తక్కువ ఖర్చుతో మెరుగైన ఫలితాలు ఇస్తుందని నిపుణులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# హిజాబ్ ధరించిన మహిళ ప్రధాని అవుతారన్న ఒవైసీ...

-మొదటిపేజీ **తరువాయి:** భవిష్యత్తులో హిజాబ్ ధరించిన మహిళ భారత ప్రధాని అవుతారంటూ ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఘాటుగా స్పందించారు. హిజాబ్ ధరించిన మహిళ ప్రధాని కావడం గురించి కలలు కనే ముందు, బురఖా ధరించిన మహిళను మీ పార్టీకి అధ్యక్షురాలిగా నియమించే ధైర్యం చూపాలని ఆయన ఒవైసీకి సవాల్ విసిరారు. ఆదివారం నాడు 'ఎక్స్' వేదికగా బండి సంజయ్ ఈ మేరకు స్పందించారు. "ఎంఐఎం పార్టీ ఇప్పటివరకు ఎంతమంది ముస్లిం మహిళలకు ఎమ్మెల్యే లేదా ఎంపీ టికెట్లు ఇచ్చింది? పార్టీలో కీలక నిర్ణయాలు తీసుకునే పదవుల్లో ఎంతమంది మహిళలు ఉన్నారు?" అని ఆయన ప్రశ్నించారు. కేవలం నినాదాలతో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించినట్టు కాదని విమర్శించారు. 2018 ఎన్నికల్లో పాతబస్తీలో అక్బరుద్దీన్ ఒవైసీపై బీజేపీ తరఫున షాజాదీ సయ్యద్‌ను నిలబెట్టామని, అప్పుడు ఆమెను బెదిరించి ఓడించారని ఆరోపించారు. ప్రస్తుతం ఆమె జాతీయ మైనారిటీ కమిషన్‌లో సేవలందిస్తున్నారని గుర్తుచేశారు. సాధికారత గురించి మాట్లాడే ఒవైసీ, పార్టీలోనూ, ఇంట్లోనూ మహిళలపై ఆంక్షలు విధిస్తారని సంజయ్ విమర్శించారు. ట్రిపుల్ తలాక్ రద్దు, మహిళల పేరిట సంక్షేమ పథకాలు, గ్యాస్ కనెక్షన్లు, గృహాలు వంటి సంస్కరణలతో ముస్లిం మహిళలకు నిజమైన సాధికారతను అందించింది బీజేపీ ప్రభుత్వమేనని బండి సంజయ్ పేర్కొన్నారు. చాలామంది ముస్లిం మహిళలు ప్రధాని మోదీని తమ సోదరుడిగా భావిస్తున్నారని తెలిపారు. భారత రాజ్యాంగం అన్ని వర్గాల వారికి సమాన హోదా కల్పించిందని, అందుకే పాకిస్థాన్‌లా కాకుండా ఇక్కడ హిజాబ్ ధరించిన మహిళ కూడా ప్రధాని కాగలరని అసదుద్దీన్ ఒవైసీ ఇటీవల వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే.

# మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి కి శుభాకాంక్షలు

-తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి,
-సూర్యాపేట జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అభినయ్

కోదాడ : జనవరి 11 (తెలంగాణ పత్రిక)

కోదాడ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ అజీమ్ ఆధ్వర్యంలో కొదాడ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జక్కిడి శివ చరణ్ రెడ్డి, మరియు సూర్యాపేట జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అభినయ్ పాల్గొని మాట్లాడుతూ. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ పాత్ర ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను,అభివృద్ధిని ప్రజల్లోకి



తీసుకెళ్లడం మరియు ఓట్ చోరీ, జాతీయ ఉపాధి హామీ చట్టం పథకంలో మహాత్మా గాంధీ పేరును మార్చే విధంగా బిజెపి మోడీ సర్కార్ చేస్తున్న కుట్రను ప్రజలకు తెలియజేయాల్సిందిగా కోరుతూ .నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అజీమ్ మాట్లాడుతూ, మంత్రి ఉత్తమ్, పద్మావతి రెడ్డి సహకారంతో కోదాడ చాలా వేగంగా అభివృద్ధి



చెందుతుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా విత్ ఐవైసి యాప్ మరియు పలు అంశాలపై యువజన కాంగ్రెస్ నాయకులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు,మరియు నియోజకవర్గం, మండల యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ సందర్భంగా సొంత ఊర్లకు వెళ్లేవారు జాగ్రత్తలు పాటించాలి

-టౌన్ సి. ఐ వెంకటనారాయణ

తెలంగాణ పత్రిక బోధన్ మండలం. జనవరి 11.



నిజమాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని ప్రజలకు సంక్రాంతి పండుగ సందర్భంగా తమ సొంత ఊర్లకు వెళ్లేవారు తమ దగ్గర ఉన్న బంగారం వెండి బ్యాంకులో దాచిపెట్టుకొని వెళ్లాలని బోధన్ టౌన్ సీఐ. వెంకటనారాయణ ముందుగా తెలియజేయడం జరుగుతుంది తమ సొంత గ్రామాలకు వెళ్ళేటప్పుడు ఇంట్లో ఒక లైట్ ఆన్ చేసి వెళ్లాలని అలాగే సీసీ కెమెరాలు ఆన్ చేసి ఉంచడం మంచిదని ఎప్పటికప్పుడు ఆన్లైన్లో చూసుకోవచ్చని ఆయన అన్నారు అలాగే బోధన్ పట్టణంలో పోలీసులు రాత్రి పూట గస్తివేయడం జరుగుతుందన్నారు ఎందుకంటే గతంలో కూడా దొంగతనాలు చాలా జరిగాయి కాబట్టి ముందుగానే పోలీస్ శాఖ తరపు నుండి ఆయన ప్రజలకు కోరడం జరిగింది కాలనీలో ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతూ కనిపిస్తే పోలీస్ స్టేషన్ కు ఫోన్ చేయాలని ప్రజల సహకారంతోనే నేరాలు అరికట్టడం సాధ్యమవుతుందని పోలీస్ శాఖ ప్రజల ప్రాధాన్యత కోసంఉందని ఆయన అన్నారు పండగ సందర్భంగా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని ఏ లాంటి అనర్థాలు జరగకుండా ప్రశాంతంగా పండుగజరుపుకోవాలని బోధన్ టౌన్ సీఐ.వెంకట్ నారాయణ తెలిపారు

## త్రాగునీటి సమస్యను పరిష్కరించిన పాలకవర్గం

భిక్కనూరు, జనవరి 11 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)



భిక్కనూరు మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామపంచాయతీ పాలకవర్గం హరిజనవాడలో 7వార్డులో పరిధిలో తవుడనుకుంటా దగ్గర సింగిల్ ఫేస్ మోటారు దించడం జరిగింది, దీని ద్వారా ఆ వార్డు పరిధిలోని ప్రజలకు త్రాగునీటి సమస్యను పరిష్కరించడం జరిగిందని గ్రామ సర్పంచ్ కోడూరి సాయిగౌడ్, ఉప సర్పంచ్ చైతన్య కొండల్ రెడ్డి తెలిపారు,ఈ క్రమంలో వార్డు సభ్యులు వడ్ల శ్రీనివాస్, పెద్దోళ్ల అనిల్, బుడ్డ సత్తయ్య, నట్ట లింగం, కంతి నరసింహులు, మాధవరెడ్డి, నడిపుల్ల రామస్వామి, ఎల్లం రాజు, పిల్లి బాబు, ఈర స్వామి, నాలిక రాకేష్, తదితరులు పాల్గొన్నారు

# యువతే దేశానికి భవిత

-లెక్చరర్ ఉమాశేషారావు వైద్య

కామారెడ్డి ,జనవరి 11,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి)

ఫలితంపై ఎంత శ్రద్ధచూ పిస్తా రో దాన్ని పొందేపద్ధతుల్లోనూ అంతే శ్రద్ధపాటించాలి. మీరు ఎలా ఆలోచిస్తే అలాగే తయా రు అవుతారు. బలహీనులు అని భావిస్తే బలహీనూలే అవు తారు. శక్తిని స్మరిస్తే శక్తివంతులే అవుతారు. వేద పురుషుల హృదయాన్ని, మహర్షుల నైతి కతను వాస్తవిక దృక్పథంతో అర్థంచేసుకొని ఆచ రణాత్మక విధానాలురూపొందించినవాడు, తానుగా ఆచరించి చూపి నవాడు, మనసంస్కృతిసాంప్ర దాయాలను ఖండాంతరాలు దాటించినవాడు,భారతీయ స్త్రీల విశిష్టతను చాటి చెప్పిన వాడు, విశ్వమానవాళి నవశకం వైపు పరుసలు తీయాలని కోరుకున్న వాడు వివేకానం దుడు. ప్రపంచ మత సమ్మేళనంలో భారతదేశానికి హిందూ మతానికి ప్రాతినిధ్యం వహిస్తూ సెప్టెంబర్11న చికాగోలో ప్రపంచ వ్యాప్తంగా పలుమతాల సమ్మేళనంలో ప్రసంగిస్తూ ప్రియమైన అమెరికా సోదర సోదరీ మణులారా!" అనిసంబోధిస్తూ ప్రారంభించడంతోనే శ్రోతలను ఆకట్టుకున్నారు. సాధారణంగా లేడీస "అండ్ జెంటిల్‌మెన్" అన్న సంబోధనకు అలవాటుపడ్డ వారిని ఈపిలుపులోని ఆత్మీయత ఆకర్షించింది. ఆయన సందేశానికి, వాక్పటిమకు, నిజాయితీతో కూడినసంభాషణకు అక్కడిప్రతినిధులు ఆకర్షితులయ్యారు. అమెరికన్ పత్రికలు సైతం వివేకానందుని వ్యక్తిత్వం సందేశాన్ని ప్రశంసించాయి. ఎంతోమంది అతనికి శిష్యులయ్యారు పాశ్చాత్యదేశాలలో అడుగుపెట్టిన మొదటి హిందూ సన్యాసి వివేకానందుడే. మనసంస్కృతి మహిళకుఇచ్చిన స్థానం, గౌరవం గురించి మాట్లాడుతూ నేటీ భారతీయ మహిళ ఎదుర్కొంటున్న ప్రధానసమస్య విద్యా లేకపోవడం ఏసమస్యనైన విద్యమాత్రమే పరిష్కరిస్తుంది. సమాజం మహిళ విద్యకోసం గట్టి ప్రయత్నాలు చేయకపోవటం విచారకరమని, వేదకాలంలోనే మహిళలు విద్యను అభ్య సించారని, గార్గె, మైత్రేయివంటి మహిళామణులు పీఠాలను అలంకరించని అంటూ చికాగో సభలో వివేకానందుడు చెప్పాడు. తనదేశం అలాంటి స్థితికి రావాలని, చరిత్ర పునరావృతమవుతుందనే ఆకాంక్షని వ్యక్తంచేశారు. భారతీయమహిళలు ఆదర్శ మహిళలని వారిని గురించి ప్రపంచం ఎంతోతెలుసుకోవలసిఉందని అనేవారు. భారతదేశంలోస్త్రీత్వం అంటే మాతృత్వమే. నిస్వార్థత, త్యాగశీలత సహనము ఈ గుణాలతో విలసిల్లే స్త్రీ మూర్తియే మాతృమూ ర్తి అనేవారు. స్త్రీపురుషుల సమానత్వానికి కృషి చేసిన ఆధునిక నాయకుడు. సమా జాభివృద్ధికి స్త్రీ పురుషులు బండికి ఉన్న రెండు చక్రాల వంటివారని సమాజం అనే పక్షి ఎగరాలంటే రెండు రెక్కలుండాలని ఒకరెక్కతో ఎగరలేదని వివేకానంద చెప్పేవారు. భార తీయతత్వవేత్త, గొప్పమేధావి స్వామివివేకానంద సందేశాలు సూటిగా యువత హృదయాన్ని తాకుతాయి. యువశక్తితలచుకుంటే సాధ్యం కానిదంటూ ఏమీ ఉండదని ఆయన యువతకు ఇచ్చిన సందేశాల్లో ఇదోమచ్చుతునక. లేవండి..మేల్కోండి గమ్యం చేరేవరకు ఎక్కడ నిలవకండి. ఎప్పుడూ జాగృతంగానే ఉండండి. బలమే జీవితం, బలహీనతే మరణం. ఇనుపకండరాలు, ఉక్కునరాలు, వజ్రసంకల్పం మనసులో ఉన్న యువత ఈ దేశానికి కావాలని వివేకానందుడు కోరుకునేవాడు. ఆధునిక యువతపైనే తనకు విశ్వాసం ఉందని, తను నిర్మించిన ఆదర్శాన్ని దేశమంతా వ్యాప్తి చేసేది వారేనని, అలాంటి యువత ముందు బలిష్టంగాను, జీవ సంపన్నులుగాను, ఆత్మ విశ్వాసులుగాను ఋజువర్తనులుగాను మారాలని, అలాంటి యువత వందమంది ఉన్నా చాలని ఈప్రపంచాన్నే మార్చవచ్చని యువశక్తిని స్వామి వివేకానంద కొనియాడారు. జీవితం మిథ్య అన్నఆలోచనను పక్కన పడేసి పనిచేయడం మొదలు పెట్టా లంటాడు. నూరేళ్ల పుణ్యకాలాన్ని గాలికి, ధూళికి, దేవుడికి, దయ్యానికి వదిలిస్తే మనంగా బతికేదెప్పుడు, పనిచేసేదెప్పుడు, పుట్టినందుకు సార్థకత సాధించేదెప్పుడు అంటాడు వివేకానంద. దేవుడు పరీరక్షిస్తున్నాడు, కాలం కలిసి రావడం లేదు, అంతా నా తలరాత అంటూ కష్టాన్ని తెచ్చుకుంటూ కూచోడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకిస్తాడు. నీజీవితానికి నువ్వేకర్తవు, నీజీవితానికి సంబంధిం చిన బాధ్యత అంతానీదే, నీ విధికి నువ్వే కర్తవు. తలరాత అంటూ వేరేలేదు. నీతలరాతను నువ్వేరాసుకోవాలి. ధాతవు, విధాతవు అన్ని నువ్వే అంటాడు. మనిషి మనిషిగా చక్కగా చల్లగాబతకా లంటే సహనం, శాంతం కావాలి. ఒక్కక్షణం సహనంగా ఉండగలిగితే అనేక ప్రమాదాలు తప్పుతాయి. క్షణకాలం అసహనంతో అనర్థాలు జరిగిపోతాయి అంటాడు. మనిషి రాణించడానికి



విజ్ఞానం వివేకంఎలా అవసరమో, శాం తం , సహనం కూడా అంతే అవసరం అంటాడు. లోకంలోచాలామంది తోచిందనో, తోచ లేదనో ఎదుటివారితో మాట్లాడుతూ ఉంటారు. కొన్నిసార్లు వాళ్ల పనులు చెడగొట్టేస్తూ మాట్లా డుతారు. అయిన దానికి, కాని దానికి సలహాలు, సూచనలు అడుగుతుంటారు. అలా చేసి అందరిని ఇబ్బంది పెట్టడం కన్నా మనలో ఉన్న మనిషితో మాట్లాడండి. అద్భు తమైన సలహాలిస్తాడు. అలా చేయకపోతే జీవితంలో ఒక గొప్ప వ్యక్తితో మాట్లాడే మధుర అవకాశాన్ని శాశ్వతంగా కోల్పోతారు అంటాడు వివేకా నంద. కనుక పక్కవారి సలహాలు సూచనలు అడగటానికి ముందు మిమ్మ ల్ని మీరు సంప్రదించండి. దాన్నే ఆత్మావలోకనం అంటారు. ఆత్మవిచారణ చేశాకే మరెవరితోనైనా మాట్లాడం డి. అద్భుతాలు చేయడానికి ఇదొక మహత్తరమైన చిట్కా. వివేకానందుడు చెప్పిన సూచనను గౌరవిద్దాం. ఆచరిద్దాం జీవితకాలం బాగుపడుదాం దేనికీ భయపడవద్దు. భయపడిన మరుక్షణం మీరు ఎందుకూ పనికి రాకుండా పోతారు. ఈ ప్రపంచంలో దు:ఖానికి మూల కారణం భయమే. నిర్భయమే మనకు సర్వాన్ని ప్రసాదించగలదు. భయరాహిత్యమే అనిర్వచనీయమైన మనశ్శాంతికిమార్గం

## సంగారెడ్డి ట్రాఫిక్ పోలీసులు వాహనాలతనిఖీలు ముమ్మరం చేశారు

సంగారెడ్డి జనవరి 11తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి....



సంగారెడ్డి పట్టణంలో శనివారం ట్రాఫిక్ సిఐ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో హెల్మెట్ ధరించని ఎనిమిది మంది వాహనదారులకు నిర్మాణ విధించారు బైక్ పై ప్రయాణించేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, లేని పక్షంలో మరోసారి పట్టుబడితే కడియం చర్యలు తీసుకుంటామని సీఐ రామకృష్ణారెడ్డి తెలిపారు. రోజు ట్రాఫిక్ నిబంధన వారోత్సవాలు జరుగుతున్న సమయంలో కూడా ట్రాఫిక్ నిబంధనలను పరిశీలించకపోవడం వాహనాలు నడపడం చట్ట వ్యతిరేక విరుద్ధమని ఆయన తెలిపారు. ఇలాంటి అప్పుడు వాహనదారులు అందరూ సరైన ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీసులకు అందరికీ సహకరించాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

## కామ్రేడ్ శావులం సాయన్న చిరస్మరణీయుడు

-శావులం సాయన్న ఆశయ సాధనకై పోరాడుదాం
-ఆయన చేసిన సేవలు మరువలేనివి.
-బి మల్లేష్,సీపీఐ (ఎం-ఎల్) మాస్ లైన్ బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి.

తెలంగాణ దినపత్రిక జనవరి 11. బోధన్ మండలం:



బోధన్ పట్టణంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద సీపీఐ (ఎం-ఎల్) మాస్ లైన్ ప్రజా పంథా పార్టీ ఆధ్వర్యంలో అమరుడు కామ్రేడ్ శావులం సాయిలన్న 30 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి. మల్లేష్ మాట్లాడుతూ ఆనాటి పీపుల్స్ వార్ మూఠ కు చెందిన కొందరు వ్యక్తులు1996 జనవరి 10 రాత్రిపూట మంగళ్ పాడు లోని ఆయన ఇంటి నుండి పట్టుకెళ్ళి చిత్ర హింసల పాలు చేసి, కత్తులతో పొడిచి గొడ్డలితో నరికి అతి కిరాతకంగా హత్య చేశారని ఆయన పోలీస్ ఇన్ ఫార్మర్ అని తప్పుడు ఆరోపణలు చేశారని అట్టి ఆరోపణలు నేటికి నిరూపించ లేకపోయారని తీవ్రంగా విమర్శించారు. ఆయన గ్రామస్థాయి నుండి మండలం డివిజన్ జిల్లా స్థాయి వరకు అంచలంచలుగా ఎదియారని, రైతులు, కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలపై పార్టీ ఇచ్చిన పిలుపులలో రైతు కూలీలను పోరాటాలకు కదిలించారని, ఆనాడు జరిగిన నిజాంసాగర్ నీటి కోసం, మల్లెపాడు భూముల కోసం, ఎన్ఎస్ఎఫ్ భూములను ప్లాంటేషన్ కార్మికులకు ఇవ్వాలని పోరాటాల్లో క్రియాశీలకంగా పాల్గొన్నారని తెలిపారు. కామ్రేడ్ శావులం సాయిలన్న ఏ విధంగా రైతులు, కూలీలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అందరినీ సంఘటితపరిచి పోరాటాలను చేశారో అదేవిధంగా నేటి పాలకులు అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలను నిర్వహించడమే మనం ఆయనకు అర్పించే నిజమైన నివాళులని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇర్షాద్, నాగన్న, శంకర్, పోశెట్టి, మైబూబ్, షకీల్, సాయిలు, అశోక్, గంగాధర్, రమేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ హైకోర్టు కులదీప్ సింగ్ కు, బెయిల్ ఇవ్వడం సరికాదు.

-బి. నాగమణి,( POW) ప్రగతిశీల మహిళా సంఘం బోధన్ పట్టణ అధ్యక్షురాలు.

తెలంగాణ దినపత్రిక జనవరి 11. బోధన్ మండలం:



బోధన్ పట్టణంలోని రాకాసి పేట్ లో ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పట్టణ అధ్యక్షురాలు బి. నాగమణి మాట్లాడుతూ అమానుష లైంగిక దాడికి పాల్పడిన కులదీప్ సింగ్ సెంగార్ ఢిల్లీ హైకోర్టు బెయిల్ ఇవ్వడం సరైనది కాదని, 2017లో ఉన్నావ్ పై లైంగిక దాడికి పాల్పడిన నేరానికి కులదీప్ సింగ్ కు యావత్ జీవ శిక్షను విధించగా, అట్టి శిక్షను నిలిపివేస్తూ ఆయనను విడుదల చేయాలని ఢిల్లీ హైకోర్టు తీర్పు ఇవ్వడం సరైంది కాదని దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. కులదీప్ కు బలమైన సంబంధాలు ఉన్న కారణంగా పోలీసులు, రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీనత చూపాయని అన్నారు. న్యాయ విచారణ సందర్భంలోనే బాధితురాలి సమీప బంధువుల్ని చంపేయడం ద్వారా సాక్షాదారాలను మటుమాయం చేసే ప్రయత్నం జరిగిందని మండిపడ్డారు. అత్యాచార బాధితురాలికి సరి అయిన న్యాయం చేయాలని, కులదీప్ సింగుకు కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు బీపాషా బేగం, మంజుల, రేణుక, జ్యోతి, కళావతి, కల్పన, సుశీల తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో ఘనంగా వడ్డె ఓబన్న జయంతి వేడుకలు



కామారెడ్డి, జనవరి 11, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి)

స్వాతంత్ర్య పోరాటంలో వడ్డె ఓబన్న ప్రదర్శించిన ధైర్య సాహసాలు అనన్య సామాన్యమైనవని వక్తలు కీర్తించారు. ఆ మహనీయుని జయంతిని అధికారికంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. వడ్డె ఓబన్న జయంతిని పురస్కరించుకుని సమీకృత కామారెడ్డి జిల్లా కార్యాలయాల సముదాయంలో ఆదివారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. వడ్డె ఓబన్న చిత్రపటానికి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్ ఆయా సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, బ్రిటిష్ పాలకులను గడగడలాడించిన స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న అని కొనియాడారు. అదనపు కలెక్టర్ విక్టర్ గారు మాట్లాడుతూ రేనాడు ప్రాంతంలో జన్మించిన ఓబన్న ఆనాడు ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జరిపిన సాయుధ పోరులో సైన్యాధ్యక్షుడిగా వీరోచిత పోరాటం చేశారని గుర్తు చేశారు. వడ్డె ఓబన్న ఆశయాల సాధన కోసం కృషి చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీ.సీ సంక్షేమ శాఖ అధికారి జయరాజ్, సహాయ సంక్షేమ అధికారి చక్రధర్, ఒడ్డెర సంఘ నాయకులు ఎల్లయ్య , శ్రీనివాస్, ఆయా సంఘాల ప్రతినిధులు కొత్తపల్లి మల్లయ్య, నాగభూషణం, నరేశ్ ,పవన్, స్వామి, అశ్వాక్ , శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేరళ చిన్ముద్ర సేవా ట్రస్ట్ అన్నదాన సత్రానికి 300 గ్లాసులు అందజేత

-లయన్స్ క్లబ్ ఆఫ్ బీర్కూర్ అధ్యక్షులు సీతాలే రమేష్.



పోతంగల్ తెలంగాణ పత్రిక జనవరి 11.

కేరళలోని శబరిమల ఆలయంలో అఖిలభారత అయ్యప్ప చిన్ముద్ర సేవా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో శబరిమల ఆలయం నందు జరుగుతున్నటువంటి మహా అన్నదాన కార్యక్రమానికి బీర్కూర్ లైన్ క్లబ్ ఆఫ్ అధ్యక్షులు డాక్టర్ రమేష్ పోతంగల్ బీర్కూర్ వారి మిత్రులతో అన్నదాన సత్రానికి సందర్శించారు. సత్రంలోని మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని వారి తరుపున మూడున్నర క్వింటాల బియ్యాన్ని విరాళంగా అందజేశారు. దానితోపాటు చిన్ముద్ర సేవా ట్రస్ట్ అన్నదాన సత్రానికి 300 గ్లాసులు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు సితాలే రమేష్ కు వారి మిత్ర బృందానికి బియ్యం గ్లాసులు విరాళంగా అందించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.... హరిహర సుతిని ఆశీర్వాదంతో ఎన్నెన్నో సేవలు చేసే శక్తిని ఆ భగవంతుడు ప్రసాదించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను ఆయన భగవంతుని వేడుకుంటున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో పోతంగల్ అయ్యప్ప సేవా సమితి సభ్యులు అయ్యప్ప గురు స్వాములు స్వాములు రమేష్ మిత్రబృందం తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్ జగన్ చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జనవరి 11:



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్‌లో వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర 2026 క్యాలెండర్‌ను మాజీ ఎంపీ బి.బి. పాటిల్ తో కలిసి కార్పొరేటర్ జగన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షులు కోనపురం మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి వీరేశం, సమాజ సభ్యులు శంకర్, వీరశెట్టి, మడప్ప, నాగేంద్రప్ప, బసవేశ్వర్, రాంశెట్టి, జగదీశ్వర్, మల్లికార్జున్, శివకుమార్ పాల్గొన్నారు. అలాగే సీనియర్ నాయకులు జనగామ శ్రీధర్ గౌడ్, సునీల్ రెడ్డి, సంపత్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

# జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ చొరవతో అనాథ పిల్లలకు జ్ఞానవిహారం

-సాలార్జంగ్ మ్యూజియం సందర్శనతో సృజనాత్మకతకు వెలుగులు

కామారెడ్డి, జనవరి 11,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)





కామారెడ్డి జిల్లా బాలసదనంలో నివసిస్తున్న 65 మంది అనాధ పిల్లలకు జ్ఞానంతో కూడిన అనుభూతిని అందించాలనే ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. పిల్లల్లో సృజనాత్మకత, చరిత్ర, కళలు, సంస్కృతి మానవ పరిణామానికి సంబంధించిన అంశాల పై రియల్-లైఫ్ క్లాస్‌రూమ్ అవగాహన కల్పించేందుకు హైదరాబాద్‌లోని ప్రఖ్యాత సాలార్జంగ్ మ్యూజియానికి ఒక రోజు విద్యా విహారయాత్రను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిన్న 65 మంది అనాధ పిల్లలను సాలార్జంగ్ మ్యూజియానికి పంపించడం జరిగింది. మ్యూజియంలో ప్రదర్శించబడిన అపురూపమైన చారిత్రక కళాఖండాలు, రూపకళా వస్తువులు, పురాతన వస్త్రాలు, ఆయుధాలు, శిల్పకళా నమూనాలు పిల్లలను ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ సందర్శన ద్వారా పిల్లలు భారతదేశం, ప్రపంచ చరిత్రకు సంబంధించిన విలువైన అంశాలను ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం పొందారు. మ్యూజియం సందర్శన అనంతరం పిల్లలకు సాలార్జంగ్ మ్యూజియం మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో రుచికరమైన భోజనంతో పాటు బహుమతులను కూడా అందజేశారు. మ్యూజియం సిబ్బంది పిల్లలకు ప్రతి గ్యాలరీ గురించి వివరంగా తెలియజేస్తూ, వారి సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ఇలాంటి విద్యా విహారయాత్రలు పిల్లల్లో సానుకూల పరిశీలన దృక్పథాన్ని పెంపొందించడమే కాకుండా, ఆవిష్కరణ భావనకు బీజం వేస్తాయి. రూపకళా వస్తువులను ప్రత్యక్షంగా చూడడం ద్వారా వారి ఆలోచనా శక్తి విస్తరిస్తుంది. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను మరింతగా ప్రోత్సహిస్తాంఅని పేర్కొన్నారు. ఈ విద్యా విహారయాత్ర అనాధ పిల్లలకు కేవలం ఒక ప్రయాణమే కాకుండా, వారి జీవితాల్లో జ్ఞానం, ప్రేరణ ఆశను నింపిన ఒక మధుర అనుభవంగా నిలిచింది.

# కిష్టారెడ్డిపేట కేంద్రంగా నూతన డివిజన్ ఏర్పాటు చేయకపోతే ఛలో బల్దియా: గూడెం మహిపాల్ రెడ్డి







పటాన్చెరు నియోజకవర్గం జనవరి 11 తెలంగాణ పత్రిక

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన జీహెచ్ఎంసీ డివిజన్ల ఏర్పాటులో శాస్త్రీయత పూర్తిగా లోపించిందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. ఒక లక్ష 20 వేల ఓటర్లు కలిగిన అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో కేవలం రెండు డివిజన్లే ఏర్పాటు చేయడం ప్రజలపై చేసిన అన్యాయమని పేర్కొన్నారు. వెంటనే అమీన్పూర్ పరిధిలో మరో రెండు నూతన డివిజన్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కిష్టారెడ్డిపేట కేంద్రంగా నూతన డివిజన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో కిష్టారెడ్డిపేట గ్రామంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని ఆదివారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా దీక్షకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పరిపాలన సౌలభ్యం పేరుతో ప్రభుత్వం జీహెచ్ఎంసీ పరిధిలో నూతన డివిజన్ల ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించిందన్నారు. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని తెల్లాపూర్, అమీన్పూర్, బొల్లారం మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేసి మొత్తం ఆరు డివిజన్లు ఏర్పాటు చేశారని తెలిపారు. అయితే క్షేత్రస్థాయిలో ప్రజాభిప్రాయాలు సేకరించకుండా, సర్వేలు నిర్వహించకుండా కేవలం గూగుల్ మ్యాప్స్ ఆధారంగా డివిజన్లు నిర్ణయించడం తగదని విమర్శించారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో 1.20 లక్షల ఓటర్లు, దాదాపు మూడు లక్షల జనాభా ఉన్నప్పటికీ కేవలం రెండు డివిజన్లే ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పరిపాలన వికేంద్రీకరణ, సమగ్ర అభివృద్ధి జరగాలంటే ప్రతి 25 వేల నుంచి 30 వేల ఓటర్లకు ఒక డివిజన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయమై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి, జీహెచ్ఎంసీ కమిషనర్‌కు వినతిపత్రాలు అందజేశామని తెలిపారు. అమీన్పూర్‌లో మరో రెండు డివిజన్లు ఏర్పాటు చేయకపోతే వేలాది మందితో కలిసి హైదరాబాద్‌లోని బల్దియా ప్రధాన కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో సంక్రాంతి అనంతరం సమావేశమై తదుపరి కార్యాచరణను ప్రకటిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ, ఆయా గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, అఖిలపక్ష బృంద సభ్యులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కొత్తగూడెంపాల్వంచ కేంద్రంగా విస్తరిస్తున్న అక్రమ దందాలు

-నగరాభివృద్ధి నడుమ పెరుగుతున్న చట్టవిరుద్ధ కార్యకలాపాలు

భద్రాద్రి కొత్తగూడెం జనవరి 11 తెలంగాణ పత్రిక)

స్పెషల్ । కొత్తగూడెం పాల్వంచ




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న కొత్తగూడెంపాల్వంచ జంట పట్టణాల్లో అక్రమ దందాలు క్రమంగా విస్తరిస్తున్నాయన్న ఆరోపణలు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. జిల్లా కేంద్రం, పరిశ్రమలు, విద్యా సంస్థలు, వాణిజ్య కార్యకలాపాలతో వేగంగా విస్తరిస్తున్న ఈ ప్రాంతం, చట్టవిరుద్ధ వ్యాపారాలకు కూడా కేంద్రంగా మారుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కొత్తగూడెం, పాల్వంచ పట్టణాల పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో అక్రమ మద్యం విక్రయాలు, కల్తీ మద్యం తయారీ కొనసాగుతోందన్న సమాచారం ఆందోళన కలిగిస్తోంది. తక్కువ ధరకు లభించే ఈ మద్యం ప్రధానంగా కార్మిక, పేద వర్గాలను ప్రభావితం చేస్తోందని స్థానికులు చెబుతున్నారు. కల్తీ మద్యం వినియోగం వల్ల ఆరోగ్య సమస్యలతో పాటు ప్రాణాపాయం కూడా పొంచి ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. చత్తీస్గడ్,ఒడిశా సరిహద్దులను ఆనుకుని ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండా గంజాయి, మత్తు పదార్థాల అక్రమ రవాణా జరుగుతోందన్న ఆరోపణలు తరచుగా వినిపిస్తున్నాయి. కొత్తగూడెంపాల్వంచ మార్గాలను కేంద్రంగా చేసుకుని ఈ రవాణా సాగుతుండటంతో యువత మత్తు పదార్థాలకు అలవాటు పడే ప్రమాదం పెరుగుతోందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. విద్యార్థులు, యువ కార్మికులు ఈ వ్యాపారానికి సులభంగా బలవుతున్నారని సామాజిక వర్గాలు చెబుతున్నాయి. ఇటీవల కొత్తగూడెం, పాల్వంచ పట్టణాల్లో అక్రమ సెల్లార్‌ల అంశం కూడా చర్చనీయాంశంగా మారింది. పార్కింగ్ అవసరాల కోసం మాత్రమే అనుమతించే సెల్లార్‌లను కొందరు అక్రమ గోదాములు, మద్యం నిల్వ కేంద్రాలు, మత్తు పదార్థాల దాచే స్థావరాలుగా వినియోగిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అగ్నిప్రమాదాలు లేదా వరదల సమయంలో ఇవి పెద్ద ప్రమాదంగా మారే అవకాశముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కొత్తగూడెంపాల్వంచ పరిసర ప్రాంతాల్లో అక్రమ ఇసుక తవ్వకాలు, మైనింగ్ దందాలు పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగిస్తున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. నదులు, వాగుల్లో జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాల వల్ల నీటి వనరులు దెబ్బతింటుండగా, అక్రమ మైనింగ్ కారణంగా ప్రభుత్వానికి కోట్ల రూపాయల ఆదాయం నష్టం జరుగుతోందన్న వాదనలు వినిపిస్తున్నాయి. అనుమతుల్లేని నిర్మాణాలు కూడా ఈ జంట పట్టణాల్లో మరో పెద్ద సమస్యగా మారాయి. మున్సిపల్ అనుమతులు లేకుండా భవనాలు, సెల్లార్‌లు నిర్మించడం వల్ల పట్టణ ప్రణాళిక దెబ్బతింటోందని అధికారులు చెబుతున్నారు. భవిష్యత్తులో డ్రైనేజ్, రహదారి, మౌలిక సదుపాయాల సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఈ పరిస్థితులపై అధికారులు స్పందిస్తూ, అక్రమ దందాలను అరికట్టడంలో ప్రజల సహకారం అత్యంత కీలకమని స్పష్టం చేస్తున్నారు. అనుమానాస్పద కార్యకలాపాలపై సమాచారం అందితే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. పేరు గోప్యంగా ఉంచే విధంగా ఫిర్యాదు చేసే అవకాశం ఉందని కూడా పేర్కొన్నారు. కొత్తగూడెంపాల్వంచ ప్రాంతంలో అక్రమ దందాలు కొనసాగితే కేవలం వ్యక్తులే కాదుడ జిల్లా కేంద్ర అభివృద్ధికే ముప్పుగా మారుతుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. సురక్షితమైన, క్రమబద్ధమైన పట్టణాభివృద్ధి కోసం చట్టాల కఠిన అమలుతో పాటు ప్రజల అప్రమత్తత తప్పనిసరి అని సామాజిక వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# ప్రజా ఆరోగ్యనికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట





-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

-ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కుల పంపిణీ

వేములవాడ, జనవరి, 11, తెలంగాణ పత్రిక.

ప్రజా ఆరోగ్యనికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు..వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేములవాడ అర్బన్ మండలం పరిధిలో అర్హులైన 25 మంది లబ్ధిదారులకు 07 లక్షల 95 వేల,వేములవాడ అర్బన్ మండల పరిధిలోని 30 మంది లబ్ధిదారులకు 8 లక్షల 91 వేల విలువైన ముఖ్యమంత్రి సహయ నిది చెక్కులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు.. పేదలకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు..

# యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

-చలి తీవ్రతకు తట్టుకోలేని నిరాశ్రయులకు, యాచకులకు మీ వంతు సహకారం అందించండి

-యువ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కానిస్టేబుల్ గొడిశెల రాజశేఖర్ గౌడ్

వేములవాడ, జనవరి, 11, తెలంగాణ పత్రిక.





వేములవాడ పట్టణంలో చలి తీవ్రతకు తట్టుకోలేక దేవాలయం సమీపంలో వున్న యాచకులకు, నిరాశ్రయులకు యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంకు ఫౌండేషన్ అధ్యక్షుడు గొడిశెల తిరుపతి హాజరై దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం తిరుపతి మాట్లాడుతూ యువ ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, పోలీస్, ఆర్మీ ఉద్యోగాల కోసం శిక్షణ తీసుకుంటున్న అభ్యర్థులు మరియు ఉద్యోగం లో చేరిన యువతీ యువకులు ఇలాంటి సేవా కార్యక్రమాలలో పాల్గొని సమాజ సేవ చేయటం అభినందనీయం యువకులను అభినందించారు. అనంతరం యువ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కానిస్టేబుల్ గొడిశెల రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ చలి తీవ్రత అధికం గా వుంది అని అన్ని సౌకర్యాలు వున్న మనమే చలి కి తట్టుకోలేక పోతున్నాం రాత్రి వేళలో పట్టణం లో తిరుగుతూ ఎవరికైతే దుప్పటి లేదో వారిని గుర్తించి దుప్పట్లు పంపిణీ చేయటం జరిగింది అని,రానున్న రోజుల్లో చలి తీవ్రత ఎక్కువ అవుతుంది కాబట్టి మీ మీ ఏరియాలలో ఎవరైనా అభాగ్యులు ఉంటే వారికి కప్పుకోడానికి దుప్పట్లు లేనట్టు అయితే దుప్పట్లు దానం చేసి మానవత్వం చాటుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మధు మహేష్,యువ ఫౌండేషన్ ఉద్యోగులు రాజు, అరవింద్, అభ్యర్థులు మనోజ్, వినయ్,రామ్ కుమార్, మోహన్, రాహుల్, హేమంత్, రాకేష్, ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ గడ్డం ప్రశాంత్, చిన్నారులు సింధూజ, సిరిచందన, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఒడ్డె ఓబన్న 219 వ జయంతి







- యువతలో దేశభక్తి, త్యాగం, సేవా భావనలు పెంపొందించడమే జయంతి వేడుకల లక్ష్యం : అదనపు కలెక్టర్ పాండు

సంగారెడ్డి జనవరి 11 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

దేశభక్తి, త్యాగం, సేవాభావం వంటి విలువలను యువతలో పెంపొందించడమే మహనీయుల జయంతి కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాండు అన్నారు. దేశ స్వాతంత్రం కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటం చేసిన స్వాతంత్ర సమరయోధుడు ఒడ్డె ఓబన్న 219 వ జయంతిని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాండు ముఖ్య అతిథి గా హాజరై ఒడ్డె ఓబన్న చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి ,ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా వడ్డే ఓబన్న చేసిన పోరాటం భారత స్వాతంత్ర ఉద్యమ చరిత్రలో మరువలేనిదని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర ఉద్యమంలో ఆయన చూపిన ధైర్యసాహసాలు, త్యాగాలు నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. ప్రజల్లో జాతీయ చైతన్యాన్ని రగిలించిన మహనీయుడిగా వడ్డే ఉబన్నను గుర్తు చేసుకున్నారు. ఆయన జీవితం నుంచి అందరూ స్ఫూర్తి పొందాల్సిన అవసరం ఉందన్నారు . బలహీనవర్గాల హక్కుల కోసం ఆయన చేసిన కృషి గురించి యువతకు అవగాహన కల్పించాలని అన్నారు.భవిష్యత్ తరాలకు ఆయన జీవితం, చేసిన త్యాగాలు స్ఫూర్తిదాయకంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి జగదీష్, బీసీ సంఘం, రాష్ట్ర అధ్యక్షులుప్రభు గౌడు, జిల్లా అధ్యక్షులు మల్లికార్జున పాటిల్, బి సి యూత్ అధ్యక్షులు గోరుగంటి రమేష్ కుమార్, కుమ్మరి సంఘం అధ్యక్షులు కుమ్మరి సాయిలు, బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ స్వామి, కల్లుగీత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, వసతి గృహ సంక్షేమ అధికారులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# టెట్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహణ : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం జనవరి 11( తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో టెట్ పరీక్షలు ఆదివారం అబ్దుల్ కలాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నలాజికల్ సైన్సెస్‌లో ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా సజావుగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సెషన్× లో మొత్తం 100 మందికి పరీక్ష కేటాయించగా, 89 మంది హాజరై, 11 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. అలాగే సెషన్×× లో కూడా మొత్తం 100 మందికి పరీక్ష కేటాయించగా, 88 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరై, 12 మంది గైర్హాజరైనట్లు వెల్లడించారు. పరీక్షా కేంద్రంలో అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షల నిర్వహణకు నియమించిన అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించడంతో పరీక్షలు ప్రశాంతంగా పూర్తయ్యాయని తెలిపారు. జిల్లా యంత్రాంగం పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు, పర్యవేక్షణ చర్యలు తీసుకోవడం వల్ల టెట్ పరీక్షలు విజయవంతంగా నిర్వహించగలిగామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.




## చలో ఖమ్మం వాల్ పోస్టర్లు ఆవిష్కరణ

-ఈనెల 18న బహిరంగ సభకు

-సిపిఐ మండల కార్యదర్శి పిలుపు.




కోటగిరి తెలంగాణ పత్రిక జనవరి 11.

కోటగిరి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి విట్టల్ గౌడ్ ఆధ్వర్యంలో ఈనెల 18న 5 లక్షల మందితో ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... 1925 డిసెంబర్ 26న అభిరంభవించిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భారత గడ్డపై వందేళ్లు పూర్తి చేసుకున్నదన్నారు. భారతదేశానికి సంపూర్ణ స్వతంత్రం కావాలని గర్జించిన ఏకైక పార్టీ సిపిఐ అని అన్నారు భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం నిరంకుశల నిజంను గద్దెను దించడానికి జరిగిన మహోన్నతర తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేలమంది ప్రాణ త్యాగలతో 3000 మంది గ్రామాలు విముక్తి కోసం పది లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీనే అన్నారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరవుతున్నారని 40 దేశాల నుంచి కమ్యూనిస్టుల ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. సిపిఐ కార్యకర్తలు కార్మికులు రైతులు ఈ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సోమ వీరేశం కప్ప హన్మాండ్లు పోశెట్టి రాజు నల్ల సాయిలు మేదర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## హన్మంత్ రెడ్డి చొరవతో డాలర్ మీడోస్ సీసీ రోడ్ ప్రారంభం

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జనవరి 11:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 295 డివిజన్ బౌరంపేట్ డాలర్ మీడోస్ కాలనీలో సీసీ రోడ్ నిర్మాణంపై రెండు వర్గాల మధ్య నెలకొన్న వివాదంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యను గత నెలలో కాలనీ వాసులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన హన్మంత్ రెడ్డి రెండు వర్గాల వారితో సమన్వయం చేసి చర్చలు జరిపి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించారు. ఈ నేపథ్యంలో ఆదివారం డాలర్ మీడోస్ కాలనీలో ఏర్పాటు చేసిన సీసీ రోడ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ కొలన్ హన్మంత్ రెడ్డి ని శాలువాతో ఘనంగా సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కాలనీలోని శివాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వి.వి.వి.ఎస్. చౌదరి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోల సంజీవరెడ్డి, కావాలి చంద్రయ్య, లడ్డు (ప్రవీణ్), మల్లికార్జున్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## వేంకటేశ్వర స్వామి వారి సేవలో రాష్ట్ర ప్రభుత్వ విప్

వేములవాడ, జనవరి, 11, తెలంగాణ పత్రిక.



వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం గ్రామంలోని శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో గోదా దేవి కళ్యాణ మహోత్సవంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు..అనంతరం పలువురికి చీరలు పంపిణీ చేశారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న కార్యకర్తకు ఆర్థిక సహాయం

మాడ్గులపల్లి/నల్గొండ/జనవరి 11:(తెలంగాణ పత్రిక):-



మాడ్గులపల్లి గ్రామానికి చెందిన గుండ్లపల్లి సంతోష్ రెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. స్థానిక సర్పంచ్ మరియు కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న రోడ్డు రవాణా మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి అతని వైద్య ఆరోగ్య ఖర్చుల కొరకు 30,000 రూపాయల ఆర్థిక సహాయం స్థానిక సర్పంచ్ అర్రూరి నరేష్ ద్వారా అందజేశారు. అనంతరం వారు అతని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుకల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రాల వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లెంల నర్సింహా, పూరిబింది సుధీర్, కార్యకర్తలు పాల్గొని సంతోష్ రెడ్డిని పరామర్శించారు

## బీసీ భవనం లో పద్మశాలి సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ.... రవికుమార్.



మిర్యాలగూడ ప్రతినిధి//జనవరి 11:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ బి సి భవనంలో అధ్యక్షులు పిల్లలమర్రి రవికుమార్ ఆధ్వర్యంలో పద్మశాలి నూతన క్యాలెండర్ ఆవిష్కరణలో వారు మాట్లాడుతు పద్మశాలి హక్కుల కొరకు పోరాడే అందుకు ప్రతి ఒక్కరూ కలిసి ముందుకు రావాలి అలాగే గవర్నమెంట్ నుండి వచ్చే ఫలాలన్నీ మన కులనికి చెందిన కుటుంబ సభ్యులకు అందే విధంగా కృషి చేస్తాను అని అన్నారు. అలాగే ఈరోజు క్యాలెండర్ ఆవిష్కరణకి విచ్చేసిన బీసీ బంధువులకు మరియు పద్మశాలి కుటుంబ సభ్యులకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రావిరాల ప్రకాష్, వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్టిపోలు రమేష్, స్టీరింగ్ కమిటీ సభ్యులు రాపోలు సత్యనారాయణ, చెరువుపల్లి పట్టాభి, ఉపాధ్యక్షులు నక్క సత్యం, దయాకర్, కిరణ్, సతీష్, కార్యదర్శులు పున్న శ్రీనివాస్ కర్నాటి ఆంజనేయులు, గంజి బిక్షం, కోశాధికారి చిలుకూరి అశోక్. జెలా శంకరయ్య, బీసీ జేఏసీ నాయకులు దాసరాజు జయరాజు, లింగంపల్లి, చిరంజీవి, చేగొండి మురళి యాదవ్, జంజీరాల నాగరాజు, సిరిసిల్ల శ్రీనివాస్, దేవులపల్లి శంకర్, సైదులు, పోశం పూర్ణచందర్, ఆంజనేయులు, గుర్రం యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచానికి దిక్సూచి స్వామి వివేకానంద.

తెలంగాణ దినపత్రిక రైకోడ్ మండల్ : జనవరి11:-న్యూస్




రాయికోడ్ మండలం, జంబిగి చౌరస్తా నందు 163వ జయంతి పురస్కారించుకొని, సోమవారం అనగా 12-01- 2026 రోజు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా, శ్రీ వివేకానంద ఉన్నత పాఠశాల నుండి రాయికోడ్ చౌరస్తా వరకు ర్యాలీ ఉంటుంది అని ఆ పాఠశాల కరెస్పాండెంట్ పట్లోళ్ళ విట్టల్ తెలిపారు. ఈ ర్యాలీలో రాయికోడ్ మండలంలోని, నూతనంగా ఎన్నికైన సర్పంచులు మరియు కొంతమంది అధికారులు కూడా పాల్గొనబోతున్నారు అని అన్నారు. ర్యాలీ తరువాత వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేయడం తదుపరి శ్రీ వివేకానంద పాఠశాలలో రాయికోడ్ మండలం నూతన సర్పంచులుగా గెలుపొందిన వారికి అభినందన సభ నిర్వహించడం జరుగుతుంది అని పాఠశాల కరెస్పాండెంట్ పట్లోళ్ళ విట్టల్ తెలిపారు.

## ఐలయ్యకు తెలుగు సాహిత్య మంజరి జాతీయ పురస్కారం



తెలంగాణ పత్రిక జనవరి 11 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

ఖమ్మం చెందిన రచయితపంజాల ఐలయ్యకు తెలుగు సాహిత్య మంజరి జాతీయ పురస్కారం అందుకున్నారు. ఆదివారం భద్రాచలం సీతారామ కమ్మ సేవ సత్రం లో తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ మరియు ఉషోదయ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో జాతీయ పురస్కారాల ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు తాళ్లూరి పంచాక్షరయ్య, బూసి రెడ్డి శంకర్ రెడ్డి, ప్రముఖ న్యాయవాది జి.జగదీశ్వరరావు ప్రసాద్ ఫౌండేషన్ అధ్యక్షురాలు డాక్టర్ ధనాసి ఉషారాణి, మేనేజింగ్ డైరెక్టర్ యు వి రత్నం వి డి ఎం ప్రసాద్, చేతుల మీదుగా పంజాల ఐలయ్యకు తెలుగు సాహిత్య మంజరి జాతీయ పురస్కారం అందజేశారు. ఖమ్మం రచయితలు కళాకారులు ఉద్యోగులు పలువురు ఐలయ్యకు అవార్డు అందజేసిన సందర్భంగా అభినందనలు తెలిపారు.

# జనం కోసం బతికిన కవి

-సూరీడు అలిశెట్టి
-లెక్చరర్ ఉమాశేషారావువైద్య

కామారెడ్డి, జనవరి 11,(తెలంగాణపత్రిక ప్రతినిధి)



ఆయన మండే సూరీడుఅలిశెట్టి ప్రభాక ర్ కరీంనగ ర్ జిల్లాలో జగిత్యాల లో 1956 జనవరి 12న పుట్టిన అలిశెట్టి ప్రభాకర్ కు ఏడుగురు అక్క చెల్లెలు,ఇద్దరు అన్నదమ్ములు. తండ్రి పరిశ్రమ ల శాఖలో పని చేస్తూ మృత్యువాత పడ్డారు. 11 ఏళ్ల వయస్సులోనే కుటుం బ భారం మీద పడి ఫోటో గ్రాఫర్గా వృత్తి నిచేపట్టి,బతుకు దేరువుకోసం హైద్రాబాద్ లో స్థిరపడి ఆంధ్రజ్యోతి పత్రిక సిటీలైఫ్ అనే శీర్షికన నగరం లోని బతుకులపై తనదైన శైలి లో స్పందించారు.క్షయ వ్యాధి బారిన పడి 1993 జనవరి 12 నాడు మరణించారు.ఇలా మరణం,జననం ఒక్కటిగా ఉన్న అరుదైన వ్యక్తుల్లో అలిశెట్టిఒక్కరు.దీప్తిఎర్రపావురాలు,పరిష్కారం వంటి కవిత సంపుటలు రాసినారు.కలం తో కవాతు చేసి రాశికన్నా వాసి గొప్పదాని సాహితి వీరు డు ఎంతకాలం బతికం అన్నది కాదు,ఎంత సమాజంకోసం పనిచేసం అన్నది ముఖ్యం కాదు.తను చిత్రం చిత్రానికి తానే రాసుకునే ప్రక్రియ చాలా అరుదు.తనువు పుండయి తాను పండై తాను శవమై వేరొకరి వశమై,తను ఎడారై, ఎందరికో ఒయా సిస్సై అని వ్యభిచారుల దీన స్థితి పై పదునైనఅక్షరాలతోప్రాముఖ్యతపొందాడు.యువత పై శిల్పం చెక్కక ముందు బండ రాయి,బండ శిల్పం గా మ రిన తర్వాత విలువ పెరుగుతుంది, ఆయన వృక్షం తో పోలుస్తూ విత్తనం చెట్టు అయ్యి శాఖోప శాకాలుగావిస్తరిస్తుంది.స్వయం కృషితో ఎదుగాలని సూచించిన కవిత అద్భు తం.జీవించడానికి జీవితానికి చాలాతేడా ఉందిఅన్నారు.అంగుళంకదలకుండాఉండే శవం కాదు ప్రతి క్షణం చాలనమైనది జీవితం.తెలంగాణ సాహితి వనంలో పూసిన ఎర్రమంద రం,మరియువిప్లవభావాలసూరీడు.సరళమైనపదాలు రక్తం ఉడికించే మాట లతోమరపిరం గుల వంటి కవితలు రాశారు. ఆయన రాజకీయం, రాజకీయ లపట్లవిశ్వాసంలేదు.గొర్రెలింకపుర్రెలవుతున్నాయి.మ రణం నా చివరి క్షేణం కాదు.ఆయన పేదరికం తో క్షేయ వ్యాధిన పడ్డ తన పంథాను మార్చుకో లేదు.సినీవ్యాపారులుతనసాహిత్యాన్ని వాడు కుంటాం, డబ్బులు ఎన్నో వచ్చే అవా కాశం ఉన్న నా సాహిత్యం సమాన్య ప్రజల కొరకే అని నిర్బందంగా చెప్పిన కవి సూరీడు.

## నేడే మెగా రక్తదాన శిబిరం,జాతీయ అవార్డుల కార్యక్రమం

-ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు

కామారెడ్డి, జనవరి 11,( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

కామారెడ్డి రక్తదాతల సమూహం 19 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని స్వామి వివేకానంద జయంతి సందర్భంగా లక్ష్మీదేవి గార్డెన్స్ నిజాంసాగర్ రోడ్డు నందు సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒకటి గంటల వరకు తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరం,మధ్యాహ్నం ఒకటి గంటల నుండి ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ కామారెడ్డి జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం జాతీయ అవార్డుల కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, కామారెడ్డి రక్తదాతల సమూహ ఫౌండర్ డాక్టర్ బాలు,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ అహ్మద్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేసే రక్త దాతలకు ప్రశంసా పత్రాలను కామారెడ్డి జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ న్యాయ సేవాధికారిత సంస్థ కార్యదర్శి నాగరాణి,ఐవిఎఫ్ జాతీయ సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా మరియు మరికొంతమంది అతిథులు ఈ కార్యక్రమానికి విచ్చేయడం జరుగుతుందని,తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు రక్తం దొరకక ఇబ్బందులు పడుతున్నారని వారి ప్రాణాలను కాపాడడానికి కామారెడ్డి జిల్లా యువత ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ గౌరవ అధ్యక్షులు వేద ప్రకాష్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుట్ల అనిల్ కుమార్ ఉపాధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్ గంప ప్రసాద్ పర్శ వెంకటరమణ

## రిటైర్డ్ హెడ్మాస్టర్ కు డాక్టరేట్ ప్రధానం చేసిన ద్రావిడ్ యూనివర్సిటీ

ఏటూరునాగారం, ఐటిడిఏ (ములుగు)జనవరి 11 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:



దేశ ఆర్థిక, సామాజిక, సాంకేతిక, మానవ వనరుల అభివృద్ధికి పాఠశాల వాతావరణం తరగతి గదులలో బోధించే సృజనాత్మక పరిశోదాత్మక అంశాలు విద్యార్థులలో నూతన ఉత్తేజం పెంపొందించడానికి ఎంతో ఉపయోగపడతాయని ,తన పరిశోధన అధ్యాయంలో శ్రీయస్ ఉపేందర్ రెడ్డి రిటైర్డ్ ప్రొఫెసర్ స్కర్ట్ వారి గైడెన్స్ తో సమర్పించిన పరిశోధన అధ్యయనం ద్రావిడ విశ్వవిద్యాలయం (కుప్పం) వారు టి అంజన మూర్తి కి ఎద్యుకేషన్లో డాక్టరేట్ ప్రధానం చేశారు. ఆయన ప్రతి ఆలోచన విద్యా, సాటి మనిషికి సహాయం చెయ్యలనే గొప్ప నిర్ణయమే ఈ రోజు సమాజం తనగురించి మాట్లాడుకునే సందర్భాన్ని గురుకుచేసుకుంది .ఆయన చేపట్టిన అధ్యయనం హైదరాబాద్, వరంగల్ పట్టణం నందు ఉన్నత పాఠశాలలో మెరుగు ఉంచవలసిన సూచనలు చేయడం ద్వారా విద్యార్థులకు న్యాయమైన విద్యను అందించవచ్చునని దీనితో ఆత్మ నూతన భావములు తొలగిపోయి మంచి పౌరులుగా తయారవుతారని సూచించి 35 సంవత్సరములు గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేసి రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయునిగా రిటైర్డ్ అయిన అంజనమూర్తి తన చివరి శ్వాస వరకు నిత్యం ప్రజా సేవకుడిగా ఉంటానని,తన విద్యా గురువులో పాఠాలు చెప్పే రోజుల్లో ఎంతో మంది విద్యార్థులను తీర్చి దిద్ది,వారి భవిష్యత్తుకు బాటలు వేశాడు,ఉన్నత ఉద్యోగులుగా తీర్చడంలో ప్రయోజకులను చేసి ఉన్నత మైన చెరగని ముద్రగా నిలిచిపోయారు.తన జీవితంలో ఎనలేని సేవలు చేసి,పేద,సాదా విద్యార్థులను సైతం ఉన్నతమైన విద్యా వైపు నడిపించి నేడు స్థిరమైన రారాజుగా గొప్ప స్థానాన్ని ఏర్పరచుకున్న అంజనా మూర్తి ని ప్రాజెక్ట్ అధికారి చిత్రా మిశ్రా సేవలను గుర్తించి అభినందించారు.

## బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యంగా ఉద్యమిస్తాం

-బీసీ సంక్షేమ సంఘం నూతన సంవత్సర కాలమానిని ఆవిష్కరణ
-బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్

మిర్యాలగూడ ప్రతినిధి//జనవరి 11:(తెలంగాణ పత్రిక):-



బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యంగా బీసీ లంతా ఉద్యమించాల్సిన సమయం వచ్చిందని బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ అన్నారు. ఈరోజు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ రూపొందించిన బీసీ సంక్షేమ సంఘం నూతన క్యాలెండర్ ను మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక అమరవీరుల స్థూపం వద్ద ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో కొత్త అవకాశాలు సరికొత్త ఆనందాలు మీ జీవితాన్ని నింపాలని ప్రతి రోజు సంతోషంగా నవ్వులతో గడవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలు రాజకీయంగా ఆర్థికంగా ఎంతో వెనుకబడి ఉన్నారని అన్ని రాజకీయ పార్టీలు కూడా బీసీలను వాడుకుని వదిలేస్తున్నాయన్నారు. బీసీలకు విద్యా ఉద్యోగ ఆర్థిక సామాజిక రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు సాధించే దిశగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రబెల్లి దుర్గయ్య, రజక బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్, ముదిరాజ్ బీసీ యువజన నాయకులు ఎస్పీ నాయుడు బాసాని లక్ష్మణ్, వెంకటేష్, శరన్, తేజ, లక్ష్మణ్ నాయక్, స్వేరోస్ స్టేట్ కన్వీనర్ క్రాంతి, సునీల్, కృష్ణకుమార్, కిరణ్, రవి, వెంకట్, రాము, మహేష్, సైదులు, శ్రీనివాస్, సంతోష్ కుమార్, జస్వంత్, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డిపల్లి లో మానవత్వం చాటుకుంటున్న మాజీ సర్పంచ్ పోతుల నరసయ్య..

-నిరుపేదలకు ఆర్థికంగా అండగా నిలుస్తున్న ఆపద్బాంధవుడు..

వీణవంక ప్రతినిధి, జనవరి 11( తెలంగాణ పత్రిక).



దాత్రుత్వానికి పదవులు హోదా లు అవసరం లేదని నిరూపిస్తూ, మానవత్వంతో నిరుపేదలకు ఆర్థికంగా అండగా నిలుస్తున్న, సహాయాన్ని అందిస్తున్న ఆపద్బాంధవుడు రెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పోతులనర్సయ్య.వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన పోతుల అశోక్ అనారోగ్యం తో మరణించగా,విషయం తెలిసి రెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పోతుల నర్సయ్య హుటాహుటిన వెళ్లి మృతిపట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణ సహాయం నిమిత్తం మృతుడి కుమారుడికి 2000 రూపాయలను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.ఇదే గ్రామానికి చెందిన అరేపల్లి పోచయ్య కూడా మరణించగా అతని కుమారుడికి కూడా 2000 రూపాయలను అందించారు.ఈ సందర్భంలో మాజీ సర్పంచ్ పోతుల నర్సయ్య వెంట పోతుల సురేష్ ,మాడ తిరుపతి రెడ్డి,పోతుల నర్సయ్య, సూకాసి మొగిలి,ఒడ్డేపల్లి రమేష్,శ్రీను, గోపి,అంబాల నర్సింహులు,రాజేష్ పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఈ నెల 18 న ఎన్టీఆర్ వర్ధంతి ఘనంగా జరుపుకోవాలి

**కూరపాటి టీడీపీ శ్రేణులకు పిలుపు**

తెలంగాణ పత్రిక జనవరి 11 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

ఈరోజు తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ఖమ్మం ఇన్చార్జి కూరపాటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం హాజరై మాట్లాడారు, అనంతరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు అన్న నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా గ్రామ గ్రామాన పట్టణంలో పలు ప్రాంతాలలో అన్నదాన కార్యక్రమాలు ఎక్కడ వివాదాలకు తావు లేకుండా సజావుగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు, ఖమ్మం నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి జరుపుకోవాలని, భారీ అన్నదాన కార్యక్రమం కూడా జరుగుతుందని అన్నారు, పార్టీ కార్యాలయం నుండి ఖమ్మం నగరం మొత్తం బైకు




ర్యాలీ జరుగుతుందని పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు, రేపు జరగబోయే జెడ్పిటిసి, ఎంపీటీసీ, మున్సిపాలిటీలు మరియు కార్పొరేషన్ ఎన్నికలలో రాష్ట్ర పార్టీ పిలుపుమేరకే పోటీ ఉంటుందని, మన జాతీయ అధ్యక్షుడు ఏపీ సీఎం నారా చంద్రబాబు , ఆదేశాలతో పోటీ చేయడం జరిగితే ఉత్సాహవంతులైన యువతకు ప్రాధాన్యత ఉంటుందని, అంతవరకు సమయంవ్వనం పాటించాలని అన్నారు, అనంతరం టిడిపి నాయకుడు షేక్ సైదా మృతి చెందిన విషయం తెలుసుకొని. నిమిషం పాటు మౌనం పాటించి సమావేశం లోనీ నాయకుల సహకారం తో కలిపి తక్షణసాయంగా 15వేల రూపాయలు సభలోనే మృతుడి భార్య ఖజా భీ కి అందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో హడ్ హక్ కమిటీ సభ్యులు కేతినేని హరీష్, వడ్డేం విజయ్, గుత్తా సీతయ్య, వనమా వాసు, వాసిరెడ్డి భాస్కరరావు, మంద వెంకట నారాయణ, మందడపు సుధాకర్, అరెం వరలక్ష్మి, రామయ్య, మల్లెంపాటి అప్పారావు, ప్యారిస్ వెంకన్న, గుడెపిన్ని నాగేశ్వరరావు, మందపల్లి కోటేశ్వరరావు, మేకల సత్యవతి, తాడిశెట్టి స్వాతి, కామ అనిత, మంగమ్మ, లావణ్య, ఝాన్సీ, నున్నా నవీన్, కన్నేటి పృధ్వీ, కూచిపూడి జై, నల్లమల రంజిత్, బ్రహ్మం, 60 డివిజన్ల అధ్యక్ష కార్యదర్శులు రఘునాథపాలెం మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అచ్చంపల్లి ఎస్సారెస్పీ కెనాల్ లో అదుపుతప్పి పడిన ఇసుక లారీ...

**-తృటిలో తప్పిన పెను ప్రమాదం.. డ్రైవర్ కు స్వల్ప గాయాలు...**

**-ప్రమాదానికి అతివేగం కారణమా..?, మద్యం సేవించడం కారణమా..?**

వీణవంక ప్రతినిధి, జనవరి 11 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామ పరిధిలోని అచ్చంపల్లి గ్రామ సమీపంలో ఉన్న కెనాల్ కాలువ వద్ద ఆదివారం ఇసుక తరలిస్తున్న లారీ అదుపు తప్పి ప్రమాదానికి గురైంది. వేగం ఎక్కువగా ఉండటం లేదా డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా లారీ అదుపు తప్పినట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. ఈ ఘటనలో లారీ రోడ్డుపై నుంచి కాలువ వైపు దూసుకెళ్లగా, తృటిలో పెను ప్రమాదం తప్పింది. లారీ పూర్తిగా కాలువలో పడిపోకపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ప్రమాద సమయంలో లారీ డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడగా, సమయానికి ప్రమాదం



తప్పడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకున్నారు. లారీని క్రేన్ సహాయంతో బయటకు తీసేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలపై పోలీసులు విచారణ చేపట్టారు. ఈ ప్రాంతంలో రహదారి పక్కనే కాలువ ఉండటంతో



వాహనదారులు అత్యంత జాగ్రత్తగా వాహనాలు నడపాలని పోలీసులు సూచించారు. ముఖ్యంగా ఇసుక లారీలు మరియు భారీ వాహనాల డ్రైవర్లు వేగ నియంత్రణ పాటించాలని హెచ్చరించారు. ఇటీవల కాలంలో ఈ మార్గంలో చిన్నపాటి ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన భద్రతా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# నేడు బిజెపి ఆధ్వర్యంలో కామారెడ్డి మున్సిపల్ ముట్టడి

కామారెడ్డి ,జనవరి 11, ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో కామారెడ్డి మున్సిపల్ మాజీ బీజేపీ కౌన్సిలర్ లు విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. మాజీ కౌన్సిలర్ ఆకుల సుజిత భరత్ మాట్లాడుతూ గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో అవినీతి పాలన అంతం కోసం వెంకట రమణారెడ్డిని ఎమ్మెల్యే గా గెలిపించారు. ప్రస్తుతం జరిగే మున్సిపల్ ఎన్నికల్లో మరోసారి అవినీతి రహిత పాలన కోసం బీజేపీకి అవకాశం ఇవ్వండి. గత బీఆర్ఎస్, కాంగ్రెస్ హయాంలో అవినీతి పెచ్చుమీరింది. ప్రభుత్వ, ప్రైవేట్ భూములు కబ్జాలకు గురయ్యాయి. ఎమ్మెల్యే కాకముందు చేపట్టిన ప్రజాదర్బార్ కార్యక్రమం ద్వారా భూ కబ్జాలపై 5 వేల దరఖాస్తులు వచ్చాయి. ఇంకా దరఖాస్తులు రాని కబ్జాలు అనేకం ఉన్నాయి. గతంలో 10-20 కోట్ల అభివృద్ధి చేసి 100 కోట్ల భూముల కబ్జాలు చేశారు. ప్రస్తుతం బీజేపీ ఎమ్మెల్యే ఉన్నాడని అవినీతి జరగడం లేదుభూ కబ్జాలు



తగ్గాయి. ప్రజలు గుండెమీద చేయి వేసుకుని ప్రశాంతంగా జీవిస్తున్నారు. బీజేపీ నుంచి గెలిచిన ఒక్క కౌన్సిలర్ కూడా అవినీతికి పాల్పడలేదు. అవినీతి ఆలోచన ఉన్నవాళ్లు బీజేపీలో ఎక్కువ కాలం కొనసాగలేరు. కాంగ్రెస్ పార్టీ దొంగ ఓట్లను సృష్టిస్తోంది. వాటి ద్వారా మున్సిపల్ కైవసం చేసుకునేందుకు కుట్ర చేస్తోంది. ఇతర పార్టీల నుంచి డబ్బు మద్యం ఆశచూపి ఎన్నికల్లో గెలవడానికి ప్రయత్నిస్తారు. గెలిచాక ప్రజలను దోచుకుని అడ్డదారిలో సంపాదిస్తారు. బీజేపీ నుంచి సాదాసీదా వ్యక్తులే పోటీలో ఉంటున్నారు. భూ కబ్జాలు కావాలా..? అవినీతి రహిత అభివృద్ధి కావాలా..? పట్టణ ప్రజలు ఆలోచించాలి. రాష్ట్రంలో బీజేపీ అధికారంలో లేదు. కామారెడ్డి మున్సిపాలిటీలో బీజేపీకి అవకాశం ఇవ్వండి. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ , పట్టణ అధ్యక్షుడు మోటూరి శ్రీకాంత్ మాట్లాడుతూ ఓటరు జాబితా తప్పులతడకగా మారిందని ధర్నా చేసాం. షెటర్లు, షాపింగ్ మాల్స్, లాడ్జీలపై వందల ఓట్లు ఉన్నాయి. గతంలో బీఆర్ఎస్ ఇదే కుటిల ప్రయత్నాలు చేసింది. కమిషనర్ కు చెప్పినా పట్టించుకోవడం లేదు. మున్సిపల్ ఓటర్ జాబితాలో తప్పులపై అధికారుల నిర్లక్ష్యానికి నిరసనగా సోమవారం మున్సిపల్ ముట్టడి చేపడుతున్నాం. ప్రతి బీజేపీ కార్యకర్త ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలి అని కోరారు.

## రియల్ భూమ్ రియల్ ఎస్టేట్ ఆధ్వర్యంలో మంచిర్యాలలో లీడర్షిప్ డెవలప్మెంట్ శిక్షణ కార్యక్రమం విజయవంతం

తెలంగాణ పత్రిక జనవరి 11 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

ఈరోజు మంచిర్యాల పట్టణంలో రియల్ భూమి ఎస్టేట్ వారి ఆధ్వర్యంలో లీడర్షిప్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం రామసుధా ఫంక్షన్ హాల్‌లో, కేఎఫ్‌సీ బిల్డింగ్ పైన జరిగింది. ఈ కార్యక్రమానికి కంపెనీ డైరెక్టర్లు సవరం రోహిత్ మబ్బు వెంకట రత్నం హాజరయ్యారు. ముఖ్య అతిథులుగా అక్కిరాజు గణేష్ , నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి దిగుంట్ల వెంకటేశ్వర్లు , బాదం వెంకటేష్ , ఊరుకొండ రమేష్



, శ్రీధర్ తదితరులు పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా నాయకత్వ లక్షణాలు, వ్యాపార అభివృద్ధి అవకాశాలు, రియల్ ఎస్టేట్ రంగంలో వస్తున్న కొత్త మార్పులు, భవిష్యత్ అవకాశాలపై విశదంగా చర్చించారు. మంచిర్యాల్ జిల్లా టీమ్‌తో కలిసి మొత్తం 200 మంది సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని, ప్రోగ్రామ్‌ను అత్యంత విజయవంతంగా నిర్వహించారు. పాల్గొన్న సభ్యులు ఈ శిక్షణ కార్యక్రమం తమ వ్యక్తిగత అభివృద్ధికి, వ్యాపార విస్తరణకు ఎంతో దోహదపడిందని అభిప్రాయపడ్డారు. ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని రియల్ భూమి ఎస్టేట్ సంస్థ ప్రతినిధులు తెలిపారు.

## హోలీయ దాసరి ముద్దుబిడ్డ సర్పంచ్ పసుల మల్లేష్ కు సన్మానం... హోలీయ దాసరి బిట్టి రాములు

ఆమనగలు జనవరి 11 తెలంగాణ పత్రిక

హోలీ దాసరి సంగం అభివృద్ధి లో సర్పంచులు కీలకపాత్ర చాల కీలకంగా ఉంటుందని రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలం హోలియా దాసరి సంఘం అధ్యక్షుడు బిట్టి రాములు అన్నారు. ఆమనగల్లు హోలియా దాసరి సంఘంలో నూతన సర్పంచ్ తలకొండపల్లి మండలం జంగారెడ్డిపల్లి గ్రామ నూతన సర్పంచ్ హోలీయ దాసరి ముద్దుబిడ్డ పసుల మల్లేష్, వార్డ్ మెంబర్ హోలియా దాసరి మనోహర్ లను ఘనంగా సన్మానము సంఘం సభ్యులు, ఆడపడుచుల మధ్యన నిర్వహించారు. అంతకుముందు రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు హోలీ దాసరి బిట్టి రాములు మాట్లాడుతూ హోలీయ దాసర్లు అందరూ ఏకం కావాల్సిన అవసరం



ఆసన్నమైనదన్నారు. భవిష్యత్తులో సాధించబోయే అకండ విజయాలకు నాంది హోలియా దాసరి ముద్దుబిడ్డలు కావాలని ఆశిస్తున్నాను అన్నారు. సంఘం ఉన్నత శిఖరాలు అధిరోహించుటకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కొనియాడారు. సంఘం సమస్యలపై ప్రతి ఒక్కరూ గలం విప్పి వినిపించాలన్నారు. సంఘం దారి తప్పిన వ్యవస్థను గాడిలో పెట్టడానికి మన సంఘం పెద్దలు చాలా కృషి చేస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో ఆమనగల్ మున్సిపాలిటీలో సంఘం తరఫున పోటీ చేయాలని సంఘం సభ్యులకు విన్నవించారు. మున్సిపల్ కార్పొరేషన్ల ఎన్నికలలో మన హోలీయ దాసరి సంఘం ముందుండి మన సంఘ సభ్యులను విధిగా గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా హోలియా దాసరి ముద్దుబిడ్డలు, నారీమణులు, హోలియా దాసరి సంగం ప్రధాన కార్యదర్శి ఉప్పు రాములు, సంఘం సభ్యులు బిట్టి సాయిలు, పసుల హుస్సేన్, పసుల యాదయ్య, పసుల బాబు, తొడుగుల బాలచంద్రి, నాగర్ కర్నూల్ జిల్లా హోలియా దాసరి వైస్ ప్రెసిడెంట్ ఉప్పు శ్రీశైలం,బిట్టి ఎల్లయ్య, మేస్త్రి యాదయ్య, లక్ష్మీనారాయణ, చిన్న రాములు, తొడుగులు యాదయ్య, బిట్టి వెంకటేష్, శివ, పసుల బన్నీ, మల్లేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్షర సూర్యుడు అలిశెట్టి ప్రభాకర్

**అలిశెట్టి స్మారక కార్యక్రమంలో పాల్గొన్న డీసీసీ అధ్యక్షుడు గాజంగి నందయ్య,తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్.**

జగిత్యాల టౌన్,జనవరి11(తెలంగాణ పత్రిక)



తెలంగాణ అక్షర సూర్యుడు అలిశెట్టి ప్రభాకర్ అని డీసీసీ అధ్యక్షుడు గాజంగి నందయ్య,తాజా మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని శివ సాయి లర్జీలో కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం జగిత్యాల ఆధ్వర్యంలో అలిశెట్టి వర్ధంతి,జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభాకర్ సాహిత్యం సమాజహితాన్ని కోరిందని, సమాజ రుగ్మతలు రూపుమాపడానికి అతని అక్షరాలు దోహదం చేసిందని పేర్కొన్నారు. అనంతరం రచయితలకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దాసరి ప్రవీణ్,అల్లే సాగర్,టీవీ సూర్యం, ఉపాధ్యాయులు,రచయితలు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# యాదగిరి కుటుంబాన్ని పరామర్శించిన పల్ల సుందర్ రాంరెడ్డి



దేవరుప్పుల, జనవరి 11 (తెలంగాణ పత్రిక):

దేవరుప్పుల మండలం నీర్మాల గ్రామ బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి వడ్లకొండ యాదగిరి అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మరణించారు. ఈ సందర్భంగా ఆయన యాదగిరి మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. యాదగిరి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని సుందర్ రాంరెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పల్లెర్ల సంధ్యారాణి నవీన్, ఉప సర్పంచ్ సంతోష్ రెడ్డి, పార్టి సీనియర్ నాయకులు కొత్త జలెందర్ రెడ్డి, కుతాటి నరసిహులు, ఇంటి మల్లారెడ్డి, ఐలయ్య, మైసయ్య, రాములు, సత్యనారాయణ, రవి, వార్డు మెంబర్లు నరసింహ, శ్రీను, ఆగేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఈసన్నపల్లి కాలభైరవ స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

**-ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు**

కామారెడ్డి ,జనవరి 11, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం విస్సనపల్లి గ్రామంలో కొలువుదీరిన దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ కాలభైరవ స్వామి దేవాలయ అభివృద్ధికి పది కోట్ల నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేపడుతామని ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్రావు తెలిపారు. ఆలయ అభివృద్ధి నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రాచీన చరిత్ర కలిగిన ఆలయ అభివృద్ధికి భక్తులు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు మనల్ కాంగ్రెస్ నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం కావాలి సిపిఎం



సంగారెడ్డి జనవరి 11 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి....

సంగారెడ్డి లోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గా సభ్యులు మల్లేశం, మున్సిపల్ ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆయన సూచించారు ఈ సమావేశంలో ఏరియా కార్యదర్శి యాదగిరి, ఇతర నాయకులు పాల్గొన్నారు. యాదగిరి మాట్లాడుతూ ఎన్ని పార్టీలు వచ్చినా కానీ ఎర్ర జెండాకు మాత్రం ఎక్కడ పోయినా పార్టీ పరంగా గాని ఏ పరంగా చూసుకున్న మేము గెలుస్తామని నమ్మకం ఉంటుందని ఆయన తెలిపారు. వార్డుల్లో పోటీ చేసిన కొన్ని వార్డులు గెలవగా తప్పదని అలాంటప్పుడు అందరం కలిసి మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం కావాలని పార్టీ పిలుపుమేరకు అందరం సిద్ధమయ్యామని ఏరియా కార్యదర్శి యాదగిరి తెలిపారు.

## లైసెన్స్ మేళా ను సద్వినియోగం చేసుకోండి..

-వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి..

వీణవంక ప్రతినిధి, జనవరి 11 ( తెలంగాణ పత్రిక).



వీణవంక మండలంలోని 18 సంవత్సరాలు నిండినటువంటి యువతి, యువకులు డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలనుకోనే వారు రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా సదవకాశం కలిపిస్తున్నామని, లైసెన్స్ లేని వారుఈ సద్వినియోగం చేసుకోవాలని, లైసెన్స్ తీసుకునేవారు సంబంధిత డాక్యూమెంట్స్ తో జనవరి 11 తేదీ నుండి జనవరి 22 తేదీ వరకు పోలీస్ స్టేషన్లో దరఖాస్తు చేసుకోగలరని, డ్రైవింగ్ లైసెన్స్ తీసుకునేవారు,డేట్ అఫ్ బర్త్ ప్రూఫ్ కోసం టెన్త్ క్లాస్ మెమో, పాన్ కార్డు,అడ్రస్ ప్రూఫ్ కోసం ఆధార్ కార్డు వెంట తీసుకుని రావాలని, మీకు ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే, కానిస్టేబుల్ రఘుపతి 8712657293,కానిస్టేబుల్ దినేష్ 8374513830 లను ఫోన్ నెంబర్లలో సంప్రదించగలరని వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి ఓ ప్రకటనలో తెలియజేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి రిలే నిరాహార దీక్షకు మద్దతు వెల్లువ



ఇల్లంతకుంట జనవరి 11 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండలంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి కై చేపట్టిన రిలే నిరాహార దీక్ష నేడు నాలుగో రోజు కొనసాగింది. ఈ కార్యక్రమంలో మానకొండూర్ మాజీ శాసనసభ్యులు డాక్టర్. రసమయి బాలకిషన్ పాల్గొని దీక్షకు సంఘీభావం తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, ఆటో యూనియన్ నాయకులు తదితరులు దీక్షా శిబిరాన్ని సందర్శించి మద్దతు ప్రకటించారు.ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ద

## తెలంగాణ దివ్యాంగుల సేవా సంస్థ ఆధ్వర్యంలో 'మనం'

-క్యాలెండర్2026 ఆవిష్కరణ

-బీర రవీంద్రనాథ్ చేతుల మీదుగా ఆవిష్కరణ



భద్రాద్రి కొత్తగూడెం జనవరి 11 ( తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో తెలంగాణ దివ్యాంగుల సేవా సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన 'మనం' క్యాలెండర్2026ను శనివారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బీర రవీంద్రనాథ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. దివ్యాంగుల సంక్షేమానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని, సమాజంలో వారిపై ఉన్న అవగాహనను పెంచడంలో 'మనం' క్యాలెండర్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు. దివ్యాంగుల హక్కులు, సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రిపోర్టర్లు, అలాగే బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి కురుమల శంకర్ పాల్గొని సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. దివ్యాంగుల అభ్యున్నతికి తెలంగాణ దివ్యాంగుల సేవా సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, దివ్యాంగులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చివరి వారం ఘనంగా సాగిన మల్లన్న పట్నాలు, బోనాలు ..

-మహిమ కలిగిన మల్లికార్జున స్వామిని కొలుసుకున్న భక్తులు..

వీణవంక ప్రతినిధి, జనవరి 11( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల వ్యాప్తంగా ఆదివారం మల్లన్న పట్నాలు, బోనాల ఉత్సవాలను భక్తులు ఘనంగా జరుపుకున్నారు. మార్గశిర మాసం ఆరంభం నుండి మల్లికార్జున దివ్య ఆశీస్సుల కోసం సాట్టి ఏడువారాలతో నియమనిష్టలతో ఉండి మల్లికార్జునుడికి భక్తులు చివరి రోజున ఆదివారం బోనాలు వండి మల్లికార్జునుడికి నైవేద్యం సమర్పించారు. మరికొందరు భక్తులు ప్రతి ఏటా మల్లికార్జునుడికి ఆదివారం, బుధవారం బెల్లం తో వండిన బోనం, పసుపుతో వండిన బోనం రెండు బోనాలతో పూజ గదిని, పసుపు, కుంకుమ, మామిడి తోరణాలతో, బంతిబంతి పూలతో అలంకరించుకొని, భక్తిశ్రద్ధలతో, గ్రామ దేవతలను దర్శించుకుని, టెంకాయలు కొట్టి,తమ కోరికలు తీర్చాలని మల్లికార్జున స్వామిని వేడుకున్నారు.



వీణవంక మండలంలోని హిమ్మత్ నగర్ గ్రామంలో మాజీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్వి అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ స్వగృహంలో ఆదివారం మల్లికార్జున స్వామి పట్నాలను కుటుంబ సమేతంగా కన్నుల పండుగగా జరుపుకున్నారు. పట్నాలలో ఒగ్గుజగ్గులతో, డప్పు దమరుకంతో, ఒగ్గు పూజారులు మల్లికార్జున చరిత్ర కథ చెబుతూ, బంధువుల రాకతో,శివసత్తుల పూనకాలతో గృహ ఆవరణ దద్దరిల్లింది. యాదవుల ఇలవేల్పైన మల్లికార్జున స్వామిని ప్రతి ఇంట్లో పట్నాలు 5 సంవత్సరాలకు ఒకసారి వేసుకుని, మల్లికార్జున స్వామిని కొలుచుకోవడం ఏండ్లుగా వస్తున్న ఆచారం. మల్లికార్జున స్వామి దేవస్థానాలు శ్రీశైలం మల్లికార్జున స్వామి, కొమురవెల్లి మల్లికార్జున స్వామి, ఐనవోలు మల్లికార్జున స్వామి, ఓదెల మల్లికార్జున స్వామి రూపాలు ఒకరైన, ప్రతి రెండేళ్లకు ఒకసారి మల్లికార్జున స్వామిని దేవాలయాలకు వెళ్లి దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం. మల్లికార్జునస్వామి భక్తులు మాట్లాడుతూ.. కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారం మల్లికార్జున స్వామి అని, గ్రామంలోని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, గ్రామ ప్రజలందరూ పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో మల్లికార్జున స్వామిని కొలుచుకోవడం వల్ల, ప్రతి ఇంటిపై మల్లికార్జునస్వామి దివ్య ఆశీస్సులతో నిండు నూరేళ్లు సకలభోగ భాగ్యాలతో వర్ధిల్లుతారని అన్నారు.

## తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాలి

-మహిళలలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే దేశాభివృద్ధి

-ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందించిన సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

మిర్యాలగూడ ప్రతినిధి//జనవరి 11:(తెలంగాణ పత్రిక):-

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాలని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి కోరారు. ఐద్వా, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణం హౌజింగ్ బోర్డులోని 15వ వార్డులో ఆదివారం ముగ్గులు పోటీలు నిర్వహించారు. గెలుపొందిన మహిళలకు బహుమతులతో పాటు పాల్గొన్నవారికి కన్సోలేషన్ బహుమతులు అందచేసరు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా మహిళలు ముగ్గులు వేశారని కొనియాడారు. మహిళల పట్ల ఇంకా వివక్ష కొనసాగుతుందని, ప్రభుత్వాలు మహిళలకు అన్ని





రంగాల్లో రిజర్వేషన్లు కల్పించి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే దేశాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులు అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన చట్టాలు తీసుకురావాలని అన్నారు. మహిళల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వాలు ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. తెలంగాణ సంస్కృతిని కాపాడేవిధంగా ప్రభుత్వం నిధులు కేటాయించాలన్నారు. మహిళల్లో ప్రతిభను వెలికితీసేందుకు ఐద్వా, డీవైఎఫ్ఎ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, బావండ్ల పాండు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాగిరెడ్డి మంగారెడ్డి, ఐద్వా నాయకులు పాదూరి గోవర్ధన, అరుణ, ఊర్మిళ, కౌసల్య, కరీమున్నీసాబేగం, పూలమ్మ, వెంకటరెడ్డి, లక్ష్మీనారాయణ నాయకులు పాల్గొన్నారు.

## రేనాటి వీరుడు వడ్డే ఓబన్న, తొలి స్వాతంత్ర్య సమరయోధుడి గర్జన

సిపాయిల తిరుగుబాటుకు ముందే బ్రిటీష్ పాలనపై సాయుధ పోరాటం

ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సైన్యానికి వెన్నెముకగా నిలిచిన విప్లవ వీరుడు

రవీంద్ర భారతి వేదికగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలో పాల్గొన పల్లపు సురేందర్

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జనవరి 11,(తెలంగాణ పత్రిక)

వడ్డెరల ముద్దు బిడ్డ, రేనాటి వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ వడ్డే ఓబన్న గారి 219వ జయంతి సందర్భంగా ప్రజా ఉద్యమ నాయకుడు, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పల్లపు సురేందర్. నాయకత్వంలో భారీ జనసందోహంతో అజార్ ఆయనకు ఘన నివాళులు అర్పించి, పల్లపు సురేందర్, మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో వడ్డే ఓబన్న పేరు స్వర్ణాక్షరాలతో లిఖించబడాల్సినదని పేర్కొన్నారు. సిపాయిల తిరుగుబాటు (1857)కి దశాబ్దాల ముందే దక్షిణ భారతదేశంలో బ్రిటీష్ వలస పాలకుల దౌర్జన్యాలు, అక్రమ వసూళ్లకు వ్యతిరేకంగా మొట్టమొదటి సాయుధ తిరుగుబాటుకు నాంది పలికిన విప్లవ వీరుడు వడ్డే ఓబన్న అని తెలిపారు. ఆయన సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తుందని కొనియాడారు. కర్నూలు జిల్లా రేనాటి ప్రాంతంలో 1807 జనవరి 11న సంచార జాతికి చెందిన వడ్డెర కులంలో జన్మించిన వడ్డే ఓబన్న, బ్రిటీష్ ఈస్టు ఇండియా కంపెనీ అధికారుల అన్యాయ శిస్తులు, దౌర్జన్యాలపై తిరుగుబాటు చేసిన తొలి స్వాతంత్ర్య సమరయోధుల్లో ఒకరని వివరించారు. శిస్తుల వసూళ్ల విషయంలో బ్రిటీష్ అధికారులు మరియు రేనాటి పాలెగాళ్ల మధ్య మొదలైన ఘర్షణలు క్రమేణా సాయుధ పోరాటంగా మారాయని తెలిపారు. ఈ పోరాటంలో నొస్సం పాలెగాడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి నిర్వహించిన సాయుధ ఉద్యమం చారిత్రక మైలురాయిగా నిలిచిందని, ఆ ఉద్యమానికి సైన్యాధ్యక్షుడిగా వడ్డే ఓబన్న కీలక బాధ్యతలు నిర్వహించారని చెప్పారు. వడ్డెర్లు, బోయలు, చెంచులతో పాటు ఇతర సంచార తెగలను ఏకతాటిపైకి తెచ్చి సుమారు పది వేల మంది సైన్యాన్ని ఏర్పాటు చేసి, బ్రిటీష్ సైన్యానికి ధీటుగా వీరోచితంగా పోరాడిన




మహోన్నత వ్యక్తి వడ్డే ఓబన్న అని కొనియాడారు. బీసీ వర్గాలకు చెందిన వడ్డే ఓబన్న జీవితం సామాజిక సమానత్వం, స్వాతంత్ర్య కాంక్షకు ప్రతీకగా నిలుస్తుందని, ఆయన త్యాగాలు, పోరాట పటిమను భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వక్తలు పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన చూపిన ధైర్యం, త్యాగస్ఫూర్తి యువతకు ఆదర్శమని అన్నారు.

వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి ఘన నివాళులు అర్పిస్తూ, ఆయన ఆశయాలను కొనసాగించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సోదరులు, నాయకులు, కార్యకర్తలు, నేతలు, తదితరులు పాల్గొన్నారు..

## బ్రిటీష్ వారిని గడగడలాడించిన యోధుడు వడ్డే ఓబన్న

-రేనాటి యోధుడు వడ్డే ఓబన్న జయంతి కార్యక్రమంలో పాల్గొన్న పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

-పెద్ద ఎత్తున తరలివచ్చిన వడ్డెర సంఘం నాయకులు, కార్యకర్తలు

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జనవరి 11 (తెలంగాణ పత్రిక)

వడ్డెర ముద్దుబిడ్డ, స్వాతంత్ర్య సమరయోధుడు, రేనాటి వీరుడు శ్రీ వడ్డే ఓబన్న గారి జయంతి సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని కేశవ నగర్‌లో నిర్వహించిన జయంతి వేడుకల్లో పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ, తో కలిసి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ వడ్డే ఓబన్న గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి, ఆయన చేసిన త్యాగాలు మరియు దేశానికి అందించిన సేవలను స్మరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వడ్డెరల ముద్దు బిడ్డ ,స్వాతంత్ర్య సమరయోధులు, రేనాటి వీరుడు శ్రీ వడ్డే ఓబన్న గారి 219 వ జయంతి శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని, ఆ



మహనీయుని స్మృతికి ఘన నివాళులు అర్పిస్తున్నాను. సిపాయిల తిరుగుబాటుకు ముందే బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన విప్లవ వీరుడు వడ్డే ఓబన్న. దేశం కోసం పోరాడిన తొలి స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సైన్యానికి వెన్నెముకలా నిలిచారు. ఆయన సాగించిన అలుపెరుగని పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకం. వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ఆ మహనీయుని త్యాగాలను స్మరించుకుందాం అని ,ఆయన పోరాట జీవితం యువత కు ఆదర్శం అని కొనియాడారు. ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి ముందే దక్షిణ భారతదేశంలో బ్రిటీష్ వలస పాలకుల ఆగడాలు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా మొట్టమొదటి స్వాతంత్ర్య పోరాటం జరిపిన రేనాటి యోధుడు వడ్డే ఓబన్న అని , బీసీ ముద్దు బిడ్డ, కర్నూలు జిల్లా రేనాటి ప్రాంతంలో 1807 జనవరి 11న సంచార జాతికి చెందిన వడ్డెర కులంలో ఓబన్న జన్మించారని, శిస్తులు వసూలు విషయంలో బ్రిటీష్ ఈస్టు ఇండియా కంపెనీ అధికారులకు మరియు రేనాటి పాలెగాళ్లకు మధ్య ప్రారంభమైన ఘర్షణలు క్రమేపీ సాయుధ పోరాటాలుగా మారాయన్నారు. నొస్సం పాలెగాడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన సాయుధ పోరాటం ఇందులో ముఖ్యమైందన్నారు. ఈ పోరాటంలో సైన్యాధ్యక్షుడిగావున్న వడ్డే ఓబన్న వీరోచిత పాత్రను పోషించారని, వడ్డెర్లు, బోయలు మరియు చెంచులతో కూడిన సంచార తెగల సైన్యాన్ని 10 వేలమందితో ఏర్పాటు చేసుకొని బ్రిటీష్ సైన్యంతో వీరోచితంగా పోరాడిన మహోన్నత వ్యక్తి వడ్డే ఓబన్న అని అన్నారు. బ్రిటీష్ పాలకుల దౌర్జన్యానికి వ్యతిరేఖంగా వడ్డే ఓబన్న చేసిన పోరాట పటిమను భవిష్యత్ తరాలవారికి తెలియచేయాల్సిన బాధ్యత మన అందరి పైన ఉంది అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సోదరులు, నాయకులు, కార్యకర్తలు, స్థానిక నేతలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు..

# ధనుర్మాస వైభవం సారే మహోత్సవం





**- శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం**

**- శ్రీరంగనాథగోదాదేవి నిత్య పూజలు**

**ఆత్మకూరు, జనవరి 11: (తెలంగాణ పత్రిక):**

ధనుర్మాసాన్ని పురస్కరించుకొని ఆత్మకూరు మండల కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు ఘనంగా కొనసాగుతున్నాయి. శ్రీ ఆరుట్ల మాధవమూర్తి ఆచార్యుల నేతృత్వంలో శ్రీరంగనాథ స్వామి, గోదాదేవికి ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం నిత్య పూజలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ధనుర్మాస విశిష్టతను చాటుతూ ఆలయంలో ప్రతిరోజూ గోదాదేవి పాశురాల పఠనం, విష్ణు సహస్రనామ పారాయణం, ప్రత్యేక అర్చనలు, నైవేద్య కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఈ పూజలతో ఆలయ ప్రాంగణం మొత్తం ఆధ్యాత్మిక శోభతో నిండిపోగా, గోవింద నామస్మరణతో మారుమోగుతోంది. ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఉదయం కుడారై , సారే సమర్పణ మహోత్సవంను శ్రీరంగనాథ స్వామి, గోదాదేవికి భక్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు సంప్రదాయ పద్ధతిలో గోదాదేవికి సారే సమర్పించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను భక్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర స్వామి మాలా దీక్షదారులు, మహిళా భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సెయింట్ జాన్స్ హైస్కూల్లో ఎస్సెస్సీ 2000-01 బ్యాచ్ ఘనంగా పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళనం




**పరకాల/గీసుకొండ జనవరి 11 తెలంగాణ పత్రిక**

గీసుకొండ మండలం, మరియపురం గ్రామంలోని సెయింట్ జాన్స్ హైస్కూల్లో ఆదివారం ఎస్సెస్సీ 2000-01 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈకార్యక్రమంలో సెయింట్ జాన్స్ హైస్కూల్ పూర్వపు ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ నిర్మల, ఉపాధ్యాయులు రోజ్ మేరీ,మర్గరీత,శాంతమేరీ, విజయనిర్మల,సునిత, క్రిష్ణమూర్తి,నర్సయ్య , రాజయ్య, యాదగిరి, నరేందర్, బిక్షపతి, పాపిరెడ్డి , ఇన్నారెడ్డి, బాలశౌరెడ్డి, రాంమూర్తి, రామ్మోహన్, భారతి కైలాసం,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఓసి జేసి సింహ గర్జనకు భారీగా తరలిన ఓసీలు



**నర్సంపేట/దుగ్గొండి జనవరి 11 తెలంగాణ పత్రిక**

హనుమకొండ ఆర్ట్ అండ్ సైన్స్ కాలేజ్ గ్రౌండ్లో జరిగిన ఓసిల సింహ గర్జనకు దుగ్గొండి మండలం నుండి భారీగా ఓసీలు తరలి నట్లు మండలంలోని వివిధ గ్రామాల నుండి దాదాపు 40 బస్సులలో 500 మంది ఓసీలు తరలి వెళ్ళినట్లు బాధ్యులు చల్ల నరసింహారెడ్డి తెలిపారు. మండలంలోని చాపలబండ,నాచినపల్లి, తిమ్మంపేట మహ్మదాపురం లక్ష్మి పురం, చంద్రయ్య పల్లె, దుగ్గొండి,రేకంపల్లి గ్రామాలతో పాటు మిగిలిన గ్రామాల్లో ఉన్న ఓసీలు సింహ గర్జనకు హాజరయ్యారు. చాపల బండ గ్రామం నుండి అధ్యక్షులు ఆరే వీరారెడ్డి అధ్యక్షతన 50 మంది రెడ్డి సభ్యులుపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు, పాలకవర్గ సభ్యులు సభ్యులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పర్యవేక్షించిన





**-పీసీసీ సభ్యులు పెండెం రామానంద్**

**నర్సంపేట జనవరి 11 తెలంగాణ పత్రిక**

నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు పెద్దలు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత దొంతి మాధవరెడ్డి సహకారంతో నర్సంపేట మున్సిపాలిటీలోని 25వ వార్డులో సరోజినీదేవి రోడ్డు వీరభద్ర రైస్ మిల్ నుండి నర్సంపేట మెయిన్ రోడ్ కోర్టు వరకు జరుగుతున్న సీసీ రోడ్లు సైడ్ కాలువల నిర్మాణ పనులను వార్డులో దాదాపు 70లక్షలతో జరుగుతున్న ఇతర అభివృద్ధి పనులను పర్యవేక్షించిన టీపీసీసీ సభ్యులు స్థానిక తాజా మాజీ కౌన్సిలర్ పెండెం లక్ష్మీరామానంద్ ..ఈ కార్యక్రమంలో నర్సంపేట మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి రమేష్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పంబి వంశీకృష్ణ, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, గుడికందుల సదానందం, కొర్ర రాహుల్, భూక్య గణేష్, పర్శ వెంకన్న, కీసరి భార్గవ్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## అభివృద్ధికి చూసి ఓర్వలేని బీఆర్ఎస్, బిజెపి



**ఆమనగలు జనవరి 11 తెలంగాణ పత్రిక**

పది సంవత్సరాలు రాష్ట్రంలో మరియు నియోజకవర్గంలో 5 సంవత్సరాలు అధికారంలో ఉండి ఏనాడూ ప్రజల సమస్యలను పట్టించుకొని బీఆర్ఎస్, బిజెపి నాయకులు ఇప్పుడు మున్సిపాలిటీ ఎలక్షన్లో రానున్న తరుణంలో ప్రజలు గుర్తుకు వచ్చారా అని ప్రశ్నించారు. రంగారెడ్డి జిల్లా ఆమనగల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు వస్పూల మానయ్య మాట్లాడుతూ గత నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ వచ్చాక ఆమనగల్ మున్సిపాలిటీలో అభివృద్ధిలో ముందు భాగంగా వెళు తున్నందుకు నాయకులకు ఇమడ లేక పది సంవత్సరలు అధికారంలో కనీస సీసీ రోడ్డు వేయని వాళ్లు ఈరోజు ప్రజల మధ్యన తిరుగుదాం సిగ్గుచేటు అన్నారు. ఆమనగలు పట్టణాని ఏనాడైనా పట్టించుకున్న పాపాన లేని టిఆర్ఎస్ నాయకులు కల్వకుర్తి శాసనసభ్యులు చేస్తున్న అభివృద్ధిలో వారి కంట కంట పడతలేదా అని ప్రశ్నించారు. ఆమనగల్ పట్టణంలో 15 వార్డులలో వీధిలైట్లు సిసి రోడ్లు 100 డ్రైనేజ్ 50 పడకల ఆసుపత్రి ఆమనగల్ నుంచి ముస్తోరు పల్లి బీటీ రోడ్డు ఇవన్నీ వారికి కనిపిస్తే లేవా అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జగన్, పట్టణ అధ్యక్షుడు పసుపుల మానేయ, ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కృష్ణ నాయక్, కాంగ్రెస్ నాయకుడు హాలీం, ఖాదర్ ఖాద్రి, కాల మల్లయ్య, ప్రసాద్, మల్లేష్, పులి కంటి మైసయ్య, సత్యం, నాజర్, ధోని, వెంకటేష్, సాయి, శీను, శివ, రాగ్య నాయక్, రమేష్ నాయక్, క్రిష్ణ యాదవ్,హంజాద్, తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి ఊరేళ్తున్నారా..! జాగ్రత్తలు పాటించాలి

**-ఎస్సై వెంకన్న**

**చండూర్ తెలంగాణ పత్రిక జనవరి 11**



చండూర్ మండలంలో సంక్రాంతి పండుగ సందర్భంగా అనేక మంది తమ స్వగ్రామాలకు ప్రయాణాలు చేస్తారు. ఈ సమయంలో ఖాళీగా ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకొని చోరీల నియంత్రణకు ప్రత్యేక చర్యలు, కాలనీలు, ఇళ్లు, షాపులు, అపార్టుమెంట్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. ఇంట్లో లేని సమయంలో నమ్మకమైన ఇరుగుపొరుగు వారిని ఇంటిని గమనించమని చెప్పాలి. విలువైన వస్తువులను ద్విచక్ర వాహనాల డిక్కీలు లేదా కార్లలో వదిలివేయరాదు. వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలపరాదు. బీరువా తాళాలను ఇంట్లో ఉంచకుండా మీతో పాటు తీసుకెళ్లాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి ఊర్లకు వెళ్లేవారు ఇంట్లో ఒక గదిలో లైట్ వెలిగించి ఉంచడం మంచిది. ఇంటి ముందు చెత్త, పత్రికలు, పాల ప్యాకెట్లు పేరుకుపోకుండా చూడాలి. పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చమని చెప్పాలి. విలువైన వస్తువులు, ఆర్థిక విషయాలను ఇతరులతో పంచుకోవద్దు. వాహనాలకు హ్యాండిల్ లాక్ తో పాటు వీల్ లాక్ తప్పనిసరిగా వేయాలి. ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవడం ఉత్తమం. అని తెలియజేశారు. అనుమానిత వ్యక్తులను వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.

## మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రజావాణి వాయిదా జిల్లా కలెక్టర్ నిర్ణయం

**సంగారెడ్డి జనవరి 11 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి....**



సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో ప్రతివారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ఈనెల 12వ తేదీన రద్దు చేయబడిం ది . మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లు మరియు జిల్లా అధికారులు నిమగ్నమై ఉండటమే దీనికి కారణమని జిల్లా కలెక్టర్ ప్రావిణ్య తెలిపారు ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని ఆమె సూచించారు ఈ రద్దు వల్ల ప్రజలు తమ సమస్యలను నేరుగా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని తాత్కాలికంగా ఆటంకం ఏర్పడిందని తెలిపారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## బిఆర్ఎస్ శ్రేణులకు అండగా ఉంటా

**-మాజి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**



**ఆత్మకూర్ : జనవరి 11, (తెలంగాణ పత్రిక):**

కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హన్మకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆత్మకూరు గ్రామ ఉప సర్పంచ్ బాషబోయిన పైడి ని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ పైడి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని ఆయన సవివరంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడి వైద్యులతో మాట్లాడి, అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు అందిస్తూ మెరుగైన చికిత్స అందించాలని మాజీ ఎమ్మెల్యే కోరారు. ఉప సర్పంచ్ త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వెంట పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పరామర్శలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## కొనసాగుతున్న రెండో సీజన్ మీడియా క్రికెట్ టోర్నమెంట్



**ముధోల్:11జనవరి(తెలంగాణ పత్రిక)**

మండల కేంద్రమైన ముధోల్ లోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా రెండో సీజన్ టోర్నమెంట్ అట్టహాసంగా కొనసాగుతుంది. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల మైదానంలో విడిసి అధ్యక్షులు విట్టల్,మండల మాజీ ఎంపీపీ ఆఫ్రోజ్ ఖాన్,బీజేపీ అధ్యక్షులు కోరి పోతన్న,మాజీ ఎంపీటీసీ దేవోజీ భూమేష్ ,మాజీ ఉప సర్పంచ్ గడ్డం సుభాష్, మగ్దూమ్,మదన్ మోరే,వార్డ్ సభ్యులు ధర్మపూరి శ్రీనివాస్ లు టాస్ ఎగరవేసి మ్యాచ్ లను ప్రారంభించారు. శనివారం నాలుగు మ్యాచ్ లు నిర్వహించగా బైంసా ఏపీ వారియర్,సహా ధర్మాబాద్, కేశవ టీమ్, లగాన్ (భైంసా) జట్లు గెలుపొందాయి. సంక్రాంతి సెలవులు కావడంతో మైదానంలో యువకులు, అభిమానులతో క్రికెట్ టోర్నమెంట్ ఎంతో ఉత్సాహంగా కొనసాగుతుంది. ఏలాంటి ఇబ్బందులు కలగకుండా ఎలక్ట్రాన్ మీడియా సభ్యులు క్రీడాకారులకు అన్ని ఏర్పాట్లను చేస్తున్నారు.

## దేశ సంస్కృతిని కాపాడుకుందాం .సిపిఐ

**సదాశివపేట,జనవరి 11, (తెలంగాణ పత్రిక )**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో సదాశివపేట సిపిఐ పట్టణ కార్యాలయం వద్ద ముగ్గుల పోటీలు నిర్వహించడం అనంతరం ముఖ్య అతిథులుగా హాజరైన పురం రమాదేవి కటకం సప్న చేతుల మీదుగా బహుమతులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.తాజుద్దీన్ మాట్లాడుతు దేశంలో నేడు యువత మన భారత దేశ సంస్కృతిని మర్చిపోయి ప్రపంచీకరణ లో భాగంగా పాశ్చాత్తా సంస్కృతి కీ అలవాటు పడి తల్లిదండ్రుల మాటలు వినకుండా చెడు వ్యాసనాలకు అలవాటు పడి తెలిసి తెలియని వయసులో నేరాలు చేస్తూ వారి జీవనాలను నరకం చేసుకుంటా ఉన్నారు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో అనేక సంవత్సరాల నుండి సంస్కృతి మరియు యువతను కాపాడేందుకు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి తన వంతు కృషి చేస్తుంది అలాగే ప్రభుత్వం మరియు ప్రభుత్వ అధికారులు కళా ప్రదర్శనలు సెమినార్లను ఏర్పాటు చేసి యువతను కాపాడేందుకు తమ వంతు కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి.షఫీ అహ్మద్, సత్యమ్మ, అను సుజా, గంగమ్మ,సాధకాలి యాకూబ్,పూలమ్మ,వినోద, మంజుల,రజిని,లక్ష్మి,బిపాషా, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నాచారంలో సీడీఎస్ జిమ్ ను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 11 తెలంగాణ పత్రిక**

నాచారం ఓల్డ్ విలేజ్లోని సిడిఎస్ బిల్డింగ్లో నూతనంగా ఏర్పాటు చేసిన సిడిఎస్ జిమ్ (సీడీస్ జిమ్) ను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు . ఈ సందర్భంగా జిమ్ నిర్వాహకులు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నేటి యువతతో పాటు అన్ని వయసుల వారు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఎంతో ఉందని ఇలాంటి జిమ్ల ఏర్పాటు ద్వారా ప్రజలకు ఆరోగ్యకర జీవనశైలి అలవడుతుందని అన్నారు. నాచారం ప్రాంత ప్రజలకు ఈ జిమ్ ఎంతో ఉపయోగకరంగా మారుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్ స్థానిక నాయకులు అధికారులు యువకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సద్గురు త్యాగరాజ స్వామి దివ్య ఆరాధనోత్సవము శ్రీరామ మందిరం బోధన్ శంకర్ నగర్ లో నిర్వహించారు





**తెలంగాణ పత్రిక బోధన్ మండలం జనవరి.11.**

నిజాంబాద్ జిల్లా బోధన్ మండలంలోని శ్రీరామ మందిరం శకర్ నగర్ లో సద్గురు త్యాగరాజ స్వామి దివ్య ఆరాధనోత్సవ కార్యక్రమం శ్రీనివాస్ గౌరీ శంకర శాస్త్రి తమ్ముళ్ళ మరియు కుటుంబ సభ్యులందరూ కలిసి శ్రీ త్యాగరాజ స్వామి దివ్యా అరద నోత్సవా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం వందమందిని సంగీత విద్వాంసులుగా తయారు చేయాలని ఈ ఉత్సాహ కమిటీ ఉద్దేశం. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథి శ్రీనివాస్ గౌరీ శంకర శాస్త్రి మరియు. బోధన్ పట్టణ పెద్దలు. శర్మ ఆలయ కమిటీ చైర్మన్. రవి కిరణ్ ప్రవీణ్ గుప్తా సుబ్రహ్మణ్య దీక్షలు స్వప్న రాణి నరేష్ రావు గౌరీ శంకర శాస్త్రి ప్రతాప్ ఉదయశ్రీ శ్రీనివాస్ గంధం శంకర్ ఇట్టి కార్యక్రమానికి సంగీత విద్వాంసులు. వివిధ గ్రామాల నుండి వచ్చినటువంటి సంగీత విద్వాంసులకు శాలువా కప్పి సన్మానం చేసి జ్ఞాపికను అందజేయడం స్టేజి మీదకు వచ్చిన పెద్దలందరికీ శాలువాతో సన్మానం చేసి ప్రతి ఒక్కరికి జ్ఞాపకం అందజేయడం జరిగింది అనంతరం సంగీతం నేర్చుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం మరియు అలాగే అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి వందల సంఖ్యలో సంగీతం నేర్చుకున్న వారు హాజరై ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించుకున్నారు

## పేకాట, కోడిపందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు

**-సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి**

**-ఎస్పీ: డి. వి. శ్రీనివాస రావు,**



**వెల్దుర్తిమండల ప్రతినిధి,జనవరి11 (తెలంగాణ పత్రిక):**

మెదక్ జిల్లా పరిధిలో పేకాట, కోడిపందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా నియంత్రించేందుకు పోలీస్ శాఖ కఠిన చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ తరహా అక్రమ కార్యకలాపాలు శాంతిభద్రతలకు భంగం కలిగించడమే కాకుండా యువతను తప్పుదోవ పట్టించే ప్రమాదం ఉందని అన్నారు. అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయడం జరిగిందని, అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నిరంతర వాహన తనిఖీలు, రాత్రిపగలు గస్తీ ముమ్మరం చేసినట్లు తెలిపారు. పేకాట, కోడిపందాలు నిర్వహించే వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి, కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. అలాగే ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారి గురించి సమాచారం తెలిసిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో గానీ లేదా డయల్100 ద్వారా గానీ పోలీసులకు తెలియజేయాలని జిల్లా ఎస్పీ ప్రజలను కోరారు. ప్రజలు అందించే సమాచారం ఆధారంగా తక్షణమే చర్యలు చేపడతామని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు, వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని ఆయన హామీ ఇచ్చారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం ఎంతో కీలకమని, చట్ట విరుద్ధ కార్యకలాపాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారు.

## మున్సిపాలిటీని పర్యాక్షేంచిన అదనపు కలెక్టర్




**చండూర్ తెలంగాణ పత్రిక జనవరి 11**

రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సన్నాహక పనుల సమీక్ష నిమిత్తం అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అశోక్ రెడ్డి, ఆదివారం నాడు చండూరు మున్సిపాలిటీను సందర్శించారు. సంబంధిత మున్సిపాలిటీలో మొత్తం 10 వార్డులు ఉండగా, 20 పోలింగ్ స్టేషన్లు ప్రతిపాదించబడినట్లు తెలియజేశారు.ఇప్పటివరకు 128 అభ్యంతరాలు అందినట్లు గమనించి, అవి ఏ విధంగాపరిష్కరించబడినాయో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అభ్యంతరాలు తెలిపిన వారిని పరిగణలోకి తీసుకుని, వాటిని నిర్దిష్ట ప్రొఫార్మాలో నమోదు చేయడం అవసరమని ప్రత్యేకంగా నొక్కి చెప్పారు. అలాగే, రాబోయే రోజుల్లో చేపట్టవలసిన కార్యాచరణ లక్ష్యాలను సమర్థవంతంగా పూర్తి చేయాలని సమావేశంలో స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ సమావేశంలో చండూరు మున్సిపాలిటీ కమిషనర్ మల్లేశం,సంబంధిత వార్డు అధికారులు, మున్సిపాలిటీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు



**కూకట్‌పల్లి జనవరి 11 (తెలంగాణ పత్రిక)**

కూకట్‌పల్లిలోని కేపీహెచ్‌బీ కాలనీ 4వ ఫేజ్ లో బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వహించారు. జనసేన నాయకులు ప్రేమ్ కుమార్, కేపీహెచ్‌బీ కాలనీ 114 డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ ఎస్.ప్రీతంరెడ్డి, గురుప్రసాద్ హాజరై ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన మహిళలకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా నాయకురాలు సులోచన, స్వర్ణ, భాగ్య, భవాని, యువమోర్చా నాయకులు హుస్సేన్, ప్రేమ్, మహేందర్, కుమార్, జనసేన నాయకులు కొల్ల శంకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల గుండె ధైర్యం జగ్గారెడ్డి

సదాశివపేట, జనవరి 11, (తెలంగాణ పత్రిక)

జగ్గారెడ్డి పేరు తెలియని వారు లేరు అంటే అతిశయోక్తి కాదు. తెలంగాణ రాష్ట్రంలో దమ్మున్న లీడర్ అని పేరు ఎందరో యువ నాయకులకు ఆదర్శం. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం సైతం జగ్గారెడ్డి నాయకత్వం అంటే ఇష్టం రాజకీయంలో ఒక పదవి సాధిస్తే సంపాదన మీద ధ్యాస పెట్టె నాయకులు ఉన్న ఈ కాలంలో పదవి ఉన్నా లేకున్నా ప్రజల పక్షాన నిలబడ్డ నాయకుడు జగ్గారెడ్డి ఆపదలో ఉన్న వాళ్లకు అండగా నిలుస్తూ ఆపద్బంధువుగా మారినాడు. ఆపద వస్తే చాలు ఆశగా జగ్గారెడ్డి ఇంటి వైపు చూసే జనాలకు నేనున్నాను అనే గుండె ధైర్యం ఇచ్చే ఏకైక నాయకుడే ఈ జగ్గారెడ్డి. కులం మతం జాతి వర్గం అనే భేదం లేకుండా జనాలందరినీ ఒకే రకంగా చూసే గుణం .ప్రతిక్షణం ప్రజల పక్షాన ఆలోచన చేసే వ్యక్తిత్వం. తన ఇంటికి వెళ్లిన వ్యక్తిని ఏనాడు ఖాళీ చేతులతో పంపలేదు. ఈనాటి ప్రజలకు ఇలాంటి నాయకుడే కావాలి. పురాణాలలో విన్నాం శిబి చక్రవర్తి, కర్ణుడు వాళ్లను చూడలేము గాని బహుశా మా జగ్గారెడ్డి లాగే ఉంటారేమో దేనికి వెనకాడకుండా ఏది అడిగినా కాదనకుండా ఇచ్చే గుణం ఆయనకే సొంతం. ప్రతి నాయకుడిలా ఏదో ఒక వెలితి కనబడుతుంది కానీ మా జగ్గన్న నాయకత్వంలో ప్రతిసారి ఒక కొత్తదనం కనబడుతుంది. ఆ కొత్తదనాన్ని చూస్తే చాలు మాకు నూతన ఆనందోత్సవాలు చిగురుస్తాయి. ఎంత ఎదిగిన ఒదిగి ఉండాలనేది జీవితంలో చేసి చూపిస్తున్న నాయకుడు మన జగన్న. ఆయన నాయకత్వం ముందు తరాలకు ఆదర్శం



ఆయన మాట మాకు ఒక శాసనం. ఎందరో యువ నాయకుల భవిష్యత్తుకు పునాది మా జగ్గన్న చూపే మార్గం.ఏదేమైనా ఇప్పటివరకు జగ్గన్నలాంటి నాయకుడిని చూడలేము భవిష్యత్తులో చూడబోము...
మీ అభిమాని కోడూర్ శరత్ చంద్ర

## అయ్యప్ప స్వామి ఆభరణాల ఊరేగింపులో అందరూ పాల్గొని విజయవంతం చేయండి





సదాశివపేట, జనవరి 11, (తెలంగాణపత్రిక)

ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆభరణాల ఊరేగింపు లో సమస్త భక్తా జనులందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు గురు స్వాములు తెలిపారు. ఆదివారం సదాశివపేట పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ గురు స్వాములు సుధాకర్, గోనె శంకర్ స్వాములు మాట్లాడుతూ ప్రతి ఏటా సంక్రాంతి రోజున అయ్యప్ప స్వామి ఆభరణాల ఊరేగింపు ఆనవాయితీగా వస్తుందని, ప్రత్యేకంగా ఈ సంవత్సరం ఆలయ 28వ వార్షికోత్సవం పురస్కరించుకుని ఈ నెల 12 తేదీ నుండి పూజ కార్యక్రమాలకు ప్రారంభమై14వ తేదీ గురువారం నాడు శ్రీ సంగమేశ్వర దేవాలయంలో అయ్యప్ప స్వామి ఆభరణాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉత్సవ విగ్రహంతో పాటు అయ్యప్ప స్వామి ఆభరణాలను సంగమేశ్వర మందిరం నుండి పట్టణ పురవీధుల గుండా శాస్త్రి రోడ్,మెయిన్ రోడ్,గొల్లకేరి, దుర్గమ్మ గుడి, చెన్న బసవేశ్వర మందిరం, గాంధీ చౌక్ మీదగా అయ్యప్ప స్వామి దేవాలయం వరకు ఆభరణాల ఊరేగింపు కన్నుల పండుగగా కొనసాగుతుందన్నారు. అనంతరం ఆలయంలో భక్తులందరికీ జ్యోతి దర్శనం వీక్షించడానికి ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కావున సమస్త భక్తాజనులందరూ ఊరేగింపులో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా అయ్యప్ప దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఇప్పటివరకు 250 మందికి కంటి ఆపరేషన్లు చేయించడం జరిగిందని, అయ్యప్ప స్వామి దయతో 250 మందికి విజయవంతంగా కంటి ఆపరేషన్లు జరిగాయని తెలిపారు. ఆలయ ప్రాంగణంలో రక్తదాన శిబిరాలు, వైద్య శిబిరాలు కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# పచ్చని పైరును దున్ని నాశనం చేశారని రైతుల గోస





-తమకు న్యాయం చేయాలంటూ రైతు మల్లు భిక్ష్మ రెడ్డి, వెంకట్ రెడ్డి లు పురుగుమందు డబ్బాలతో పొలం వద్ద ఆందోళన
-వారసత్వంగా తమకు వచ్చిన భూమిని మల్లు వీరారెడ్డి కుటుంబీకులు అడ్డుకుంటున్నారని ఆరోపణ
-ముడుపులు తీసుకొని అధికారులు తమకు న్యాయం చేయడం లేదని ఇక చావే శరణ్యం అంటూ పత్రికల ముందు గోడు వెల్లబోసుకున్న రైతులు.
-ఆర్ఐ ఫీల్డ్ రిపోర్ట్ ను ఎమ్మార్వో ముడుపులు తీసుకొని మార్చారని ఆరోపణ

కోదాడ : జనవరి 11(తెలంగాణ పత్రిక)

వారసత్వంగా వచ్చిన తమ పొలంలో సాగు చేసిన పచ్చని పసి పైరును రాత్రికి రాత్రే దున్ని నాశనం చేశారని కోదాడ పరిధిలోని శ్రీరంగపురానికి చెందిన రైతులు మల్లు బిక్షా రెడ్డి, వెంకటరెడ్డిలు కుటుంబ సభ్యులతో కలిసి పురుగుమందు డబ్బాలతో పొలం వద్ద ఆందోళనకు దిగారు. వారసత్వంగా వచ్చిన తమ భూమిని మల్లు వీరారెడ్డి కుమారులు మల్లు వెంకటరెడ్డి, సైదిరెడ్డి,ఏసి రెడ్డిలు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. గత కొంతకాలంగా ఈ వివాదం జరుగుతుందని ఇదే విషయాన్ని కోదాడ ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఇటీవల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సర్వే చేసి ఆ 30 కుంటల భూమి తమది అని రిపోర్టు కూడా ఇచ్చారన్నారు. కాగా కొందరి ఒత్తిడి ప్రలోభాలకు లొంగి ఎమ్మార్వో ఆర్ఐ రాసిన రిపోర్టును మార్చి ఈ భూమి తమకు చెందకుండా నివేదికల రూపొందించారని కన్నీరు మున్నిరయ్యారు. ఈ విషయం కలెక్టర్ కు కూడా ఫిర్యాదు చేశానన్నారు. ఇటీవల కాలంలో తమపై దాడులు కూడా జరగడంతో పోలీసులకు మరణ వాంగ్మూలం తో కూడా ఆశ్రయించామని అయినప్పటికీ పోలీసు అధికారులు సైతం తమకు న్యాయం చేయకుండా ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. తమపై దాడి చేసి ఆక్రమించుకోవాలని చూస్తున్న వారిపై అధికారులు నాయకుల ఒత్తిడితో ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని వాపోయారు. భూ రికార్డుల ప్రకారం గతంలో వారి బాగా పంపిణీ వచ్చిన భూమి ఎన్ఎస్పీ కాల్వ కింద పోయిందని వీరు అదే పోయిన భూమిని అధికారులకు ముడుపులు అప్పగించి రికార్డు లోకి ఎక్కించుకుని తమ భూమి పైకి దౌర్జన్యంగా వస్తున్నారని కలెక్టర్ జోక్యం చూసుకొని విచారణ జరిపించి తమకు న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో కుటుంబ సభ్యులతో కలిసి కోదాడ ఎమ్మార్వో కార్యాలయం ముందు పురుగుమందు దాగి ఆత్మహత్యలు చేసుకోవడం తప్ప మరో దారి లేదని వాపోయారు.

## ఫతే ఖాన్ దర్గా ఉత్సవాల్లో యాత్రికులకు సౌకర్యం కల్పించమని జగ్గారెడ్డి సూచన

సంగారెడ్డి జనవరి 11 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి పట్టణంలో పదేకంగా 141 వ ఉత్సవాలు శుక్రవారం ప్రారంభమై ఆదివారం ముగియనున్నాయి శనివారం రాత్రి టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి మైనార్టీ నాయకులు, దర్గా కమిటీ సభ్యులు వర్ఫ్ బోర్డ్ అధికారులతో కలిసి దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. యాత్రికులకు భోజన వసతి, మంచినీటి సౌకర్యాలు కల్పించాలని ఆయన దర్గా కమిటీ సభ్యులకు సూచించారు. ఈ ఉత్సవాల్లో చాలా మంది యాత్రికులు వస్తారని అలాంటప్పుడు వారిని సౌకర్యాలతో చూసుకొని సభ్యులకు ఉన్నత కమిటీ సభ్యులు సూచుకుంటే మంచిదని సూచించారు. ఇలాంటి ఉత్సవాలకు అనేక సౌకర్యాలు కల్పించాలని ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు. మరియు అధికారులు ప్రజలు చాలామంది పాల్గొన్నారు.



## మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరంజీవి ఆధ్వర్యంలో
## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



సదాశివపేట, జనవరి 11, (తెలంగాణ పత్రిక)

సదాశివపేట పట్టణంలోని రెండవ వార్డులో కాంగ్రెస్ పార్టీకి బలమైన మద్దతు లభించింది. మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు ఆధ్వర్యంలో వీరబద్రియ ముష్టి కుల సంఘానికి చెందిన దాదాపు 100 మంది శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా టీజీఐఐసీ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి నూతనంగా పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలే ప్రజలు పార్టీవైపు ఆకర్షితులయ్యేందుకు కారణమని అన్నారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ నాయకత్వంపై నమ్మకంతోనే తాము ఈ నిర్ణయం తీసుకున్నామని, భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దొంగల ముఠా అరెస్ట్ రిమాండ్ కు తరలింపు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 11

సికింద్రాబాద్ మేడ్చల్ జిల్లాల్లో దొంగతనాలు చేస్తూ జల్సా లకు అలవాటు



పడిన సంగేమ్ జంపయ్య తండ్రి వాడపల్లి పూజారి శంకర్ తండ్రి సత్యనారాయణ కండెల్లి జయప్రకాష్ తండ్రి రవి గోలు శంకర్ అను నలుగురు సికింద్రాబాద్ లోని అంబేద్కర్ నగర్,రైల్ నిలయం చెందినవారు గంభీరావుపేట మండలంలో కోలమద్ది గ్రామంలో మోటార్ దొంగతనం మల్లారెడ్డిపేటలో గొర్రెల దొంగతనం జగదాంబ తండాలో గ్రామపంచాయతీ మోటర్ దొంగతనం ఎల్లారెడ్డిపేట మండలంలోని సింగారం గ్రామంలో వైరు దొంగతనం చేసి అమ్మగా వచ్చిన డబ్బులతో జల్సాలు చేసి తిరుగుతూ సముద్రలింగాపూర్ లో మరో దొంగతనం చేసే ప్రయత్నంలో పెట్రోలింగ్ చేసే పోలీస్ సిబ్బందికి దొరకడంతో వీరి నలుగురి పై కేసు నమోదుచేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని గంభీరావుపేట ఎస్సై పి అనిల్ కుమార్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు

## యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద

-భారతీయ సంస్కృతికి వారధి: స్వామి వివేకానంద-ఒక స్ఫూర్తిదాయక ప్రయాణం

పాపన్నపేట, ప్రతినిధి జనవరి 11:(తెలంగాణ పత్రిక)



స్వామి వివేకానంద జనవరి12-1863న జన్మించిన స్వామి వివేకానంద పూర్వ (నామం నరేంద్రనాథ్ దత్త) భారతీయ తత్వశాస్త్రం, ఆధ్యాత్మికతను ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప సంస్కర్త, యువతకు ఆదర్శం రామకృష్ణ పరమహంస శిష్యుడైన వివేకానంద. తన అద్భుతమైన ప్రసంగాలతో ప్రపంచాన్ని చైతన్యపరిచారు.

**చికాగో ప్రసంగం**

1893 సెప్టెంబర్ 11 న చికాగోలో జరిగిన సర్వమత సమ్మేళనంలో ఆయన చేసిన ప్రసంగం ప్రపంచవ్యాప్తంగా భారతదేశ సంస్కృతి, ఆధ్యాత్మికతకు గుర్తింపు తెచ్చింది.

**బాల్యం విద్యాభ్యాసం**

వివేకానంద అసలు పేరు నరేంద్రనాథ్ దత్త, ఆయన 1863లో కలకత్తాలో జన్మించారు. చిన్నప్పటి నుంచె చురుకైన విద్యార్థి, ఆధ్యాత్మిక భావాలు కలవారు.

**రామకృష్ణునితో అనుబంధం**

స్వామి వివేకానంద రామకృష్ణ పరహంసను గురువుగా స్వీకరించారు. గురువు బోధనలు, జీవితం ఆయనపై చెరగని ముద్ర వేశాయి. రామకృష్ణుని మరణానంతరం, ఆయన శిష్యులతో కలిసి స్వామి వివేకానంద గా మారారు.

**ప్రపంచ వేదికపై భారతదేశం**

1893లో అమెరికాలోని చికాగోలో జరిగిన ప్రపంచ మతాల సభలో ఆయన ప్రసంగించి, హిందూమతం, సనాతన ధర్మం గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పారు. నా సోదర సోదరీమణులారా అంటూ ఆయన ప్రారంభించిన ప్రసంగం ప్రపంచాన్ని ఆకట్టుకుంది.

**సేవా కార్యక్రమాలు**

రామకృష్ణ మిషన్ 1897లో ఆయన రామకృష్ణ మిషన్ స్థాపించారు. ఇది వేదాంత, యోగ తత్వశాస్త్రాలను, మానవసేవను లక్ష్యంగా పెట్టుకున్నాడు. యువతలో ఆత్మవిశ్వాసం, దేశభక్తి నింపడానికి కృషి చేశారు.లేవండి, మేల్కొనండి, లక్ష్యం చేరేంత వరకు నిద్రపోవద్దు వంటి ఆయన నినాదాలు తరతరాలకు స్ఫూర్తినిస్తున్నాయి. బలమైన శరీరం, బలమైన మేధస్సు, బలమైన ఆత్మను కలిగి ఉండాలని బోధించారు. అందుకే జనవరి 12 న స్వామి వివేకానంద జాతీయ యువజన దినోత్సవం గా జరుపుకుంటారు.

# ఎంపీకి శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నేత అల్లూరి రామరాజు

కూకట్‌పల్లి జనవరి 11 (తెలంగాణ పత్రిక)



పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావును భారతీయ జనతా పార్టీ మేడ్చల్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు అల్లూరి రామరాజు నగరంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సత్కరించి న్యూ ఇయర్, సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రామరాజు మాట్లాడుతూ, సంక్రాంతి పండగ ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజల జీవితాల్లో నూతన ఉత్సాహాన్ని తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో సంతోషంగా జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## షార్లెట్స్ అనాథ పిల్లల గృహం విహార యాత్ర

-మాజీ ఎంపీపీ బుర్ర రేఖా మహేందర్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నిర్వాహకులు



అబ్దుల్లాపూర్ మెట్ జనవరి 11( తెలంగాణ పత్రిక ):-

షార్లెట్స్ అనాథ పిల్లల గృహం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎక్స్కర్షన్ విహార యాత్రలో భాగంగా ఆదివారం ఉదయం అబ్దుల్లాపూర్ మెట్ మండల మాజీ ఎంపీపీ బుర్ర రేఖా మహేందర్ గౌడ్ ని వారి కార్యాలయంలో నిర్వాహకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం కోరారు.ఈ కార్యక్రమంలో అబ్దుల్లాపూర్ మెట్ మండల మాజీ కో-ఆప్షన్ సభ్యులు గౌస్ పాషా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ,అనాథ పిల్లల సంక్షేమానికి సంబంధించి మాజీ ఎంపీపీ చూపిస్తున్న ఆసక్తి,సహకారం అభినందనీయమని పేర్కొన్నారు.పిల్లలకు నైతిక విలువలు,నాణ్యమైన విద్య,మెరుగైన ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని వారు సూచించారు.అనాథ పిల్లల అభివృద్ధి సమాజ బాధ్యత అని పేర్కొన్న వారు,ఇలాంటి కార్యక్రమాలు పిల్లల్లో ఆత్మవిశ్వాసం,సామాజిక అవగాహన పెంపొందించేందుకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.ఈ విహార యాత్ర ద్వారా పిల్లలకు కొత్త అనుభవాలు లభించి,వారి మానసిక వికాసానికి దోహదపడుతుందని నిర్వాహకులు అభిప్రాయపడ్డారు.

## 13న కరీంనగర్ కు వెలిచాల రాజేందర్ రావు రాక

- అల్గునూరు చౌరస్తా నుంచి భారీ ర్యాలీ ఘన స్వాగత కార్యక్రమం

కరీంనగర్ టౌన్,జనవరి11(తెలంగాణ పత్రిక)



కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులైన వెలిచాల రాజేందర్ రావు మొట్టమొదటిసారిగా ఈ నెల 13వ తేదీన మంగళవారం కరీంనగర్ రానున్నారు. అలుగునూరు చౌరస్తా వద్ద మంగళవారం ఉదయం 11 గంటలకు కాంగ్రెస్ నాయకులు మాజీ కౌన్సిలర్లు, మాజీ కార్పొరేటర్లు, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ వివిధ సంఘాల నాయకులు ముఖ్యులు, అభిమానులు వెలిచాల రాజేందర్ రావుకు ఘన స్వాగతం పలుకనున్నారు. అనంతరం వారితో కలిసి భారీ ర్యాలీ మధ్య వెలిచాల రాజేందర్ రావు గీత భవన్ చౌరస్తా వద్దకు చేరుకుంటారు. అక్కడ జరిగే సంబురాల్లో పాల్గొంటారు. ఆ తర్వాత మధ్యాహ్నం 1:00గంటకు డిసిసి కార్యాలయంలో రాజేందర్ రావు ప్రెస్ మీట్ నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి డిసిసి అధ్యక్షుడు మేడిపల్లి సత్యం, టిపిసిసి ఎస్సీ సెల్ చైర్మన్ మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్, ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, కాంగ్రెస్ నేత ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్ తో పాటు మాజీ ఎమ్మెల్యేలు వివిధ నామినేటెడ్ హోదాల్లోని నాయకులు ముఖ్య నేతలు. బ్లాకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు అనుబంధాల సంఘాలు అనుబంధ విభాగాల అధ్యక్షులు, నాయకులు రాష్ట్ర జిల్లా కాంగ్రెస్ ప్రతినిధులు జిల్లా కార్యవర్గ సభ్యులతోపాటు కాంగ్రెస్ నాయకులు పలువురు నేతలు హాజరుకానున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు నాయకులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, ఉపసర్పంచులు కార్యకర్తలు వెలిచాల అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని వెలిచాల ప్రజా కార్యాలయం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసింది.

# ప్రజల జీవన ప్రమాణాలు పెంపుకు ప్రభుత్వం కృషి

-మొదటిపేజీ తరువాయి : అనంతరం నగరంలో నిర్మించిన 633 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు ,494 ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు.రామగుండం జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన బహిరంగ సభలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, ఢిల్లీలో బడ్జెట్ తయారీ సంబంధిత సమావేశం ఉన్నప్పటికీ స్థానిక ఎమ్మెల్యే పట్టుబట్టి ఈ కార్యక్రమానికి తనను రప్పించారని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకుని పని చేయడం ప్రజా ప్రతినిధులు ఉండాల్సిన కీలకమైన అంశమని, రాష్ట్ర క్యాబినెట్ లోని మంత్రులందరిపై ఒత్తిడి పెంచుతూ రామగుండం ప్రాంతానికి అవసరమైన పనులు స్థానిక ఎమ్మెల్యే చేయించుకుంటున్నారని డిప్యూటీ సీఎం ప్రశంసించారు. గత పాలకులు పేదలకు వ్యతిరేకంగా పని చేశారని , ప్రజల కష్టాలను చూసి ప్రతిపక్ష నాయకుడిగా ఆ రోజులలో ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పీపుల్స్ మార్చ్ పేరిట పాదయాత్ర నిర్వహించి, ఈ ప్రాంత సమస్యలను ఆనాడే గుర్తించడం జరిగిందని అన్నారు. పేద ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే విధంగా ప్రజా ప్రభుత్వం మొదటి సంవత్సరమే 22 వేల 500 కోట్లతో 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరు చేసిందన్నారు. పేదలు ఆత్మగౌరవంతో జీవించాలని లక్ష్యంతో ప్రభుత్వం ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని చెప్పారు. పేద ప్రజలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకొని గృహప్రవేశం చేసినప్పుడే ప్రభుత్వానికి సంతోషం ఉంటుందని అన్నారు. 96 లక్షల కుటుంబాలకు ప్రభుత్వం లబ్ధిదారుడికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం ప్రతినెల ఉచితంగా సరఫరా చేస్తుందన్నారు. 29 లక్షల వ్యవసాయ పంప్ సెట్లకు 24 గంటల త్రీ ఫేస్ విద్యుత్తు , 52 లక్షల పైగా నిరుపేద కుటుంబాలకు 200 యూనిట్ల చొప్పున ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, 8600 కోట్ల రూపాయలు ఖర్చు చేసి మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు.పేద మధ్య తరగతి కుటుంబాలను దృష్టిలో పెట్టుకుని పాలన కొనసాగిస్తున్నామని అన్నారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీ ఆర్థిక శక్తిగా తెలంగాణ అభివృద్ధి చెందాలని లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పాలకుర్తి ఎత్తిపోతల పథకం పనులు త్వరలో చేపడతామన్నారు.స్థానికంగా రామగుండం ప్రాంత ప్రజలకు థర్మల్ పవర్ ప్రాజెక్ట్ తో భావోద్వేగ సంబంధం ఉందని, ఎమ్మెల్యే, మంత్రి శ్రీధర్ బాబు కృషి మేరకు రాష్ట్ర క్యాబినెట్ రామగుండంలో 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి ఆమోదం తెలిపిందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు.శ్రీపాద ఎల్లంపల్లి ,ఎన్టిపిసి , సింగరేణి, కేశోరాం సిమెంట్స్, ఎరువుల కర్మాగారం వంటి ప్రాజెక్టుల ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయని, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత రామగుండం ప్రాంతంలో 10 సంవత్సరాలపాటు ఎటువంటి ప్రాజెక్టులు గత పాలకుల హాయంలో తేలేదని డిప్యూటీ సీఎం విమర్శించారు. సింగరేణి కాలరీస్ సంస్థ కాపాడేందుకు రేర్ ఎర్త్ మేటిరియల్స్ మైనింగ్ లో కూడా భాగస్వామ్యం అయ్యేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని తెలిపారు. సింగరేణి కార్మికులకు, జెన్ కో, డిస్కంలో పనిచేసే సిబ్బందికి ప్రభుత్వం కోటి రూపాయల ప్రమాద బీమా కల్పించిందని, అదే రీతిలో రాష్ట్రంలో పనిచేసే ఐదు లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులకు కూడా కోటి రూపాయల బీమా ప్రభుత్వం ప్రారంభిస్తుందన్నారు.

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ,**

పేదలకు అండగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి మాట నెర వేరుస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఉగాది నుంచి పేదలకు సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశామన్నారు. గత పాలకుల హయాంలో పేదల కోసం ఇల్లు నిర్మించ లేదని వారి కోసం మాత్రం పెద్ద పెద్ద భవనాలు కట్టుకున్నారని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 22 వేల 500 కోట్లతో మొదటి విడతలో 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరు చేసిందని మంత్రి తెలిపారు.రాజకీయాలకతీతంగా నిరు పేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేశామని, రాబోయే 3 సంవత్సరాలలో మరో మూడు విడతలుగా ఇండ్లు ఇస్తామని అన్నారు. కక్ష సాధింపు చర్యలకు తమ ప్రభుత్వం దూరంగా ఉంటుందని గత ప్రభుత్వం ఎంపిక చేసిన లబ్ధిదారుల పేర్లు మార్చకుండా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మౌలిక వసతులు కల్పించి అందిస్తున్నామని అన్నారు.కార్పొరేషన్ పరిధిలో మరో తహసిల్దార్ నియమించే దిశగా క్యాబినెట్ లో అవసరమైన నిర్ణయం త్వరలో తీసుకుంటామని తెలిపారు. రైతన్నలకు 21 వేల కోట్ల రుణమాఫీ ఏకకాలంలో చేశామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, సన్న వడ్లకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ అందించామని తెలిపారు. మొండి గోడలుగా ఉన్న 633 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను రామగుండం నగరంలో నేడు పంపిణీ చేస్తున్నామని, మరో 300 ఇండ్లకు లబ్ధిదారులను ఫైనల్ చేస్తే వారికి నిధులు కేటాయించి పెండింగ్ పనులు పూర్తి చేయించే కార్యక్రమం చేపడతామన్నారు. 1717 లబ్ధిదారులకు ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్ రూం ఇండ్లు నేడు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. సింగరేణి పరివాహక ప్రాంతంలో సింగరేణి కార్మికుల ఇంటి స్థలాలు క్రమబద్ధికరించేందుకు గతంలో వైయస్సార్ జారీ చేసిన 76 ఉత్తర్వులను నేడు మరోసారి అమలు చేసి అర్హులైన కార్మికులకు తప్పనిసరిగా ఇంటి పట్టాలు పంపిణీ చేస్తామని తెలిపారు.

ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ రామగుండం ప్రాంతంలో ఉన్న నిరుపేదలు, యువకులు, కార్మికులకు మంచి చేయాలని ఉద్దేశంతో స్థానిక ఎమ్మెల్యే నిరంతరం పని చేస్తున్నారని మంత్రి ప్రశంసించారు. చివరి ఆయకట్టుకు సాగు నీరు అందించాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే పని చేస్తున్నారని చెప్పారు.నగరంలో రోడ్డు వెడల్పు పనుల వల్ల నష్టపోయే నిర్వాసితులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వాణిజ వ్యాపార సంస్థలు నగరంలో వృద్ధి చెందాలని లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. నిరుద్యోగ యువతకు స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. నేడు 600 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు నాంధి పలికామన్నారు.ఇందిరమ్మ కమిటీ ఏర్పాటు చేసి పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేసి 479 మంది అర్హులకు నేడు ప్రొసీడింగ్ కాపీలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. అర్హత ఉండి ఇండ్లు రానివారు ఎవరు ఆందోళన చెందవద్దని, రాబోయే దశలలో మరిన్ని ఇండ్లు మంజూరు అవుతాయన్నారు. మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిధి 10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, నూతన రేషన్ కార్డుల జారీ, రేషన్ ద్వారా ప్రతి



లభిదారుడుకు నెలకు 6 కిలోల సన్న రకం బియ్యం సరఫరా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. 800 మెగా వాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రం జన్ కో లేదా ఎన్.టి.పి.సి ద్వారా ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. వైయస్సార్ హయంలో 18 వేల ఇండ్లకు క్రమబద్ధీకరణ పట్టాలు పంపిణీ చేశామని, పెండింగ్ దరఖాస్తులను త్వరలోనే పరిశీలించి పట్టాలు పంపిణీ చేస్తామని తెలిపారు.ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను వక్రీకరిస్తూ సామాజిక మాధ్యమాల ద్వారా చేస్తున్న అబద్ధపు ప్రచారాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. నగరంలో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా తప్పనిసరిగా పరిష్కరిస్తామన్నారు.

**దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ,**

వెనుకబడిన రామగుండం ప్రాంతం అభివృద్ధి కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. వైయస్సార్ హయాం నుంచి సింగరేణి ప్రభావిత ప్రాంతాల అభివృద్ధి ప్రారంభమైందని అన్నారు. రాష్ట్రానికి అతి పెద్ద సంపద సింగరేణి సంస్థ , అర్హులైన సింగరేణి కార్మికులకు ఇంటి స్థలాలు అందించాలని రెవెన్యూ శాఖ మంత్రివర్యులను మంత్రి విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులకు సొంతిల్లు నిర్మిస్తామని గతంలో కేసీఆర్ మోసం చేశారని, మన ప్రజా ప్రభుత్వం చిత్ర స్థాయిలో పనిచేసే ప్రతి అర్హులైన జర్నలిస్టులకు సొంత ఇండ్లు మంజూరు చేస్తుందని మంత్రి తెలిపారు. సమాజంలో చిన్న చూపు ఉన్న ట్రాన్స్ జెండర్లకు పెన్షన్ మంజూరు చేయాలని గత ప్రభుత్వంలో అసెంబ్లీలో ప్రశ్నించినప్పటికీ అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదని, మన ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు రామగుండంలో ఆలయాల అభివృద్ధి కోసం సుమారు మూడు కోట్ల రూపాయలు దేవాదాయ శాఖ తరపున మంజూరు చేస్తామని, అవసరమైన మరిన్ని నిధులు ముఖ్యమంత్రి ఎస్. డి ఎఫ్ నుంచి మంజూరు చేసుకునేందుకు కృషి చేయాలని మంత్రి సూచించారు. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ,రాష్ట్రంలో ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమ కార్యక్రమాల చేస్తూనే ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన పై దృష్టి సారించిందని అన్నారు. రామగుండం నగర సర్వతో ముఖాభివృద్ధికి ఎమ్మెల్యే చిత్తశుద్ధితో పని చేస్తున్నారన్నారు. సింగరేణి మెడికల్ బోర్డు నుంచి కార్మికులకు ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. చిన్నతనంలో తాము చదువుకున్న పాఠశాలకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయాలని అన్నారు. ఎస్సీ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణాన్ని ప్రతిపాదనలు పంపాలని మంత్రి ఎమ్మెల్యే కు సూచించారు.

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ**

10 నుంచి 15 సంవత్సరాలు పెండింగ్ ఉన్న అంశాలను పరిష్కరించి నేడు 1700 పైగా నిరుపేద కుటుంబాలకు వివిధ పథకాల ఇండ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నామన్నారు.మేడిపల్లి గ్రామంలో దారిద్ర రేఖ దిగివకు ఉన్న 212 నిరుపేద కుటుంబాలకు, జనగామ గ్రామంలో 31 మంది ట్రాన్స్ జెండర్లకు, గోదావరిఖనిలో వరద ప్రభావిత ప్రాంతాలకు చెందిన 129 మంది పేద కుటుంబాలకు, మారేడు పాక గ్రామంలో చాలా కాలంగా పెండింగ్ ఉన్న సింగరేణి భూ సమస్య పరిష్కారం చేసి 162 కుటుంబాలకు, జిఓ 76 పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించి పట్టాలు పంపిణీ చేస్తున్నామన్నారు.

నేడు పట్టాలు పంపిణీ చేసిన 633 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు 2 నెలల లోపు గృహప్రవేశం చేసే విధంగాఅవసరమైన డ్రైనేజీ, ఇతర మౌలిక వసతులు కల్పిస్తామని అన్నారు. రామగుండం నగర వ్యాప్తంగా 494 మంది నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలను అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఇళ్ల పట్టాల పంపిణీ మాత్రమే కాకుండా రామగుండం నగర అభివృద్ధి కోసం 169 కోట్ల పైగా నిధులతో చేపట్టిన త్రాగునీటి సరఫరా, సివరేజ్ ప్లాంట్ల నిర్మాణం వంటి పనులకు శంకుస్థాపన చేసుకున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. గత రెండు సంవత్సరాల కాలంలో రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో 562 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు

**రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ,**

గత 10 సంవత్సరాల పాటు రామగుండం నగరాన్ని అప్పటి పాలకులు నిర్లక్ష్యానికి గురి చేశారని అన్నారు. 800 మెగా వాట్ల థర్మల్ విద్యుత్ కేంద్ర ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను ప్రభుత్వం గుర్తించి సంస్థ లాభాల్లో వాటా కింద బోనస్ అందించిందని అన్నారు. మేడిపల్లి లో పీపీఏ పద్ధతులో విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు.గతంలో వైఎస్ఆర్ 18 వేల నిరుపేదలకు పట్టాలు పంపిణీ చేశారని, మరో 7 వేల పేదలకు పట్టాల పంపిణీ అవసరం ఉందని అన్నారు. రామగుండం నగరంలో మరో తహసిల్దార్ కార్యాలయం, జూనియర్ కళాశాల భవనం అవసరం ఉందని , వెంటనే మంజూరు చేయాలని కోరారు. ట్రాన్స్ జెండర్ సంక్షేమం కోసం ప్రభుత్వం మొదటి సారి హైదరాబాద్ లో ట్రాఫిక్ పోలీస్ ఉద్యోగం అందించారని, నేడు మన రామగుండం లో మరో 50 మంది ట్రాన్స్ జెండర్ లకు ఇంటి పట్టాలు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని తెలిపారు.రామగుండం జనరల్ ఆసుపత్రి నిర్మాణానికి మరో 50 కోట్ల మంజూరు చేసి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని అన్నారు. వ్యాపార, వైద్య, పర్యాటక కేంద్రంగా రామగుండం అభివృద్ధి చేస్తామని తెలిపారు. రామగుండం లో దేవాలయాలను పురావస్తు శాఖ ద్వారా 12 కోట్ల అభివృద్ధి చేయాలని కోరారు. నగరంలో నిర్మించిన 700 ఇండ్లకు మౌలిక వసతులు కల్పించి లబ్ధిదారులకు పంపిణీ చేశామని, పెండింగ్లో ఉన్న మరో 150 ఇండ్లకు నిదుర మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు అంతర్గా లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పూర్తి చేసామని, అదేవిధంగా ప్రభుత్వం పాలకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు 450 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని, డిపిఆర్ తయారీ పనులు వేగవంతం చేయించాలని ఎమ్మెల్యే కోరారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డి.వేణు, జే.అరుణశ్రీ, డిసిపి రాంరెడ్డి, రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్ , పిడి హౌసింగ్ రాజేశ్వరరావు,ప్రజా ప్రతినిదులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# హరీశ్ రావు పై అనుచిత వ్యాఖ్యలను సహించేది లేదు

**-పామాయిల్ ఫ్యాక్టరీ కేసీఆర్ హరీశ్ రావు కృషి వల్లనే సాధ్యమైంది**

**-కాంగ్రెస్ నాయకులు చిల్లర రాజకీయాలు మానుకోవాలి**

**- రాగుల సారయ్య, ఉమ్మడి మెదక్ జిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మన్**



**నంగునూరు జనవరి 11(తెలంగాణ పత్రిక):** మాజీమంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావుపై అనుచిత వ్యాఖ్యలను సహించేది లేదని ఉమ్మడి మెదక్ జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ రాగుల సారయ్య, నంగునూరు పీఏసీఎస్ మాజీ ఛైర్మన్ కోల రమేశ్ గౌడ్ , నంగునూరు సర్పంచ్ సనాదుల బాల పోచయ్య అన్నారు. ఆదివారం నంగునూరులోని బాలాజీ గార్డెన్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తూ చిల్లర మాటలు మాట్లాడుతూ హరీశ్ రావుపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని చెప్పారు. చిల్లర మాటలు మాట్లాడడం మానుకోక పోతే తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. నర్మెటలో పామాయిల్ ఫ్యాక్టరీ మంజూరు చేసింది బీ ఆర్ ఎస్ ప్రభుత్వమన్నారు. మాజీ మంత్రి హరీశ్ రావు కృషి వల్ల కే సీ ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ఈ ఫ్యాక్టరీ సాధ్యమైందని అన్నారు. కాంగ్రెస్ నాయకులు చిల్లర రాజకీయాలు మానుకొని వాస్తవాలు గ్రహించాలని, అవగాహన లేని వ్యాఖ్యలు మానుకోవాలని హితవు పలికారు. హరీశ్ రావు ఈ ప్రాంత ప్రజాప్రతినిధిగా ఎమ్మెల్యే హోదాలో పామాయిల్ ఫ్యాక్టరీని సందర్శిస్తే పార్టీ కార్యాలయమా అని అడగడం సరికాదన్నారు. గతంలో కాంగ్రెస్ మంత్రులు పామాయిల్ ఫ్యాక్టరీని సందర్శించి ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి మాట్లాడినప్పుడు కాంగ్రెస్ పార్టీ కార్యాలయమా అని ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. శనివారం హరీశ్ రావుపై అనుచిత వ్యాఖ్యలు చేసి,ఆయన చిత్ర చిత్రపటానికి నిప్పటించిన ఘటనలో కాంగ్రెస్ నాయకుల పైన పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో బీ ఆర్ ఎస్ నాయకులు మహేందర్ గౌడ్, మ్యాక కనకయ్య, శ్రీధర్ గౌడ్, కోల సతీశ్ గౌడ్, రచ్చ సిద్ధు, రేకులపల్లి వెంకట్ రెడ్డి, ఉల్లి మల్లయ్య, గుడికందుల ఆనందం, దేవులపల్లి కనకయ్య, బడే రాజయ్య, యువజన నాయకులు తప్పెట పరశు రాములు, బిక్షపతి నాయక్, దేవులపల్లి రాజేందర్, బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అటవీ భూమిని కబ్జా చేసిన భూ బకాసురులు

**-కందకం పూడ్చి అటవీ భూమి కబ్జా**

**-అధికారుల అండతోనే అటవీ భూమి అన్యక్రాంతం**





**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 11** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముచ్చర్ల గ్రామంలో అధికారుల అండతో అడవులను నరుకుతూ ఇష్టారీతిన భూములను మాయం చేస్తున్న సంఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. వివరాలలోకి వెలితే గ్రామంలోని కావేటి రేణుక, కావేటి రాములు అనే ఇద్దరు రైతులు తమ పంట పొలాలు గ్రామంలోని అటవి ప్రాంతంలో ఉండడంతో గత కొన్ని సంవత్సరాలుగా పంటలు పండించుకుంటున్నారు. కాగా ఈ మద్యలో భూములకు విపరీతమైన డిమాండ్ రావడంతో పక్కన ఉన్న అటవిపై వారి ఇద్దరి కన్ను పడి పక్కన ఉన్న అడవులను నరుకుతూ భూమి చదును చేసుకుంటూ పంట పండిస్తున్నారు. ఇద్దరి మద్యలో గతంలో తీసిన కందుకం ఉండేది అయితే అక్కడే వచ్చింది ఇద్దరి మద్య గొడవ. గతంలో కావేటి బాలమల్లు, కావేటి రాములు ఇరువురు కలిసి మద్యలో ఉన్న కందుకంను పూడ్చి అందిన కాడికి భూమిని చదును చేసుకున్నారు. ఇప్పుడు ఇద్దరి మద్యలో ఇంకా కొంచం మిగిలిన కందుకంను రాములు మూడు నాలుగు రోజుల క్రితం పూడ్చాడు. దీంతో ఇద్దరి మద్య గొడవ కాస్తా పెద్దదై పంచాయతి వరకూ వెళ్ళింది. దీంతో ఫారెస్టు అధికారుల అండ. నిర్లక్ష్యం వేరసి ఇలా ఇష్టారీతిన భూములను చదును చేస్తున్నారని ఒకరిపై ఒకరు గొడవ పడుతున్నారు. విషయంపై ఫారెస్టు అధికారును వివరణ కోరగా అక్కడ జరిగింది మాకు తెలియదని, వెంటనే బీట్ అధికారిని సంఘటన స్థలానికి పెంపించారు. సదరు ఆఫీసరు క్షేత్ర స్థాయిలో పరిశీలించి రైతులు చెట్లను నరికి భూములను చదిన చె శారని గ్రహించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కాగా ముచ్చర్ల పరిధిలోని అడవిని నరకడం, అటవీ భూములను చదును చేయడం చూస్తుంటే ఫారెస్టు అధికారుల నిర్లక్ష్యంతో పాటు వారి అండదండలు గ్రామంలోని రైతులపై ఉందనే సందేహం రాక ఉండదూ. ఇప్పటికైన క్షేత్ర స్థాయిలో వి చారణ జరిపి అటవీ భూములను రక్షించాలని గ్రామస్తులు కోరుతున్నారు

## చిలకనగర్ గుట్ట వద్ద మంచినీటి సమస్యపై స్పందించిన గుడి మధుసూదన్ రెడ్డి







**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 11 తెలంగాణ పత్రిక** చిలకనగర్ గుట్ట వద్ద ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ పరిసర కాలనీల వాసులు గత కొంతకాలంగా తీవ్రమైన మంచినీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారు ఈ విషయాన్ని స్థానికులు గుడి మధుసూదన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన తక్షణమే స్పందించారు ఫోన్ ద్వారా సమస్యను తెలుసుకున్న మధుసూదన్ రెడ్డి వెంటనే బస్తీలలో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు సమస్య తీవ్రతను ఫోన్ ద్వారా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి వివరించి సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడి 10 రోజుల్లో శాశ్వత పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చారు. పండుగ దృష్ట్యా ప్రజలకు ఇబ్బంది కలగకుండా మంచినీటి సరఫరా సమయాన్ని మరో 2 నుండి 3 గంటలు పెంచాలని అధికారులను ఆదేశించారు ఈ సందర్భంగా కాలనీవాసులు గతంలో కూడా వీధి స్తంభాలు స్ట్రీట్ లైట్ల సమస్యను పరిష్కరించినందుకు గుడి మధుసూదన్ రెడ్డి కి కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో పల్లె నర్సింగరావు కొంపల్లి రాజు కుమార్ ఫోటోల రాజు సంతోష్ అనిల్ యాదయ్య సర్వరాజ్ వేణు అధిక సంఖ్యలో మహిళలు కాలనీవాసులు పాల్గొన్నారు

## సంగారెడ్డిలో పతే ఖాన్ దర్గా ఉత్సవాలకు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి హాజరు





**సంగారెడ్డి జనవరి 11 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి** సంగారెడ్డి పట్టణంలోని పథకం ధరగా ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు దర్గా అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు నిర్వాహకులు జగ్గారెడ్డిని ఘనంగా సన్మానించారు. అనంతనం కవాలి పాటలతో దర్గాను ఎంతో ఘనంగా పాటలు పాడుతూ అభివృద్ధి పథంలో నడుస్తున్నటువంటి ముస్లింల ప్రార్థనలు మంచిగా ఉన్నాయని ఆయన తెలిపారు. కావాలి ఉత్సవాల్లో పాల్గొన్న జగ్గారెడ్డికి ప్రత్యేక ప్రార్థనలు జరిపి ఆయనకు ఘన సన్మానం చేయడం జరిగినది దర్గా యొక్క అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు నిర్వాహకులు జగ్గారెడ్డిని ఘనంగా సన్మానించారు. ప్రతి ఏటా నడుస్తున్నటువంటి ఉత్సవాల్లో భాగంగా ఈసారి కూడా అతను ఉత్సవాల్లో పాల్గొని ముస్లిం సోదరులకు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

## హెల్మెట్ పట్టుకొని సూచనలు చేస్తున్న ట్రాఫిక్ ఎస్సై అంజిరెడ్డి

**-బైక్ పై వెళ్ళే సమయంలో హెల్మెంట్ తప్పక ధరించండి.**



**కోదాడ : జనవరి 11 (తెలంగాణ పత్రిక )** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు కోదాడ పట్టణంలో హుజూర్ నగర్ రోడ్డు నందు వ్యవసాయ మార్కెట్ వద్ద కోదాడ ట్రాఫిక్ ఎస్సై అంజిరెడ్డి వాహనదారులకు ముఖ్య సూచనలు చేశారు. బైక్ నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, అలాగే మద్యం సేవించి వాహనాలు నడపరాదని డ్రైవింగ్ చేసే సమయంలో ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సోమపంగు శ్రీను మరియు వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో గడ్డి మందు తాగి రైతు ఆత్మహత్య



**నంగునూరు, జనవరి 11(తెలంగాణ పత్రిక);** సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం గణపురం గ్రామంలో అప్పుల బాధ భరించ ఓ రైతు గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయాన్ని గుర్తించిన గ్రామస్థులు ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం చనిపోయాడు. ఈ ఘటనలో ఘనపురం గ్రామానికి గ్రామానికి చెందిన ఎల్ల రాజిరెడ్డి(50) అనే రైతు గడ్డి మందు తాగి మృతి చెందాడు. రాజగోపాలపేట ఎస్సై టి.వివేక్ కథనం ప్రకారం ఘనపురం గ్రామంలో రాజిరెడ్డి వ్యవసాయంతో పాటు, పశువుల(ఎడ్ల) వ్యాపారం చేస్తూ జీవిస్తున్నాడు. చాలా రోజుల నుండి చేస్తున్న ఎడ్ల వ్యాపారంలో నష్టము వచ్చింది. తనకు ఉన్న రెండు ఎకరాల భూమిలో రెండు బోర్లు వేశాడు. దీంతో దాదాపు రూ.5 లక్షల అప్పు అయ్యింది. ఈ అప్పులను తీర్చే మార్గం లేక బాధతో శనివారం ఉదయం 10 గంటలకు ఇంట్లో ఎవరు లేని సమయంలో పరక్వాట్ అనే గడ్డి మందు తాగాడు. గమనించిన ఇంటి పక్క వారు నంగునూరు ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం సిద్దిపేటలోని ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేశారు. పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ లోని యశోద ఆసుపత్రికి అక్కడి నుంచి ఆర్వీఎం ఆసుపత్రికి తరలించారు. ఆర్వీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం 5.35 గంటలకు మరణించాడు. రాజిరెడ్డి భార్య ఎల్ల మాధవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై టి.వివేక్ తెలిపారు.

## గంభీరావుపేటలో వడ్డే ఓబన్న జయంతి వేడుకలు



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 11** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని మినీ ట్యాంక్ బండ్ వద్ద స్వతంత్ర సమర యుద్ధ వీరుడు వడ్డె ఓబన్న 219వ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శివరాత్రి నరసయ్య ముస్తఫానగర్ గ్రామ సర్పంచ్ సుకన్య దేవయ్య ఉప సర్పంచ్ దేవేందర్ మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సాగౌడ్ లింగన్నపేట గ్రామ సర్పంచ్ పిట్లే ఎల్లయ్య మండల అధ్యక్షులు పిట్ల బాబు మాజీ ఉపసర్పంచ్ శివరాత్రి నర్సింలు రాజేశ్వరరావునగర్ కాలనీ సర్పంచ్ పిట్ల బాబు ఉప సర్పంచ్ నర్సింలు శివరాత్రి రాజలింగం మాజీ వార్డు సభ్యులు బండ రమేష్ అల్లెపు నారాయణ బాబు నర్సింలు ప్రభాకర్ వెంకట్ యాదవ్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# వడ్డెర ఓబన్న ఆశయాలను సాధించాలి

-ఘనంగా వడ్డెర ఓబన్న జయంతి వేడుకలు.నివాళులర్పించినద సంఘం నాయకులు



కోదాడ: జనవరి 11 ( తెలంగాణ పత్రిక)

స్వాతంత్ర్య సమరయోధుడు, వడ్డెర కుల బాంధవుడు వడ్డెర ఓబన్న 219 వ జయంతి వేడుకలు కోదాడ పట్టణంలో ఆదివారం ఘనంగా జరిగాయి. స్థానిక వడ్డెర సంఘం నాయకులు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న ఓబన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఓబన్న చేసిన సేవలను, ఆయన పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు.వడ్డెర సంఘం నాయకులు మాట్లాడుతూ బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సైన్యంలో ఓబన్న ప్రదర్శించిన సాహసాలు చిరస్మరణీయమని కొనియాడారు. కుల వివక్షకు వ్యతిరేకంగా, వెనుకబడిన వర్గాల హక్కుల కోసం ఆయన పడ్డ శ్రమను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వాలు వడ్డెరల సంక్షేమానికి మరిన్ని నిధులు కేటాయించాలని, ఓబన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత వేముల వెంకన్న,వడ్డెర సంఘం రాష్ట్ర నాయకులు పల్లపు నారాయణ, విగ్రహ నిర్మాణ కమిటీ అధ్యక్షులు నాగేశ్వరావు, బండ్ల దాసు ఓర్సు దుర్గారావు, ఉప్పతల శ్రీనివాస్, ఉప్పతల కోటేశ్వరరావు, బత్తుల బాలకృష్ణ, తమ్మిశెట్టి శ్రీనివాస్, ఉప్పతల నరసింహరావు, చింతల కొండలు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాపని శ్రీను,దేరంగుల శ్రీను వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు.

# చిలుక నగర్ డివిజన్ సమస్యలపై ఈటల రాజేందర్ ను కలిసిన తెలంగాణ సంపత్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 11 తెలంగాణ పత్రిక

బీజేవైఎం రాష్ట్ర నాయకులు తెలంగాణ సంపత్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ ను కలిసిన చిలుక నగర్ డివిజన్ పరిధిలోని కుమ్మరి కుంట రోడ్ నెంబర్ 5 కాలనీ వాసులు కలిసి రోడ్ డ్రైనేజీ లైన్ మంజూరు చేయాలని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కు విజ్ఞప్తి చేశారు ఈటల రాజేందర్ సానుకూలంగా స్పందిస్తూ రోడ్డు డ్రైనేజీ లైన్ మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది

# వార్డు మెంబర్లకు సన్మానం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 11

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ ఏడబోయిన రాజు కముటం వెంకన్న ఆధ్వర్యంలో ఇటీవల వార్డు మెంబర్లుగా గెలుపొందిన మల్లారెడ్డిపేట పల్లాటి దేవరాజ్ ను గంభీరావుపేట ఎగదండి స్వామి లను శాలువతో ఘనంగా సన్మానించారు ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ మాలల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం జక్కుల నవీన్ మండల అధ్యక్షులు లక్కం బాబు దుబాసి రాజు గాదం శంకర్ దాసరి చంద్రం తదితరులు హాజరయ్యారు

# సీఎం సహాయ నిధి- పేదలకు పెన్నిధి



మిర్యాలగూడ ప్రతినిధి//జనవరి 11:(తెలంగాణ పత్రిక):-

ఈరోజు మిర్యాలగూడ విద్యానగర్ కాలనీలో తెలంగాణ రాష్ట్ర శాసనమండలి సభ్యులు & ఎమ్మెల్సీ ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ కేతావత్ శంకర్ నాయక్ స్వగృహం నందు ప్రజా పాలనలో భాగంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిర్యాలగూడ నియోజకవర్గం వ్యాప్తంగా మండలాల వారీగా 10,00,000 లక్షల రూపాయల విలువ గల. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను 16మంది లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి అప్పన్న హస్తము అందిస్తున్నది మా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని అన్నారు. ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకతీతంగా కేవలం అర్హతనే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్న అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చైనా మాంజా విక్రయిస్తే చర్యలు తప్పవు

- ముథోల్ సీఐ రవీందర్ నాయక్

ముథోల్:జనవరి11(తెలంగాణ పత్రిక)




చైనా మాంజాను విక్రయిస్తే చర్యలు తప్పవని ముథోల్ సీఐ రవీందర్ నాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన ముథోల్ లోని పలు కిరాణా దుకాణాలు తనిఖీలను చేపట్టారు.రాబోయే సంక్రాంతి సందర్భంగా చిన్న పిల్లలు, పెద్దలు సరదా కోసం గాలిపటాల ను ఎగరవేసేందుకు వాడే చైనా మాంజాను ప్రమాదకరమన్నా రు.చైనా మాంజా విక్రయించడం నేరం, ప్రాణాల మీదకు తెచ్చే చైనా మాంజను ప్రోత్సహించవద్దన్నా రు.సంక్రాంతి పండుగకు గాలి పటా లతో పాటు పక్షులను ఎగరనిద్దామని చైనా మాంజలతో కలిగే అనర్థాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. చైనా మాంజను నిల్వ ఉంచిన, రవాణా చేసిన, అమ్మిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పతంగులు ఎగురవేయడానికి ప్రభుత్వం నిషేధించిన మాంజా దారాలను ఎవరూ ఉపయోగించవద్దని సూచించారు. అదేవిధంగా గ్రామాల్లో కోడిపందాలు, పేకాట ఆడినట్లయితే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ తనిఖీల్లో ముథోల్ ఎస్సై బిట్ల పెర్సీస్, పోలీస్ సిబ్బంది ఉన్నారు

# బి ఆర్ ఎస్ నాయకులు జితేందర్ రెడ్డి పిల్లి నాగరాజు ల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు





- మగతు బహుమతులను బహుకరించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 11 తెలంగాణ పత్రిక

ఉప్పల్ సౌత్ స్వరూప నగర్ రిషి స్కూల్ గ్రౌండ్ లో పిల్లి నాగరాజు జితేందర్ రెడ్డి ల ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటి బహుమతుల ప్రదానం లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మహిళల్లోని సృజనాత్మకతను వెలికితీసే ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి సానుకూల సందేశం ఇస్తాయని పేర్కొన్నారు సంప్రదాయ కళలకు ప్రోత్సాహం అందిస్తూ మహిళలకు వేదిక కల్పిస్తున్న నిర్వాహకులను ఆయన అభినందించారు ఈ రంగోలి పోటీల్లో అనేక మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొని రంగురంగుల రంగోలీలతో ఆకట్టుకున్నారు విజేతలకు నగదు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు స్థానిక నాయకులు మహిళలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# కొత్తపల్లి వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎస్సై సునీల్




కోటగిరి తెలంగాణ పత్రిక జనవరి 11.

కోటగిరి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్ ఎస్సై సునీల్ స్థానిక సర్పంచ్ పుప్పల గంగారం ప్రారంభించారు.ఈ టోర్నమెంట్లో బాన్సువాడ బోధన్ నియోజకవర్గ వాలీబాల్ టోర్నమెంట్లో జట్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై సునీల్ మాట్లాడుతూ.... క్రీడల్లో పాల్గొన్న యువకులకు పరిచయం చేసుకొని టాస్ వేసి టోర్నమెంట్ ను ప్రారంభించారు ఆయన మాట్లాడుతూ. క్రీడల్లో గెలుపు ఓటములు సమానంగా తీసుకుని యువత ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుప్పల గంగారం ఉప సర్పంచ్ వడిత్య కమలాబాయి గ్రామ పెద్దలు గడ్డం అశోక్ రెడ్డి పుప్పల సాయిలు చాగం కృష్ణారెడ్డి పెద్ద సైదయ్య వార్డు మెంబర్ లు కోటగిరి సతీష్ పులిచర్ల అప్పిరెడ్డి నాగరాజు లక్ష్మి మాజీ ఏఎంసి డైరెక్టర్ కోటగిరి సుదర్శన్ అంబేద్కర్ సంఘ మాజీ అధ్యక్షులు పుప్పల సైదయ్య మారుతి రేణి సాయిలు నిర్వాహకులు పి సతీష్ చిరంజీవి మినాజ్ గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతిశీల మహిళా సంఘం ( పీ ఓ డబ్ల్యు ) ఆధ్వర్యంలో మహిళలతో ఆటల పోటీలు





-ఆటలు శారీరకంగా, మానసికంగా దృఢత్వాన్ని ఉల్లాసాన్ని కలిగిస్తాయి

-వి. గోదావరి,( పీ ఓ డబ్ల్యు) రాష్ట్ర ఉపాధ్యక్షురాలు.

తెలంగాణ దినపత్రిక జనవరి 11.బోధన్ మండలం:

బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ లోని క్రిసెంట్ స్కూల్లో ప్రగతిశీల మహిళా సంఘం బోధన్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు క్రీడల పోటీలను నిర్వహించడం జరిగింది. కుర్చీ ఆట, బీడీలు చేయుట, ముగ్గులు వేయుట తదితర ఆటలను ఆడిపించి, వాటిలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వి. గోదావరి మాట్లాడుతూ ఆటలాడడం, మానసిక శారీరక ఉల్లాసంతో పాటు దృఢత్వాన్ని కలిగిస్తాయని పిల్లలకు పెద్దలకు కూడా మంచిదేనని ఈ ఆటలలో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని అన్నారు. అయితే నేటి కాలంలో కూడా మహిళలను ఇంకా రెండవ శ్రేణి పౌరులుగా చూస్తున్నారని, పురుషాధిక్య భావజాలం ఇంకా కొనసాగుతున్నదని దానికి మూలంగానే నేడు మన దేశంలో మహిళలపై లైంగిక దాడులు, హత్యలు పెరిగిపోతున్నాయని ఇది సనాతన ధర్మాల పేరుతో మరింత అణిచివేతలకు పాల్పడుతున్నారని తీవ్రంగా మండిపడ్డారు. మన దేశంలో ఆర్ఎస్ఎస్,బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాలలో మరింత ఎక్కువగా కొనసాగుతున్నాయని కోర్టులు కూడా మహిళలపై అత్యాచారాలు చేసిన నేరస్తులకే మద్దతి స్తున్నాయని ఇవి సమాజంలో ఏమాత్రం ఆమోదయోగ్యం కానీవని మండిపడ్డారు. వీటికి వ్యతిరేకంగా మహిళ లోకం పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు బి. నాగమణి, జిల్లా నాయకురాలు బీపాషా బేగం, జిల్లా నాయకురాలు గీత తదితరులతో పాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించడమే మా లక్ష్యం





-సాగునీరు విషయంలో రాజీ పడేది లేదు..

-కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం..

-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 11 ( తెలంగాణ పత్రిక )

చొప్పదండి నియోజకవర్గం రెవెల్లి ప్రాంతం నుండి పెద్దపల్లి నియోజకవర్గం పెద్దాపూర్ చెరువులోకి వచ్చే కాకతీయ కాలువ రూ.25 లక్షల నిధులతో చేపట్టే మరమ్మతు పనులను నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి పరిశీలించి అనంతరం పెద్దపల్లి నియోజకవర్గానికి వచ్చే ఎస్కేప్ కెనాల్ అయిన డి 86 కాకతీయ కెనాల్ ఆదివారం రోజున కుంగిపోవడంతో హుటాహుటిన సంబంధిత అధికారులతో కలిసి చేరుకొని కుంగిన కాలువను పరిశీలించి వెంటనే మరమ్మతులకు తగు చర్యలను తీసుకోవాలని నీటిపారుదల శాఖ అధికారులను స్థానిక పెద్దపల్లిఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఆదేశించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పెద్దపల్లి నియోజకవర్గంలోని చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించడమే మా లక్ష్యమని సాగునీరు విషయంలో ఎలాంటి రాజీ పడేది లేదని స్పష్టం చేశారు. పెద్దపల్లి నియోజకవర్గంలో ఒక్క రైతు కూడా సాగునీరు విషయంలో ఇబ్బంది పడకూడదని ముందస్తుగా కాకతీయ కాలువలను ఎప్పటికప్పుడు మరమ్మత్తులు చేస్తున్నామని తెలిపారు. రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని నియోజకవర్గంలో రైతన్నలకు ఎలాంటి వడ్ల కోతలు లేకుండా చేసిన ఘనత మాదే అని అన్నారు. గత ప్రభుత్వం సాగునీటి విషయంలో విఫలం అయ్యారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నేను శాసనసభ్యుడిగా ఎన్నికైన తర్వాత రైతు సమస్యలపై సాగునీటి విషయంలో విశ్రాంతి లేకుండా పని చేస్తున్నామని గుర్తు చేశారు. గత ప్రభుత్వం రైతు పండించిన పంటలో కోతలు విధించి రైతులకు తీవ్ర అన్యాయం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సారెస్పీ డి.ఈ, ఎస్.ఈ, రైతులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి







మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 11 తెలంగాణ పత్రిక

రామంతాపూర్ మాల సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు ఈ కార్యక్రమం రామంతాపూర్లో ఘనంగా నిర్వహించబడింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మాల సంఘం చేపడుతున్న సామాజిక సాంస్కృతిక కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు సమాజ అభివృద్ధికి సంఘాలు ఐక్యతతో ముందుకు రావాలని సూచించారు నూతన సంవత్సర క్యాలెండర్ అందరికీ శుభాకాంక్షలు అందిస్తూ మంచి కార్యక్రమాలకు దోహదపడాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు బీజేపీ నాయకులు గడ్డం సాయి మాల సంఘం అధ్యక్షుడు బాబు రావు మాల సంఘం నాయకులు సభ్యులు స్థానిక ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పీడిత వర్గాల పోరాట యోధుడు ఓబన్న జయంతుత్సవాలు

-బ్రిటిషోళ్ల పై వడ్డే ఓబన్న పోరాటం వీరోచితం

-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





మెదక్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక 11 జనవరి

పీడిత వర్గాల పోరాట యోధుడు వోభన్న అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. వొడ్డె వొబన్న జయంతిని కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. వొడ్డె వొబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వోబన్న జయంతి సందర్భంగా వడ్డెర సంఘం నాయకులు దుపట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ పీడిత ప్రజలు ఆరాధ్య దైవం, ప్రజల సంక్షేమం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు వొడ్డె వొబన్న అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు. వొడ్డె వొబన్న సామాజిక సమానత్వం, శ్రమ విలువలు, ఐక్యతకు ప్రతీకగా నిలిచారని తెలిపారు. సమాజంలోని పేద, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, యువత ఆయన ఆదర్శాలను అనుసరించి సమాజ అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. చరిత్రను ఎంతో గొప్పదన్నారు అన్ని వర్గాల సంక్షేమ ప్రభుత్వ ధ్యేయంగా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని తెలిపారు. 1857లో జరిగిన సిపాయిల తిరుగుబాటునే ప్రథమ స్వాతంత్ర్య యుద్ధం అంటారని,కానీ అంతకుముందే 1846లో తెలుగునాట ఉయ్యాలవాడ నరసింహారెడ్డితో కలిసి బ్రిటిష్ వారి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా తెలుగువారి ఆత్మగౌరవం నిలపడం కోసం వీరోచితంగా పోరాడారని కొనియాడారు. వడ్డే ఓబన్న చరిత్రను నేటి తరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఓబన్న జయంతిని అధికారింగా నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.. బీసీ ముద్దుబిడ్డ, స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ఆ మహనీయుని వీరగాథను అందరు స్మరించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం నాయకులు నూతన సంవత్సరం పురస్కరించుకొని బొకే లు, శాలువాలు లేకుండా విద్యార్థులకు ఉపయోగ పడే దుప్పట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం నాయకులను కలెక్టర్ అభినందించారు. మంచి పని కి తోడ్పాటునిచ్చారని, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఓబన్న విగ్రహానికి స్థలం కేటాయించాలని వడ్డెర సంఘం నాయకులు కలెక్టర్ ను కోరగా సానుకూలంగా స్పందించి స్థలం కేటాయించాలని అక్కడే ఉన్న అడిషనల్ కలెక్టర్ నగేష్ ను ఆదేశించారూ. బ్రిటిషోళ్ల పై వడ్డే ఓబన్న చేసిన పోరాటం వీరోచితమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు. ఆదివారం కలెక్టరేట్ కార్యాలయంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శ్రీ వడ్డే ఓబన్న 219వ జయంతిని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ,వడ్డెర సంఘం ల ఆధ్వర్యంలో కలిపి కలెక్టర్ వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓబన్న చరిత్రను ఎంతో గొప్పదన్నారు అన్ని వర్గాల సంక్షేమ ప్రభుత్వ ధ్యేయంగా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని తెలిపారు. 1857లో జరిగిన సిపాయిల తిరుగుబాటునే ప్రథమ స్వాతంత్ర్య యుద్ధం అంటారని,కానీ అంతకుముందే 1846లో తెలుగునాట ఉయ్యాలవాడ నరసింహారెడ్డితో కలిసి బ్రిటిష్ వారి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా తెలుగువారి ఆత్మగౌరవం నిలపడం కోసం వీరోచితంగా పోరాడారని కొనియాడారు. వడ్డే ఓబన్న చరిత్రను నేటి తరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఓబన్న జయంతిని అధికారింగా నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.. బీసీ ముద్దుబిడ్డ, స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ఆ మహనీయుని వీరగాథను అందరు స్మరించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం నాయకులు నూతన సంవత్సరం పురస్కరించుకొని బొకే లు, శాలువాలు లేకుండా విద్యార్థులకు ఉపయోగ పడే దుప్పట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం నాయకులను కలెక్టర్ అభినందించారు. మంచి పని కి తోడ్పాటునిచ్చారని, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఓబన్న విగ్రహానికి స్థలం కేటాయించాలని వడ్డెర సంఘం నాయకులు కలెక్టర్ ను కోరగా సానుకూలంగా స్పందించి స్థలం కేటాయించాలని అక్కడే ఉన్న అడిషనల్ కలెక్టర్ నగేష్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ మెంచు నగేష్ గౌడ్. జిల్లా సహాయ బిసి సంక్షేమ శాఖ అధికారి వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు దుర్గ సాయిలు జిల్లా గౌరవ అధ్యక్షులు పెంటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్, ఉపాధ్యక్షులు ఎల్లయ్య నాయకులు, సంపంగి, వల్లెపు శ్రీను,బిక్షపతి, నర్సింలు, మధు, ఎల్లం, శ్రీశైలం, వెంకట్, సంతోష్, అశోక్ రమేష్ పాపయ్య, వెంకట్, మహేష్, రాజు సంబంధిత అధికారులు పలువురు ప్రజాప్రతినిధులు, వొడ్డె సంఘ నాయకులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## కురుమ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సర్పంచ్&ఉప సర్పంచ్ సన్మాన కార్యక్రమనికి ముఖ్య అతిధిగా పాల్గొన్న...

-మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ , ఎంపీ ఈటల రాజేందర్ ,జెడ్పి మాజీ చైర్ పర్సన్ గద్వాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సరిత తిరుపతయ్య




జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక (11/01/26

జెడ్పి మాజీ చైర్ పర్సన్ తుల ఉమ హైదరాబాద లోసుందరయ్య విజ్ఞాన కేంద్రం లో ఏర్పాటు చేసిన నూతన సర్పంచ్ మరియు ఉప సర్పంచులు సన్మాన కార్యక్రమం మరియు 2026 క్యాలెండర్ ఆవిష్కరణ కు ముఖ్య అతిధిగా హాజరైన... జెడ్పి మాజీ చైర్ పర్సన్ గద్వాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సరిత తిరుపతయ్య ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....మొన్న జరిగిన సర్పంచ్ ఎలక్షన్స్ లో గెలుపొందిన కుల బంధావులకు శుభాకాంక్షలు తెలుపుతూ భవిష్యత్తు లో రాజకీయం గా మరెన్నో ఉన్నత పదవులు పొందాలని విద్య,వ్యాపారలలో రానించాలని కుల బంధువులు అందరు ఐక్యత గా ఉంటూ ముందుకు వెళ్లాలని కోరారు...ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు,నూతన సర్పంచులు,కుల బంధువులు తదితరులు పాల్గొన్నారు...

## యంబి ఓలీవ చర్చి ప్రారంభోత్సవానికి హాజరైన నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

-బాసు హనుమంత నాయుడు



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక (11/01/26

ఈరోజు గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం బిజ్వారం గ్రామంలో నూతన యంబి ఓలీవ చర్చి ప్రారంభోత్సవానికి బాసు హనుమంతు నాయుడు గారు హాజరై, ప్రత్యేక ప్రార్థనలు చేసి,ఏర్పాటుచేసిన ఆలయ ప్రతిష్ట పండుగ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం,బాసు హనుమంతు నాయుడు గారిని క్రైస్తవ సోదరులు, పార్టీ నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు.. ఈ కార్యక్రమంలో శేఖర్ నాయుడు,వెంకటేష్ నాయుడు,చక్రిధర్ రెడ్డి,శ్రీరాములు,గోపాల్,రజిని బాబు,లక్ష్మారెడ్డి,గోపాలు,గోవిందు,గంగాధరు,రాజు,కృష్ణ,మోహన్,వీరేష్ మరియు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## చైనా మాంజా విక్రయిస్తే చర్యలు తప్పవు

- ముధోల్ సీఐ రవీందర్ నాయక్



ముధోల్:జనవరి11(తెలంగాణ పత్రిక)

చైనా మాంజాను విక్రయిస్తే చర్యలు తప్పవని ముధోల్ సీఐ రవీందర్ నాయక్ అన్నారు. ఆదివారం మం డల కేంద్రమైన ముధోల్ లోని పలు కిరాణా దుకాణాలు తనిఖీలను చేపట్టారు.రాబోయే సంక్రాంతి సందర్భంగా చిన్న పిల్లలు, పెద్దలు సరదా కోసం గాలిపటాల ను ఎగరవేసేందుకు వాడే చైనా మాంజాను ప్రమాదకరమన్నా రు.చైనా మాంజా విక్రయించడం నేరం, ప్రాణాల మీదకు తెచ్చే చైనా మాంజను ప్రోత్సహించవద్దన్నా రు.సంక్రాంతి పండుగకు గాలి పటా లతో పాటు పక్షులను ఎగరనిద్దామని చైనా మాంజలతో కలిగే అనర్థాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. చైనా మాంజను నిల్వ ఉంచిన, రవాణా చేసిన, అమ్మిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పతంగులు ఎగురవేయడానికి ప్రభుత్వం నిషేధించిన మాంజా దారాలను ఎవరూ ఉపయోగిం చవద్దని సూచించారు. అదేవిధంగా గ్రామాల్లో కోడిపందాలు, పేకాట ఆడినట్లయితే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ తనిఖీల్లో ముధోల్ ఎస్సై బిట్ల పెర్సీస్, పోలీస్ సిబ్బంది ఉన్నారు

## బికేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జనవరి 11:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 294వ డివిజన్ గండి మైసమ్మ డబుల్ బెడ్‌రూమ్ సముదాయంలో బికేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 23వ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బికేఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడం, కార్పొరేట్ స్థాయిలో పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడమే తన ఏకైక లక్ష్యమని తెలిపారు. బస్తీల్లో ఈ ఉచిత వైద్య సేవలను మరింత విస్తృతంగా అందిస్తూ, ప్రజలలో ఒకడిగా వారి సమస్యలకు పరిష్కారం చూపేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ కావలి గణేష్, సురేష్, నాగేష్, నాగరాజు యాదవ్, వెంకటరమణ, నాగరాజ్ యాదవ్‌తో పాటు కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గీసుకొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల ఆదాయ వ్యయాలు

**పరకాల/గీసుకొండ జనవరి 11 తెలంగాణ పత్రిక**



ఈనెల 3వ తేదీ నుంచి 6వ తేదీ వరకు జరిగిన మన గీసుకొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు ( గీసుకొండ జాతర) సందర్భంగా వచ్చిన ఆదాయ వ్యయాలను దేవాలయ చైర్మన్ ఏనుగుల సాంబరెడ్డి ఆదివారం రోజు విడుదల చేశారు. జాతర సందర్భంగా భక్తులనుండి రూ 8,01,649/- ఆదాయం రాగా, మొత్తం రూ3,08,500/- ఖర్చులుకాగా రూ4,93,149/- మిగులు నిధులు ఉన్నాయని తెలిపారు. ఈకార్యక్రమంలో జాతర కమిటీ వైస్ చైర్మన్ చాడ సంజీవరెడ్డి , కమిటీ సభ్యులు రామా కుమారస్వామి, బండారి నరేందర్, ఏనుగుల రాంరెడ్డి, పాకాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కమ్మ సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు.. క్యాలెండర్ ఆవిష్కరణ



**తెలంగాణ దినపత్రిక జనవరి 11.బోధన్ మండలం:**

బోధన్ పట్టణ శివారు ప్రాంతంలోని కమ్మ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రోజున ముగ్గుల పోటీలను నిర్వహించారు అనంతరం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఖమ్మ సంఘం అధ్యక్షుడు పల్లంపాటి శివన్నారాయణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ముగ్గుల పోటీలను కమ సంఘం ఆవరణ లో నిర్వహించామని ఇట్టి ముగ్గుల పోటీలకు విశేష స్పందన లభించిందని అన్నారు. సాంస్కృతి సంప్రదాయ లను ఉట్టిపడేలా ముగ్గుల ద్వారా చూడముచ్చటగా ఎంతో చక్కగా ముగ్గులను వేశారుకబడ్డీ పోటీలు నిర్వహించారు. అనంతరం అన్నదాన వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో కమ్మ సంఘం అధ్యక్షులు శివన్నారాయణ తో పాటు కమిటీ సభ్యులు చిన్నారులు పాల్గొన్నారు

## బిజెపి సీనియర్ నాయకుడు శ్రీధర్ గుప్తా ఆధ్వర్యంలో ఓటర్ నమోదు కార్యక్రమం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 11 తెలంగాణ పత్రిక**

డీలిమిటేషన్ నూతనంగా ఏర్పడిన బీరప్ప గడ్డ డివిజన్ లో ఆదివారం బీజేపీ సీనియర్ నాయకులు జూలూరి శ్రీధర్ గుప్తా ఆధ్వర్యంలో ఓటర్ నమోదు కార్యక్రమం రిపోర్టు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి అతిధులుగా సీనియర్ నాయకులు శామీర్పేట ధర్మా రెడ్డి ఉప్పోజు బల్వంత్ చారి ఉప్పల్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు మర్నేని ఫనీంద్ర డివిజన్ ప్రధాన కార్యదర్శి తీగ విట్టల్ రావు ముదిరాజ్ అంజి రెడ్డి గనేట్ శ్రీను లక్ష్మణాచారి మోహన్ సోమిరెడ్డి రామయ్య పాండురంగయ్య బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .



## సద్గురు శ్రీ త్యాగరాజస్వామి మూడవ దివ్య ఆరాధనోత్సవం లో నాట్య ప్రదర్శన





**తెలంగాణ దినపత్రిక జనవరి 11.బోధన్ మండలం:**

బోధన్ పట్టణం లో ఆదివారం రోజున సద్గురు శ్రీ త్యాగరాజస్వామి మూడవ ఆరాధనోత్సవాలు శ్రీ ప్రతాప రామకృష్ణయ్య, అన్నపూర్ణమ్మ కుమారులైన ప్రతాప శ్రీనివాస, పీ జి యస్ శాస్త్రీ ఆధ్వర్యంలో సద్గురు శ్రీ త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు శక్కర్ నగర్ రామాలయంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి స్థానిక న్యాయమూర్తిశేష తల్ప సాయి మరియు శ్రీ శివ సాయి ముఖ్య అతిథులు గా విచ్చేశారు. స్వప్న గారి గాత్ర బృందం సుమారు 250 మంది సంగీత కళాకారులు పంచ కృతులను ఆలపించారు. ఇందులో నిజామాబాద్, కామారెడ్డి, ఆర్మూర్, కోరుట్ల, హైదరాబాద్ మరియు బోధన్ కు చెందిన సూరం సరళ సంగీత ఉపాధ్యాయురాలు వీరి విద్యార్థులు పాల్గొన్నారు. నాట్యతరంగిణి శ్రీ కర్ణశీ శ్రీనివాస్ బోధన్ గారి నృత్య బృందం
గజేంద్రమోక్షం నృత్యము (కూచిపూడి)
నగుమోము త్యాగరాజు కీర్తన ను జితిక్ష, సామల సాయి సహర, శ్రీహాన్సి, అపూర్వ, మనోజ్ఞ, దీక్షిత, అశ్రా, రుద్రాక్షి, లాస్య, గాయత్రి మరియు రిషిక తదితరులు నాట్య ప్రదర్శన ప్రేక్షకులకు కనులకు ఆకట్టినట్టు అద్భుతంగా ప్రదర్శించారు. ఆలయ ప్రాంగణం పూర్తిగా భక్తి పారవశ్యంగా నిండి ఈ ప్రదర్శనను తిలకించిన వారందరూ ఎంతో ఆనందించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, డా. స్వప్న, నాట్యతరంగిణి విద్యార్థులు, సహారా, జితిక్ష,శిరీష, సుహాసిని, రుద్రాక్షనీ, దీక్షిత, అపూర్వ, అస్త్ర, మనోజ్ఞ, లాస్య, గాయత్రి, రిషిక, తదితరులు పాల్గొన్నారు.

## బస్తీబాట కార్యక్రమంలో విద్యుత్ అధికారులతో కలిసి పర్యటించిన మహ్మద్ రఫీక్

**-సమస్యలను వెంటనే శాశ్వత పరిష్కారం**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 11 తెలంగాణ పత్రిక**





రామంతపూర్ ఇంద్రనగర్ లో పర్యటించిన మహమ్మద్ రఫీక్& విద్యుత్ అధికారి ఏ ఈ లావణ్య లైన్ ఇన్స్పెక్టర్ సారయ్య ప్రజా బాట కార్యక్రమానికి ప్రజల నుండి అపూర్వమైన ఆదరణ లభించింది. కాలనీ ప్రజలు తమ కష్టసుఖాలను మాతో పంచుకున్నారు రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్ కోరిక మేరకు ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల్ల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో 4విద్యుత్ స్తంభాలు మార్చడం జరిగింది మహమ్మద్ రఫీక్ మాట్లాడుతూ సమస్యలన్నిటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇంద్రనగర్ కాలనీవాసులు పుస్సా సత్తయ్య ఆదినారాయణ గౌడ్ వినయ్ పూస బాలరాజ్ అంగాల సందీప్ బేస్తా భాస్కర్ మొగిలి లింగం లఘుసాని శ్రీనివాస్ గౌడ్ మహమ్మద్ నయీమ్ రాజ్ కుమార్ బుగ్గ పరమేష్ సూరి ఐకాన్ మధు స్వామి సాయి సూరి టి రాజు రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## సంగారెడ్డిలో శ్రీ వెంకటేశ్వర స్వామి రథయాత్ర

**సంగారెడ్డి జనవరి 11 తెలంగాణ పత్రిక ప్రతినిధి**



సంగారెడ్డి జిల్లా కేంద్రమైన శ్రీ వైకుంటపురం ఆలయం కమిటీ ఆధ్వర్యంలో ధనుర్మాస వేడుకల్లో భాగంగా ఆదివారం శ్రీ వెంకటేశ్వర స్వామి రథయాత్రను నిర్వహించారు. ప్రతి సంవత్సరం లాగానే పోతిరెడ్డిపల్లి చౌరస్తా వద్ద దేవాలయ ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు చేసి రథయాత్ర ప్రారంభించారు. ఈ యొక్క రథయాత్రకు భక్తులు జై శ్రీమన్నారాయణ అంటూ నామస్మరణ చేస్తూ వ్రతాన్ని లాగుతారు. రథం వస్తూ ఉంటే అందరూ మొక్కులు చెల్లించుకుంటూ వైకుంఠపురం వెళ్లే వరకు రథం వెంబడి ప్రత్యేక ఆకర్షణీయమైన ఆటలు ఆడుతూ, పాటలు పాడుతూ జై శ్రీమన్నారాయణ అంటూ చాలామంది శివనామ స్వరంతో మరియు ప్రత్యేక పూజలు చేసి రథయాత్రను లాగి ప్రారంభిస్తున్న జై శ్రీమన్నారాయణ అంటూ ఆడ మగ తేడా లేకుండా అందరూ కలిసి రథయాత్రలో పాల్గొంటారు. సంగారెడ్డి లోని ప్రజలందరూ మరియు ఇతర ఊర్లకు చెందినటువంటి ప్రాంతాలకు చెందినటువంటి భక్తులందరూ వచ్చి రథయాత్రను ఘనంగా ధనుర్మాసం ఉన్నందున ధనుర్మాస వేడుకలు ప్రత్యేక వైకుంటపురం ఆలయ కమిటీ వారు చేసినటువంటి ఈ ధనుర్మాసంలో శ్రీమన్నారాయణ వేడుకలు జరగడం చాలా ఆనందంగా ఉందని భక్తులు తెలుపుతున్నారు. అశేష ఆధారణ పొందినటువంటి వైకుంటపురం రానురాను ఇక రెండవ తిరుపతిగా అభివృద్ధి చెందుతుందని ఆలయ కమిటీ వారు తెలపడం జరిగినది అలాగే ప్రజలందరూ కూడా రెండవ తిరుపతిగా నమ్ముకొని జై శ్రీమన్నారాయణ అంటూ ముందుకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. ప్రజలందరూ విశేష స్పందన పొంది వేషా ఆధారణలతో కూడా ఆడుకుంటూ రోడ్డు వెంబడి భజనలు, మరియు కీర్తనలు చిన్నపిల్లల నృత్యాలతో వైభవంగా జై శ్రీమన్నారాయణ అంటూ శివనామ స్వరంతో వ్రతాన్ని లాగుతూ వ్రతము వెంబడి, రకరకాల వేషా ఆధారణలు వేసుకుని మొక్కులు చెల్లించుకుంటూ నృత్యాలతో ప్రజలందరూ ఉంటారని వారందరినీ ఆదరిస్తూ శ్రీమన్నారాయణ అనుకుంటూ వెళ్లడమే ఈ యొక్క విశేషమని ప్రజలు నమ్ముతున్నారు. ప్రతి సంవత్సరం జరిగే వైకుంటపురం ఆలయం కమిటీ ఆధ్వర్యంలో ధనుర్మాసంలో వచ్చే వెంకటేశ్వర స్వామి రథయాత్రను జయప్రదం ప్రజలందరూ కలిసి చేస్తారు కాబట్టి అందరి ఆశీర్వాదం శ్రీమన్నారాయణ ఉంటాడని అందరూ అనుకుంటున్నారు.

## ముగ్గులకు సంస్కృతి సంప్రదాయాల్లో ఎంతో విశిష్టత

**-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్చెరు నియోజకవర్గం జనవరి 11 తెలంగాణ పత్రిక**





ముగ్గులకు హిందూ సంస్కృతి సంప్రదాయాల్లో ఎంతో విశిష్టత ఉందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఆదివారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని శాంతినగర్ శ్రీనగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీల కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని మహిళల కోసం ముగ్గుల పోటీలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పండగ విశిష్టతను ప్రతిబింబించేలా ముగ్గులు వేయడం పట్ల ఆయన మహిళలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పోటీలలో పాల్గొన్న మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జిఎంఆర్ సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కాలనీ అధ్యక్షులు అంజిరెడ్డి, షకీల్, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## టెట్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహణ

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి 11**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో టెట్ పరీక్షలు ఆదివారం అబ్దుల్ కలాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నలాజికల్ సైన్సెస్‌లో ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా సజావుగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సెషన్× లో మొత్తం 100 మందికి పరీక్ష కేటాయించగా, 89 మంది హాజరై, 11 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. అలాగే సెషన్II లో కూడా మొత్తం 100 మందికి పరీక్ష కేటాయించగా, 88 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరై, 12 మంది గైర్హాజరైనట్లు వెల్లడించారు. పరీక్షా కేంద్రంలో అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షల నిర్వహణకు నియమించిన అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించడంతో పరీక్షలు ప్రశాంతంగా పూర్తయ్యాయని తెలిపారు.జిల్లా యంత్రాంగం పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు, పర్యవేక్షణ చర్యలు తీసుకోవడం వల్ల టెట్ పరీక్షలు విజయవంతంగా నిర్వహించగలిగామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

# మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ

-సోమవారం సాయంత్రం 4 గంటల నుండి ప్రకాశం స్టేడియంలో పోటీలు

-విజేతలకు బహుమతులు అందించనున్న మంత్రి పొంగులేటి, ఎంపీ రామసహాయం

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి 11





భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ, రెవిన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం కొత్తగూడెం ఆధ్వర్యంలో నేడు సాయంత్రం 4 గంటల నుండి కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ముత్యాల ముగ్గుల పోటీ నిర్వహిస్తున్నట్టు భద్రాద్రి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు దేవిప్రసన్న తెలిపారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 33 డివిజన్ ల నుండి భారీ ఎత్తున మహిళలు పాల్గొంటారని, విజేతలకు రాష్ట్ర రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసహాయం రఘు రాంరెడ్డి బహుమతులు అందిస్తారని వారు తెలిపారు. 1వ బహుమతి రూవ 30,000/-, 2వ బహుమతి రూవ 25,000/-, 3వ బహుమతి రూవ 20,000/-, 4వ బహుమతి రూవ 15,000/-, 5వ బహుమతి రూవ 10,000/- కన్సోలేషన్ బహుమతులు (ఐదుగురికి) రూవ 5,000/- ఇవ్వనున్నామన్నారు. ఇవే కాక ముగ్గుల పోటీలో పాల్గొనే ప్రతి ఒక్కరికి ఆకర్షణీయమైన బహుమతులు అందించడం జరుగుతుందన్నారు. పోటీలో పాల్గొనే వారు సొంతంగా ముగ్గులు, రంగులు తెచ్చుకోవాలని, కేవలం 1 గంటలోనే ముగ్గు వేయాలని విజేతల ప్రకటన అంతిమ నిర్ణయం జడ్జి లదే నని తెలిపారు. ఇప్పటికే ఈ పోటీలకు పేర్లను నమోదు చేసుకుంటున్నారు. పోటీల ప్రారంభ సమయానికి ముందు వరకు కూడా పేర్లను నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. వివరాలకు ఈ కింద ఉన్న నెంబర్లను సంప్రదించాలన్నారు. ఈ పాత్రికేయ సమావేశంలో ఐఎన్టీయుసి వైస్ ప్రెసిడెంట్స్ ఎండి రజాక్, పితాంబరం, రైల్వే బోర్డు సభ్యులు వై శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ రాంబాబు, మైనారిటీ జిల్లా ఉపాధ్యక్షులు కరీం పాషా, ఓబీసీ వెంకట్ యాదవ్, మహిళ నాయకురాళ్లు ఆకునూరి సుప్రియ, హైమావతి, రమాదేవి, పుష్పలత, అమడగాని రాజకుమారి, రుక్మిణి, తదితరులు పాల్గొన్నారు.

# మండల నూతన కమిటీ ఎన్నిక అధ్యక్షులుగా ముసుకు రాజు ప్రధాన కార్యదర్శిగా కొనుకటి లింగమూర్తి

నర్సంపేట దుగ్గొండి జనవరి 11 తెలంగాణ పత్రిక



దుగ్గొండి మండలం రెడ్డి సంఘం మండల నూతన కమిటీ ఎన్నిక, ముఖ్య అతిథులుగా గోనె మల్లారెడ్డి జిల్లా నాయకులు, పెండ్లి పురుషోత్తం రెడ్డి రాష్ట్ర యువత అధ్యక్షులు,ఉరటి రవి రాష్ట్ర సహాయ కార్యదర్శి ,ఊరటి మహిపాల్ రెడ్డి పిఎసిఎస్ మాజీ చైర్మన్ , ఏడాకుల ఉమామహేశ్వర్ రెడ్డి, మాజీ గౌరవ అధ్యక్షులు, పెండ్లి వెంకటేశ్వర్లు గిర్నిబావి సర్పంచ్, కొనుకటి స్వామి అరుణ బొబ్రంపల్లి ఉపసర్పంచ్, ఆవుల నరసింహారెడ్డి మాజీ మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో మండల లక్కమారి కాపు సంఘం నూతన కమిటీ ఎన్నిక అధ్యక్షులుగా ముస్కు రాజు, ప్రధాన కార్యదర్శిగా కొనుకటి లింగమూర్తి, ఉపాధ్యక్షులుగా ఎరుకలి బుచ్చిరెడ్డి, ఉపాధ్యక్షులు యారా శ్రీనివాస్ , సహాయ కార్యదర్శి ఊరటి జయపాల్ రెడ్డి, గౌరవ గిర్ని బావి అధ్యక్షులు యారా మోహన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా ఊరటి రాజు, ముసుకు మధుకర్, ఎర్ర దినేష్, యారా మోహన్ రెడ్డి , కొనుకటి రమేష్, ముసుకు రాజేందర్, పెళ్లి రమేష్,ఈ కార్యక్రమంలో గిర్ని బావి గ్రామ అధ్యక్షులు అనుముల మల్లారెడ్డి బొబ్బరనిపల్లి గ్రామ అధ్యక్షులు కొనుకటి చిన్న మల్లారెడ్డి గ్రామ అధ్యక్షులు యార నాగరాజు వెంకటాపురం గ్రామ అధ్యక్షులు ఎడాకుల రామారెడ్డి మద్రిపల్లి గ్రామ అధ్యక్షులు ఎరుకుల ఎల్లారెడ్డి. తదితరులు పాల్గొన్నారు..

# దేవాలయ కళ్యాణ మహోత్సవాలు, జాతరల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్

-ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్ష

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 11 తెలంగాణ పత్రిక





పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి (జీఎంఆర్) ఆదివారం పటాన్చెరు నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన పలు దేవాలయాల కళ్యాణ మహోత్సవాలు, జాతరల్లో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని మందుమూలలో గల శ్రీశ్రీశ్రీ సోమేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన కల్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పుష్ప నగేష్, సీనియర్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అలాగే తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన కల్యాణ మహోత్సవం, జాతరలో ఎమ్మెల్యే జీఎంఆర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మల్లన్న స్వామి ఆశీస్సులతో పటాన్చెరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సంప్రదాయ పద్ధతిలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఇక సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని రుద్రారం గ్రామంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణం, జాతర మహోత్సవంలో కూడా ఎమ్మెల్యే జీఎంఆర్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ మున్సిపల్ చైర్మన్ లలితా సోమిరెడ్డి, మాజీ ఎంపీపీ గాయత్రి పాండు, రాగం దేవేందర్ యాదవ్, మల్లారెడ్డి, మాజీ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేసిన కార్పొరేటర్ బన్నాల గీతా

-మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి కార్పొరేటర్ బన్నాల గీత

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 11 తెలంగాణ పత్రిక





చిల్కానగర్ డివిజన్లోని కుమ్మరి కుంటలో మరియు సీతారామ కాలనీలో ఏర్పాటు చేసిన మెగా ముగ్గుల పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి విజేతలకు బహుమతులు అందజేసిన చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ కుమ్మరి కుంటలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏదుల కొండల రెడ్డి సీతారామ కాలనీలో రామాంజనేయులు శ్రీనివాస్ రెడ్డి ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల ఏర్పాట్లు ఎంతో అంగరంగ వైభవంగా చేశారని బస్తీ వాసులు వేసిన ముగ్గులు సాంప్రదాయ బద్ధంగా ఉన్నాయని మహిళల్లోని సృజనాత్మకతను వెలికి తీసే ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి సానుకూల సందేశాన్ని ఇస్తాయని సాంప్రదాయ కలలకు ప్రోత్సాహం అందిస్తాయని మహిళలకు వేదిక కల్పిస్తుందని నిర్వాహకులను కార్పొరేటర్ అభినందించారు. ముగ్గుల పోటీల్లో అనేకమంది మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు అని రంగురంగుల ముగ్గులతో అందరినీ ఆకట్టుకున్నాయని అన్నారు అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ విజేతలకు నగదు బహుమతులు అందజేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. బస్తీ వాసులకు అడ్వాన్సా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఎద్దుల కొండల్ రెడ్డి కోకొండ జగన్ ముద్దం శ్రీనివాస్ యాదవ్ బాలకృష్ణ గౌడ్ శ్రీనివాస్ రెడ్డి శ్యామ్ బాలు బస్తీ వాసులు సదానంద్ చారి సోమేష్ సురేష్ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# నేస్తం వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో మండల స్థాయి క్రికెట్ పోటీలు

తెలంగాణ పత్రిక జనవరి 11 ఉమ్మడి ఖమ్మం బ్యూరో



ఈరోజు కుసుమంచి హైస్కూల్లో నేస్తం వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు ప్రారంభించడమ్ జరిగింది ఈ పోటీలో వివిధ గ్రామాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు ఈ పోటీలను గత పది సంవత్సరాల నుంచి నేస్తం ఫౌండేషన్ వారు ఇలాంటి కార్యక్రమాలను ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమానికి గాను మొదటి బహుమతిని కూసుమంచి గ్రామ సర్పంచ్ కొండ కృష్ణవేణి మైహి పాల్ దంపతులు మరియు చెన్ను వెంకటరమణ ఉపసర్పంచ్ రెండవ బహుమతిని మాజీ సర్పంచ్ చెన్నా మోహన్ మూడో బహుమతి జోతుల వెంకయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు విజయ్ శివ సోదరులు కూసుమంచి దావత్ హోటల్ ప్రొప్రైటర్ కుమార్ గారు మాన్ అఫ్ ది సిరీస్ బుర్ర వీర స్వామి జ్ఞాపకార్థం బెస్ట్ బౌలర్ అవార్డుఇవ్వడం జరుగుతుంది ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ కృష్ణవేణి చెన్న మోహన్ రావు (మాజీ సర్పంచ్ ) చెన్ను వెంకటరమణ ఉపసర్పంచ్ ముఖ్య అతిథులుగా పాల్గొని వారు మాట్లాడుతూ నేస్తం ఫౌండేషన్ అధ్యక్షులు చిలకల నాగార్జున సభ్యులు శివ విజయ్ వెంకటేష్ జ్యోతుల శివ డి సురేష్ ఉపేందర్ మీరంతా కలిసి మరిన్ని మంచి కార్యక్రమాలు చేయాలని తెలియజేస్తూ ఈ క్రీడా కార్యక్రమాన్ని ప్రారంభించారు నేస్తం అధ్యక్షులు నాగార్జున మాట్లాడుతూ ఈ క్రీడల ద్వారా వచ్చిన నగదు ను పేద విద్యార్థుల సహాయం కోసం నేస్తం ఫౌండేషన్ వినియోగించడం జరుగుతుంది . ఈ కార్యక్రమానికి విచ్చేసిన పెద్దలకు ధన్యవాదాలు తెలియజేస్తూ మరిన్ని గ్రామాల క్రీడాకారులు పాల్గొనాలని తెలియజేశారు

# శ్రామిక సంక్షేమ కేంద్రం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు



పటాన్చెరు నియోజకవర్గం జనవరి 11 తెలంగాణ పత్రిక

ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీలో శ్రామిక సంక్షేమ కేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. కేంద్రం కో-ఆర్డినేటర్ రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల్లో మహిళలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు పాశమైలారం మాజీ సర్పంచ్ సుధాకర్ గౌడ్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళలు ఇలాంటి పోటీల్లో పాల్గొని తమ సృజనాత్మకతను ప్రదర్శించడం అభినందనీయమని అన్నారు. శ్రామిక సంక్షేమ కేంద్రం ఆధ్వర్యంలో ఇలాంటి చక్కటి కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.
శ్రామిక సంక్షేమ కేంద్రం కో-ఆర్డినేటర్ రాజు మాట్లాడుతూ, శ్రామిక ప్రజల సంక్షేమం కోసం నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అందరి సహకారంతో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రామిక సంక్షేమ కేంద్రం బాధ్యులు వెంకటేష్, చంద్రయ్య, ఈశ్వరరావు, ప్రభు, అనాజీ, రమేష్, శ్రీను, యకమ్మ, దేవి, హేమ, సువర్ణ, హారిక, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ మినీ శిల్పారామం లో సాంస్కృతిక కార్యక్రమాలు

-అలరించిన భరతనాట్యం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 11 తెలంగాణ పత్రిక

ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం బెంగళూరు నుండి విచ్చేసిన భరతనాట్య కళాకారులూ "నృత్య సంకీర్తనం" సమర్పించారు శ్రీ సాయి రామ నృత్య కేంద్ర నాట్య గురువులు విద్వాన్ డాక్టర్ సాగర్ బృందం భరతనాట్య ప్రదర్శనలో పుష్పాంజలి నారాయణతేయ్ నమో నమో అదివో అల్లదిగో బ్రహ్మమొక్కటే శ్రీ రామ నీ నామ తిరుప్పావై వేంకటాచల నిలయ హరి స్మరణే తిల్లాన అంశాలను కళాకారులూ రతిక సాగర్ అనఘా హరిప్రియ శ్రీవిద్య ధృతి సమీర్ శివ రెడ్డి వెంకటేష్ ప్రసాద్ వారు ప్రదర్శించి మెప్పించారు

# అభివృద్ధికి చూసి ఓర్వలేని బీఆర్ఎస్, బిజెపి

ఆమనగలు జనవరి 11 తెలంగాణ పత్రిక

పది సంవత్సరాలు రాష్ట్రంలో మరియు నియోజకవర్గంలో 5 సంవత్సరాలు అధికారంలో ఉండి ఏనాడూ ప్రజల సమస్యలను పట్టించుకొని బీఆర్ఎస్, బిజెపి నాయకులు ఇప్పుడు మున్సిపాలిటీ ఎలక్షన్లో రానున్న తరుణంలో ప్రజలు గుర్తుకు వచ్చారా అని ప్రశ్నించారు. రంగారెడ్డి జిల్లా ఆమనగల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు వస్పుల మానయ్య మాట్లాడుతూ గత నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ వచ్చాక ఆమనగల్ మున్సిపాలిటీలో అభివృద్ధిలో ముందు భాగంగా వెళుతున్నందుకు నాయకులకు ఇమడ లేక పది సంవత్సరలు అధికారంలో కనీస సీసీ రోడ్డు వేయని వాళ్లు ఈరోజు ప్రజల మధ్యన తిరుగుదాం సిగ్గుచేటు అన్నారు. ఆమనగలు పట్టణాని ఏనాడైనా పట్టించుకున్న పాపాన లేని టిఆర్ఎస్ నాయకులు కల్వకుర్తి శాసనసభ్యులు చేస్తున్న అభివృద్ధిలో వారి కంట కంట పడతలేదా అని ప్రశ్నించారు. ఆమనగల్ పట్టణంలో 15 వార్డులలో వీధిలైట్లు సిసి రోడ్లు 100 డ్రైనేజ్ 50 పడకల ఆసుపత్రి ఆమనగల్ నుంచి ముస్తోరు పల్లి బీటీ రోడ్డు ఇవన్నీ వారికి కనిపిస్తే లేవా అన్నారు. ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షుడు జగన్, పట్టణ అధ్యక్షుడు పసుపుల మానేయ, ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కృష్ణ నాయక్, కాంగ్రెస్ నాయకుడు హాలీం, ఖాదర్ ఖాద్రి, కాల మల్లయ్య, ప్రసాద్, మల్లేష్, పులి కంటి మైసయ్య, సత్యం, నాజర్, ధోని, వెంకటేష్, సాయి, శీను, శివ, రాగ్య నాయక్, రమేష్ నాయక్, క్రిష్ణ యాదవ్,హంజాద్, తదితరులు పాల్గొన్నారు.



## చైనా మాంజా విక్రయిస్తే చర్యలు తప్పవు

-ఇబ్రహీంపట్నం ఏసిపి కేపీవీ రాజు

ఇబ్రహీంపట్నం జనవరి11(తెలంగాణ పత్రిక):-




చైనా మాంజాను విక్రయిస్తే చర్యలు తప్పవని ఇబ్రహీంపట్నం ఏసిపి కేపీవీ రాజు అన్నారు.రాబోయే సంక్రాంతి సందర్భంగా చిన్న పిల్లలు,పెద్దలు సరదా కోసం గాలిపటాలను ఎగరవేసేందుకు వాడే చైనా మాంజాను ప్రమాదకరమన్నారు.చైనా మాంజా విక్రయించడం నేరం,ప్రాణాల మీదకు తెచ్చే చైనా మాంజను ప్రోత్సహించవద్దన్నారు.సంక్రాంతి పండుగకు గాలి పటాలతో పాటు పక్షులను ఎగరనిద్దామని చైనా మాంజలతో కలిగే అనర్థాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.చైనా మాంజను నిల్వ ఉంచిన,రవాణా చేసిన,అమ్మిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.సంక్రాంతి పండుగ సందర్భంగా పతంగులు ఎగురవేయడానికి ప్రభుత్వం నిషేధించిన మాంజా దారాలను ఎవరూ ఉపయోగించవద్దని సూచించారు.అదేవిధంగా గ్రామాల్లో కోడిపందాలు,పేకాట ఆడినట్లయితే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## 285వ వారం బాబాసాహేబ్ కు ఘన నివాళి

-మాల సమర్పించిన రామయ్య



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 11 తెలంగాణ పత్రిక



ఉప్పల్ జైభీమ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతి వారం ప్రపంచ మేదావికి మణిహారం కార్యక్రమంలో భాగంగా 285వ ఆదివారం ఉప్పల్లోని నాలెడ్జి పార్క్ లో గల బోదిసత్వ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహంనకు ఇబ్రహింపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి రామయ్య్న పూల మాల వేశారు ఈ కార్యక్రమంలో రామయ్య తోపాటు ఉస్మానియా యూనివర్సిటీ మాజీ వైద్యాధికారి డాక్టర్ సత్తయ్య జై భీమ్ అసోసియేషన్ అధ్యక్షులు ఎర్ర బాలరాజు కోశాధికారి రాపోలు రవి ఉపాధ్యక్షులు ఏసురి బాలపొచ్చయ్య జై భీమ్ అసోసియేషన్ నేత నాగోల్ రమేష్ సాయిప్రసాద్ సలహాదారు జొన్నపల్లి క్రాంతి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 12న సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలి సిఐటియు




సంగారెడ్డి జనవరి 11 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి...

ఫిబ్రవరి 12. 2025న కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న శ్రమశక్తి చట్టానికి వ్యతిరేకంగా దేశవ్యాప్త సర్వ సమితి సమస్య చేయాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు కోరారు. సంగారెడ్డి లోని కేవల్ కిషన్ భవన్లో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నూతన చట్టం యాజమాన్యాల ప్రయోజనాల కోసమే అమలు చేయబడుతుందని విమర్శించారు. దీనికి వ్యతిరేకంగా కార్మికులు పెద్ద ఎత్తున పోరాడాలని పిలుపునిచ్చారు. సంగారెడ్డి ఒకటే కాకుండా కార్మికులు దేశవ్యాప్త సర్వ సమితి సమస్య చేయాలని సిఐటియు కోరుకుంది కాబట్టి దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12న సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని ఆయన కోరారు. ప్రతి కార్మికుడు కూడా సమ్మెలో పాల్గొని శ్రమ దోపిడీ వలన కలుగుతున్న నష్టానికి పరిహారంగా సమ్మె చేస్తున్నామని పెద్ద ఎత్తున కార్మికులు పోరాటాలు చేస్తున్నారని యాజమాన్యాల ప్రయోజనాల కోసం కాకుండా కార్మికుల కోసం ఉండాలని ఆయన కోరుకుంటూ దేశవ్యాప్త సమ్మెకు సైరన్ మోగించాలని తెలిపారు. ఇలాంటి అప్పుడు దేశవ్యాప్తంగా అందరూ కార్మికులు ఉన్నప్పుడు మనం కూడా పాల్గొనాలని ఆయన పిలుపునివ్వడం జరిగినది.

# నాగోల్ ఆటోమోటివ్ కియాలో ఆల్-న్యూ కియా సెల్టోస్ ఆవిష్కరణ

-ముఖ్య అతిధిగా హాజరై వాహనాన్ని ఆవిష్కరించిన ఎంపీ ఈటల రాజేందర్

ఎల్బీనగర్ జనవరి11( తెలంగాణ పత్రిక):-

హైదరాబాద్ నాగోల్‌లోని ఆటోమోటివ్ కియా షోరూమ్‌లో ఆల్-న్యూ కియా సెల్టోస్ ను ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ మల్కాజ్‌గిరి ఎంపీ,తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి ఈటల రాజేందర్ హాజరై వాహనాన్ని అధికారికంగా ప్రారంభించారు.కార్యక్రమంలో ఆటోమోటివ్ మాన్యుఫ్యాక్చురర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజీవ్ సంఘ్వీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాజీవ్ సంఘ్వీ మాట్లాడుతూ..భారతదేశంలో కియా యొక్క అతిపెద్ద భాగస్వామి అయిన ఆటోమోటివ్ కియా నిలవడం,మా పరిమాణం,నాణ్యత కస్టమర్ కేంద్రిత దృక్పథంపై మా దీర్ఘకాలిక నిబద్ధతను స్పష్టంగా ప్రతిబింబిస్తోంది.ప్రపంచ స్థాయి ఉత్పత్తులు ఎల్లప్పుడూ ఉత్తమ శ్రేణి యాజమాన్య అనుభవాన్ని మా వినియోగదారులకు అందించడంపై ఏఎంపిఎల్



గ్రూప్ నిరంతరం దృష్టి సారిస్తోందని గ్లోబల్ కే3 ప్లాట్‌ఫారమ్,ఆకర్షణీయమైన డిజైన్,ఆధునిక భద్రతా,డిజిటల్ ఫీచర్లతో కూడిన ఆల్-న్యూ సెల్టోస్ ఈ ప్రయాణాన్ని మరింత బలోపేతం చేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు.బిగ్గర్,బోల్డర్ ప్రోగ్రెసివ్ డిజైన్‌తో రూపొందిన ఈ మిడ్-ఎస్యూవీ,భారతదేశంలో తొలిసారిగా ప్రవేశపెట్టిన కియా గ్లోబల్ కె3 ప్లాట్‌ఫాంపై నిర్మించబడింది.సెగ్మెంట్‌లో ముందంజలో ఉన్న పరిమాణాలు,కియా,ఒప్పొసైట్ యునైటెడ్’డిజైన్ తత్వం,30 అంగుళాల ట్రినిటీ పానోరమిక్ డిస్‌ప్లే,ప్రీమియం బోస్ ఆడియో,ఎడిఎఎస్ లెవల్ 2




భద్రతా ఫీచర్లు ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయన్నారు.10.99 లక్షల (ఎక్స్-షోరూమ్) ప్రారంభ ధరతో అందుబాటులోకి వచ్చిన ఆల్-న్యూ కియా సెల్టోస్, ఆధునిక టెక్నాలజీతో పాటు మెరుగైన భద్రత,ప్రీమియం డ్రైవింగ్ అనుభవాన్ని కోరుకునే వినియోగదారులను ఆకట్టుకుంటుందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల సురేంద్రనాథ్ యాదవ్,రంగా నర్సింహాగుప్తా,నాగోల్ సీఐ మహమ్మద్ మక్బూల్ జానీ,షోరూం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కారానికి తను కృషి చేస్తాను హామీ ఇచ్చారు

-గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక).11/01/26

ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని అనంత ఫంక్షన్ హాల్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మూడో మహాసభకు ముఖ్య అతిథులుగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, ప్రజల సమస్యల పరిష్కారానికి పాత్రికేయులు నిజాయితీతో కృషి చేయాలని ఆయన కోరారు. ఆదివారం గద్వాల పట్టణంలోని అనంత ఫంక్షన్ హాలులో జరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) జోగులాంబ గద్వాల జిల్లా మూడో మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను బయట పెట్టి సమాజ హితం కోసం పాటు పడాలని అన్నారు. తన పరిధిలోని జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల సమస్యలపై పోరాడే సంఘం టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేయడం తగదని, సమస్యలను వెంటనే



పరిష్కరించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోని వచ్చి రెండేండ్లు అవుతున్నా... జర్నలిస్టులకు ఇప్పటి వరకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వలేక పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. రెండేండ్ల తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అక్రెడిటేషన్ల జీవో 239కి బదులు ఇటీవల 252 జీవో జారీ చేసిందని, కొత్త రూల్స్ తో జర్నలిస్టులను అయోమయానికి, ఆందోళనకు గురి చేసిందని అన్నారు. తప్పుల తడకగా ఉన్న ఈ జీవోను వెంటనే సవరించాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలపై చిత్తశుద్ధితో పోరాడే ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ అని, ఈ సంఘం జర్నలిస్టులకు అండగా ఉంటుందని మామిడి సోమయ్య అన్నారు. సంఘాన్ని బలోపేతం చేసి సమస్యలపై పోరాడేందుకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మహాసభలో ఫెడరేషన్ రాష్ట్ర కో- కన్వీనర్లు పులిపలుపుల ఆనందం, వల్లాల జగన్, బండి విజయ్ కుమార్, తన్నీరు శ్రీనివాస్, కుడితాడు బాపురావు తదితరులు ప్రసంగించారు. జిల్లా అడ్ హక్ కమిటీ కన్వీనర్




గిరిబాబు అధ్యక్షతన జరిగిన మహాసభలో ఫెడరేషన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు అక్బర్ బాష,వనపర్తి జిల్లా కార్యదర్శి రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ ఎన్నిక తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) జోగులాంబ గద్వాల జిల్లా నూతన కార్యవర్గం ఎన్నికయింది. జిల్లా అధ్యక్షుడిగా బి. గిరిబాబు, ఉపాధ్యక్షులుగా శ్రీనివాసులు, సురేష్,కె.వెంకటేష్, కేబీ తిమ్మప్ప, మహబూబ్,కార్యదర్శిగా జి.నాగరాజు, సంయుక్త కార్యదర్శులుగా మోయిజ్, రవిప్రకాష్, సిరిగిరి కృష్ణ, కోశాధికారిగా బీసన్న, దేవరాజు, విష్ణువర్ధన్ గౌడ్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.నర్సింహులు ఎన్నికయ్యారు. ఎమ్మెల్యే తో పాటు మాజీ మార్కెట్ చైర్మన్ పచ్చర్ల నాయకులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన జర్నలిస్టులు పాల్గొన్నారు..

# బీసీ ఏసాధనే లక్ష్యంగా,యువత,ఉద్యమించాలి

-ఇచ్చిన,హామీలు అమలు చేయాలని డిమాండ్

-డాక్టర్ బట్టు విఠల్ముదిరాజ్

కామారెడ్డి ,జనవరి 11, ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

బీసీ ఏలో ముదిరాజుల చేర్పేసాధనే లక్ష్యంగా యువత ఉద్యమించాలని ముదిరాజ్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బట్టు విఠల్ ముదిరాజ్ అన్నారు. ఆదివారం కామారెడ్డి జిల్లా నరసన్నపల్లీ గ్రామంలోని పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద ముదిరాజ్ యువత తో జరిగిన,సమావేశంలో ఆయన పాల్గొని,మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి,కామారెడ్డి డిక్లరేషన్ ముదిరాజ్ జాతికి ఇచ్చిన హామీల ను వెంటనే అమలు,చేయాలని ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్రంలో,ముదిరాజ్ జాతికి సరైన రిజర్వేషన్ ఇవ్వకపోవడంతో విద్యా ఉద్యోగ ఉపాధి,అవకాశాలు పొందలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు,. దీనితో జాతి సామాజిక రుగ్మతలతో అస్తవ్యస్థంగా తయారైందని ,ఆత్మహత్యలకు కారణమై కుటుంబాలు చిన్నాభిన్నమైనట్లు ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణలో మూలవాసులుగా ఉన్న జాతిని నాగరిక సమాజం లో నైపుణ్యమైన వ్యక్తులుగా



తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు. ఉపాధి లేక ముదిరాజ్ కుటుంబాలు చిన్నాభిన్నంగా తరైనయనారు. సరైన విద్య అందించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు. జీవనోపాధికి కోసం అవసరమైన శిక్షణ ఇచ్చి పారిశ్రామిక వేత్తలు గా ఎదగడానికి 100శాతం సబ్సిడీతో యువకులకు ప్రభుత్వమే సహాయం చేయాలని ఆయన కోరారు.మహిళలకు సంబంధించిన ఇందిరాకాంతి పథకం ద్వారా ప్రతీ ఏటా వంద శాతం సబ్సిడీతో ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. మేమెంతో మాకాంతా అనే నినాదంతో ముదిరాజ్ జాతి యువతను ఐక్యం చెసి తమ హక్కులు సాధించుకుంటామని బాలకృష్ణ ముదిరాజ్ అన్నారు. భవిష్యత్ తరాల బతుకుల మార్పు కోసమే తమ ఉద్యమమని బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ ధర్మపురి ముదిరాజ్ అన్నారు. జాతి చైతన్యంలో యువత క్రియాశీలక పాత్ర పోషించాలని డాక్టర్ భట్టు విఠల్ ముదిరాజ్ పిలుపు నిచ్చారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ రవి ముదిరాజ్ మాట్లాడుతూ. రాజకీయ వాటా తోనే ముదిరాజ్ జాతికి న్యాయం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమం లో గ్రామ యువత అధ్యక్ష, కార్యదర్శులు, పెద్దమనుషులు తదితరులు పాల్గొన్నారు సర్పంచ్ కు ఘనంగా సన్మానం గ్రామ సర్పంచ్ రవి ముదిరాజ్ కుఘనంగా సన్మానం చేసిన జిల్లా అధ్యక్షులు డాక్టర్ బట్టు విఠల్ ముదిరాజ్, ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు బాలకృష్ణముదిరాజ్, ధర్మపురి ముదిరాజ్, గ్రామ యువత అధ్యక్ష, కార్యదర్శులు గ్రామ సంఘం అధ్యక్షుడు పెద్దమనుషులు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే కాంట్రాక్టర్ టిప్పర్ నిర్లక్ష్యం.. తూప్రాన్‌లో తృటిలో తప్పిన పెను ప్రమాదం.

వెల్దుర్తిమండల ప్రతినిధి,జనవరి 11 (తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి రైల్వే గేట్ సమీపంలో శుక్రవారం తృటిలో ఒక భారీ ప్రమాదం తప్పింది. రైల్వే పనుల నిమిత్తం నడుస్తున్న కాంట్రాక్టర్ టిప్పర్ అతివేగంగా, నిర్లక్ష్యంగా నడపడం వల్ల పంట పొలంలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో విద్యుత్ స్తంభం విరిగి, లైవ్ కరెంట్ వైర్లతో సహా వ్యవసాయ రైతు పొలంలో పడిపోయింది.పోలుకు విద్యుత్ సరఫరా కొనసాగుతుండడంతో క్షణాల పాటు రైతులు, స్థానికులు భయాందోళనకు గురయ్యారు. అదృష్టవశాత్తూ ఆ సమయంలో పొలంలో ఎవ్వరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పిందని స్థానికులు తెలిపారు. అదే సమయంలో అక్కడ జనావాసాలు లేదా రైతులు పనిచేస్తున్నట్లయితే భారీ ప్రమాదం జరిగేదని



ఆందోళన వ్యక్తం చేశారు.ఈ ఘటనపై పలువురు రైతులు, ప్రజా సంఘాల నాయకులు మీడియాతో మాట్లాడుతూ రైల్వే కాంట్రాక్టర్ టిప్పర్ డ్రైవర్లు లైసెన్స్ లేకుండా, అతివేగంగా వాహనాలు నడుపుతున్నారని ఆరోపించారు. సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహించడంతో ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయని మండిపడ్డారు.ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి, లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న డ్రైవర్లపై, అలాగే రైల్వే కాంట్రాక్టర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని కోరారు.

# హోలీయ దాసరి ముద్దుబిడ్డ సర్పంచ్ పసుల మల్లేష్ కు సన్మానం

-హోలీయ దాసరి బిట్టి రాములు

ఆమనగలు జనవరి 11 తెలంగాణ పత్రిక





హోలీ దాసరి సంగం అభివృద్ధి లో సర్పంచులు కీలకపాత్ర చాల కీలకంగా ఉంటుందని రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలం హోలియా దాసరి సంఘం అధ్యక్షుడు బిట్టి రాములు అన్నారు. ఆమనగల్లు హోలియా దాసరి సంఘంలో నూతన సర్పంచ్ తలకొండపల్లి మండలం జంగారెడ్డిపల్లి గ్రామ నూతన సర్పంచ్ హోలీయ దాసరి ముద్దుబిడ్డ పసుల మల్లేష్, వార్డ్ మెంబర్ హోలియా దాసరి మనోహర్ లను ఘనంగా సన్మానము సంఘం సభ్యులు, ఆడపడుచుల మధ్యన నిర్వహించారు. అంతకుముందు రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు హోలీ దాసరి బిట్టి రాములు మాట్లాడుతూ హోలీయ దాసర్లు అందరూ ఏకం కావాల్సిన అవసరం ఆసన్నమైనదన్నారు. భవిష్యత్తులో సాధించబోయే అకండ విజయాలకు నాంది హోలియా దాసరి ముద్దుబిడ్డలు కావాలని ఆశిస్తున్నాను అన్నారు. సంఘం ఉన్నత శిఖరాలు అధిరోహించుటకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కొనియాడారు. సంఘం సమస్యలపై ప్రతి ఒక్కరూ గలం విప్పి వినిపించాలన్నారు. సంఘం దారి తప్పిన వ్యవస్థను గాడిలో పెట్టడానికి మన సంఘం పెద్దలు చాలా కృషి చేస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో ఆమనగల్ మున్సిపాలిటీలో సంఘం తరపున పోటీ చేయాలని సంఘం సభ్యులకు విన్నవించారు. మున్సిపల్ కార్పొరేషన్ల ఎన్నికలలో మన హోలీయ దాసరి సంఘం ముందుండి మన సంఘ సభ్యులను విధిగా గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా హోలియా దాసరి ముద్దుబిడ్డలు, నారీమణులు, హోలియా దాసరి సంగం ప్రధాన కార్యదర్శి ఉప్పు రాములు, సంఘం సభ్యులు బిట్టి సాయిలు, పసుల హుస్సేన్, పసుల యాదయ్య, పసుల బాబు, తొడుగుల బాలచంద్రి, నాగర్ కర్నూల్ జిల్లా హోలియా దాసరి వైస్ ప్రెసిడెంట్ ఉప్పు శ్రీశైలం,బిట్టి ఎల్లయ్య, మేస్త్రి యాదయ్య, లక్ష్మీనారాయణ, చిన్న రాములు, తొడుగులు యాదయ్య, బిట్టి వెంకటేష్, శివ, పసుల బన్నీ, మల్లేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాలకుల నిర్లక్ష్యానికి అభివృద్ధికి నోచుకోని కొదురుపాక రౌండప్ బోర్డ్ చౌరస్తా

-మరమ్మత్తులు చేపట్టి అందుబాటులోకి తేవాలిc

-మండల సిపిఎం పార్టీ డిమాండ్..c

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 11, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం కొదురుపాక రౌండప్ బోర్డ్ చౌరస్తా పూర్తి నిర్లక్ష్యానికి గురవుతుంది. గత టిఆర్ఎస్,ప్రభుత్వంలో సరైననాణ్యతగా గుర్తించి,ప్రమాణాలు పాటించకపోవడం వల్ల అభివృద్ధికి నోచుకోలే కపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు పూర్తయిన కూడా గౌరవనీయులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బోయిన్పల్లి మండలంలో ఉన్నటువంటి పలు అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెట్టకపోవడం వల్ల మండల ప్రజానీకం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.మరమ్మత్తులకు నోచుకోని రౌండప్, బోర్డు చౌరస్తా కావచ్చు, ప్రయాణికులు ఇబ్బంది పడకుండా కొదురుపాక చౌరస్తా వద్ద, మరియు వెంకట్రావుపల్లివద్ద ,బస్సు స్టేజీలు, లేకపోవడం వల్ల మహిళలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.మరియు మరమ్మతుకు నోచుకొని బ్రిడ్జి నిర్మాణాలు ఇలా అనేక సమస్యలు ఉన్నప్పటికీ కాలయాపన చేస్తున్నారు. ఇప్పటికైనా మండలంలో ఉన్న సమస్యలపై దృష్టి పెట్టి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని మండల ప్రజల పక్షాన పత్రిక ముఖంగా మండల సిపిఎం పార్టీ కన్వీనర్, గురజాల శ్రీధర్,విజ్ఞప్తి చేయడం జరుగుతుంది..

# కామారెడ్డి రక్తదాతల సమూహం మరియు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో జాతీయ పురస్కారాల కార్యక్రమానికి ఎంపికైన మోతె రాజిరెడ్డి

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 11, తెలంగాణ పత్రిక



కామారెడ్డి రక్తదాతల సమూహం మరియు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో (ఐవిఎఫ్) స్వామి వివేకానంద జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా రక్తదాన కార్యక్రమాల్లో కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థలు,ఎన్జీవోలు మరియు వ్యక్తులకు జాతీయ పురస్కారాలను,2025వ సంవత్సరంలో మూడుసార్లు రక్తదానం చేసిన రక్తదాతలకు ఉత్తమ రక్తదాత పురస్కారాలను సోమవారం రోజున కామారెడ్డి జిల్లా కేంద్రంలోని లక్ష్మీదేవి గార్డెన్ లో నిర్వహించడం జరుగుతుందని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ జాతీయ సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త,ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్, అధ్యక్షులు డాక్టర్ వేద ప్రకాష్ లు తెలియజేయడం జరిగింది.ఇట్టి జాతీయ ఉత్తమ రక్తదాత పురస్కారానికి రాజన్న సిరిసిల్ల జిల్లాకి చెందిన మోతె రాజిరెడ్డి ఎంపిక కావడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో 79 మందికి ఈ యొక్క పురస్కారాలను అందజేయడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో భాగంగా దేశంలోని వివిధ ప్రాంతాల నుండి అవార్డు గ్రహీతలు రావడం జరుగుతుందని,ఇది తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని అన్నారు. అవార్డుకు ఎంపికైన వారందరికీ అభినందనలు తెలియజేశారు మరింత సామాజిక సేవా బాధ్యతను పెంపొందించాలని ఉద్దేశంతోనే ఈ అవార్డుల కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలియజేశారు.

# ఘనంగా పద్మశాలి సర్పంచ్‌లకు, ఉపసర్పంచ్‌లకు ఆత్మీయ సన్మానము

- తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం హైదరాబాద్

సిరిసిల్ల (తెలంగాణ పత్రిక):





తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచులు, ఉపసర్పంచ్‌లకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్‌లోని పద్మశాలి భవన్‌లో ఈరోజు జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీరవత్రి అనిల్ కుమార్ పాల్గొన్నారు. అలాగే సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, వరంగల్ మేయర్ గుండు సుధారాణి ఈ కార్యక్రమంలో పాల్గొని, గెలిచిన ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, గ్రామ స్థాయి పాలనలో సర్పంచులు, ఉపసర్పంచ్‌ల పాత్ర ఎంతో కీలకమని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో సంఘం నాయకులు, సభ్యులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆత్మీయ సత్కారాన్ని విజయవంతం చేయండి

-గోప జిల్లా అధ్యక్షులు అమరేందర్ గౌడ్

సిరిసిల్ల(తెలంగాణ పత్రిక):



రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా నూతనంగా ఎన్నికైన గౌడ సర్పంచులకు ఉపసర్పంచులకు గౌడ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (గోప) రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో సోమవారం రేణుక ఎల్లమ్మ ఏసీ ఫంక్షన్ హాల్ మొదటి బైపాస్ ఎల్లమ్మ టెంపుల్ దగ్గర ఆత్మీయ సత్కారం నిర్వహించబడునని గోప జిల్లా అధ్యక్షులు కంచర్ల అమరేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి విక్కుర్తి లక్ష్మీనారాయణ గౌడ్ లు పిలుపునిచ్చారు. ఈ ఆత్మీయ సత్కారానికి ముఖ్య అతిథులుగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, విశిష్ట అతిథులుగా గోప రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండి సాయన్న గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, బీసీ కమిషన్ మెంబర్ బాల లక్ష్మీ గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ లు హాజరవుతారని పేర్కొన్నారు. ఈ గౌడ సర్పంచుల ఆత్మీయ సత్కారాన్ని గోప జిల్లా కార్యవర్గం మరియు అన్ని మండలాల కార్యవర్గం, సభ్యులు గౌడ సంక్షేమ సంఘం జిల్లా, అన్ని మండలాల కార్యవర్గం గౌడ కుల బంధువులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# నిరుపేదలకు నిత్యవసర వస్తువులు

(తెలంగాణ పత్రిక):



భద్రాద్రి కొత్తగూడెం చర్ల మండలం రామచంద్రపురం గ్రామంలోని ఆదివాసి కుటుంబాలకు నారీ శక్తి సంఘం ఆధ్వర్యంలో నిరుపేదలైన ఆదివాసీలకు 20వేల రూపాయలు విలువైన నిత్యావసర సరుకులను నారీశక్తి సేవ సంఘం అధ్యక్షురాలు పద్మ చేతులు మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు నారీశక్తి సేవ సంఘం ఆధ్వర్యంలో ఎంతో మంది నిరుపేదలకు ఎన్నో సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందనీ జీవితంలో లేని వారికి సేవ చేయడం ద్వారానే జీవితానికి అర్థం ఉంటుందనీ తమసంఘంలో 600 మంది మహిళలు గ్రూప్ గా ఏర్పడి సమాజసేవకోసం పనిచేయడం జరుగుతుంధని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వికాసతరంగాణి అధ్యక్షులు గుంజీ.పురుషోత్తం, లత,మంజు,మాధవి, మడకం చందు,మణికంఠ, లవణ్ కుమార్ తదితరులు పాల్గున్నారు.

# అనుమతులు లేకుండా మట్టి తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లు సీజ్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 11, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను బోయినపల్లి ఎస్ఐ రమాకాంత్ పట్టుకున్నారు. ఈ ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్‌కు తరలించి, తదుపరి చర్యల కోసం తహసీల్దార్ అప్పగించనున్నట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు.

# సినిమా పరిశ్రమపై హరీష్ రావు చిలక పలుకులు పలుకుతున్నాడు

తెలంగాణ పత్రిక ప్రతినిధి



వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రభుత్వ విప్ మాట్లాడుతూ పదేళ్లు అధికారంలో ఉండి సినీ పరిశ్రమను పట్టించుకోలేదు కనీసం నంది అవార్డులను ఇవ్వలేదు మీ హయాంలో సినీ నిర్మాతలకు, హీరోలకు లబ్ధి చేకూర్చేందుకు టికెట్ ధరల పెంపుకు అనుమతులు ఇచ్చారు కానీ మా సీఎం రేవంత్ రెడ్డి సినీ కార్మికుల సంక్షేమం కోసం ప్రీ రిలీజ్ షోల ఆదాయంలో 20 శాతం ఇచ్చేలా జీవో ఇచ్చారు సినీ కార్మికులకు ప్రత్యేక విద్య, వైద్య ఏర్పాట్లు చేశారు.

# ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

-నివాళులర్పించిన అదనపు కలెక్టర్ గడ్డం నగేష్



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 11, తెలంగాణ పత్రిక

వడ్డే ఓబన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న జయంతి వేడుకలను ఆదివారం నిర్వహించగా, ముందుగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం వడ్డే ఓబన్న చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వడ్డే ఓబన్న సేవలను కొనియాడారు.సమావేశంలో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి సౌజన్య, వడ్డెర కుల సంఘం అధ్యక్షులు, ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వెలమ సంక్షేమ మండలి రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు సన్మాన కార్యక్రమాలు



సిరిసిల్ల (తెలంగాణ పత్రిక):

ఈరోజు పద్మనాయక ఏసీ హాల్ లో టెస్కాబ్ మాజీ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, కోఆపరేటివ్ చైర్మన్ లకు అలాగే నూతనంగా ఎన్నికైన రాజన్న సిరిసిల్ల జిల్లా గ్రామ పంచాయతీ వెలమ సర్పంచ్ మరియు ఉపసర్పంచ్ లకు వెలమ సంక్షేమ మండలి అధ్యక్షులు చెన్నమనేని కమలాకర్ రావు ప్రధాన కార్యదర్శి గాంధీ రావుమీ, మాజీ అధ్యక్షులు చిక్కాల రామారావు మరియు పాలక వర్గం అందరూ కలిసి సన్మానించడం జరిగింది. అనంతరం ముగ్గుల పోటీలో గెలుపొందిన వెలమ మహిళా సోదరీమణులకు మొదటి బహుమతి పర్వతనేని గీత శ్రీలక్ష్మి కి రెండవ బహుమతి బొంత అశ్విని కి మరియు తంగేళ్ల అనుష కి తృతీయ బహుమతి బొమ్మెన రాధిక విహారిక కు బహుమతులను ప్రధానోత్సవం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పాలకవర్గం మరియు వెలమ కుల బాంధవులు పాల్గొన్నారు.